స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 77; సంచిక: 278 ఉదయం *** — విజయవాడ సోమవారం 7-1-91 — పుటలు: 8, వెల: రు.1-30పైసలు

అన్నా చిత్ర మాసపత్రిక
"చివరికి మిగిలేది" సీరియల్
దాక్షర్లొస్తున్నారు జాగ్రత్త!
త్వరలో ప్రారంభం!

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

ప్రియురాలి జాడకై అన్వేషణలో...

ప్రేమికునికి అంతస్థుల అంతరాలు తెలియవు. ఆమె రాజ వంశంలో జన్మించినా, సాధారణ కుటుంబంలో పుట్టినా అతడికి కావలసింది ఆమె వంటి ప్రేమామృతం. ప్రేమకు దూరమై అతడు జీవించలేడు.

ఐరిష్ జాతీయుడు డెరెక్ స్మిత్ ఓ ముద్దుగుమ్మను ప్రేమించాడట. ఆమె బ్రిటిష్‌రాణి మేనకోడలు. స్మిత్ ప్రేమించింది బ్రిటిష్‌రాణి మేనకోడలినే కావచ్చు. లేక అతడికి ప్రేమ పిచ్చి పట్టించిన ఆ ముద్దుగుమ్మ ఎవరో అతడిని ఆటపట్టించేందుకు చిన్న అబద్ధం ఆడి వుండవచ్చు. ఏది ఏమైతేనేం అతడా ముద్దుగుమ్మకు దూరమై, ఆమెకోసం తపించి వీధికెక్కాడు. ఎలాగైనా ప్రియురాలిని కలుసుకోవాలను కున్నాడు. బ్రిటిష్‌రాణి నివసించే బకింగ్‌హాం రాజప్రాసాదంలోకి అడుగుపెడితే తన ప్రియురాలు కనిపిస్తుందేమోనన్న ఆశ అతడిని సాహసకృత్యానికి పురికొల్పింది. స్మిత్ నిరుద్యోగి. అతడుంటున్నది డబ్లిన్‌లో. ప్రియురాలిని వెతుక్కుంటూ లండన్ చేరుకున్నాడు. రాణిగారి మందిరంలోకి వెళ్లడమంటే మాటలా. ఎలాగైతేనేం అతడు రాణిగారి భవనం గోడలను దూకాడు. ఒకవేళ కిటికీలు, తలుపులు మూతపడితే బద్దలు కొట్టడానికి ఒకరాయి పుచ్చుకున్నాడు. అతడి సాహసకృత్యం అంతటితో ముగిసింది. పోలీసులు అతడిని పట్టుకొని కోర్టులో హాజరు పరిచారు. స్మిత్ తరవున వకాల్తా పుచ్చుకున్న పీటర్ కాడ్నర్ తన క్లయింట్ మంచివాడనీ, మర్యాదస్తుడనీ వాదించారు. ప్రియురాలికై అన్వేషణే అతడిని అంతదాకా తెచ్చిందిగానీ, స్మిత్ మనమలో ఎలాంటి దురుద్దేశం లేదని బల్లగుద్ది చెప్పారు.

స్మిత్‌ను వైద్యులు పరీక్ష చేసి స్థిర చిత్తుడేనని సర్టిఫికెట్ యిచ్చారు. జడ్జిగారు కూడా అంగీకరించి నిష్కలుషులమీద విడుదల చేశారు.

లెనిన్‌పట్ల ఇప్పటికీ ఆదరణ

లెనిన్‌పట్ల రష్యా ప్రజలు ఇప్పటికీ ఆదరాభిమానాలను కనబరుస్తున్నారు. రష్యాలో ఇటీవల నిర్వహించిన పోలింగ్‌వల్ల ఈ విషయం వెల్లడైంది. దాదాపు 2 వేల మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. వారిలో 59.1 శాతం మంది లెనిన్‌పై అభిమానాన్ని వ్యక్తం చేయగా 10.3 శాతం ఆయనను వ్యతిరేకించారు. 30.6 శాతం తటస్థంగా వుండిపోయారు. మార్క్సిజం- లెనినిజం ఇన్‌స్టిట్యూట్, సోషల్ సైన్సెస్ అకాడెమీ ఈ ఓటింగ్ నిర్వహించాయి. వలితాలను 'ప్రావ్దా' వార్తా పత్రికలో ప్రచురించారు. ఈ ఓటింగ్‌లో 76.1 శాతం మంది లెనిన్ కార్యకలాపాలను సమర్థించారు.

అయితే విద్యావేత్తల్లో 19 శాతం, విద్యార్థుల్లో 15 శాతం, ఇంజినీర్లలో 13 శాతం లెనిన్‌పట్ల అంతగా మొగ్గు చూపలేదు.

పౌరం-పర్వం

సోమవారం

శ్రీ ప్రమోదనామ సం. పౌషమాసం బ. సప్తమి: వ. 11-37, పాస్త.: రా. 12-18, వర్జ్యం: ఉ. 7-51 మొదలు 9-32 వరకు.

ఒక్క క్షణం...

'నవర్ కట్' వచ్చేస్తోంది! ఇక మీ జీతాలు కూడా నెలకు 20 రోజులకే...!

'అరువు' నిధులతో అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : ప్రభుత్వంవద్ద నిధులకొరతవల్ల రాష్ట్ర అభివృద్ధిని కుంటుబడనీయమని, ఎక్కడికైనా వెళ్లి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఇక్కడ ఇరిగేషన్ శాఖ డిప్లమా ఇంజినీర్ల సంఘం ద్వైవార్షిక సమావేశాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినప్పటికీ ప్రపంచ బ్యాంక్ తదితర సంస్థల నుండి నిధులు తీసుకుని అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అవగాహన చేసుకుంటే ఏమాత్రం ఆశాజనకంగా లేదనీ, 70 కోట్ల రూపాయల లోటుతో గత యేడాది ప్రారంభమైన బడ్జెట్‌లో ఇప్పుడు అలోటు 398 కోట్ల రూపాయలకు చేరిందని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం బియ్యం ధరను పెంచటంవల్ల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ పేద ప్రజలకు సరఫరా చేస్తున్న సబ్సిడీ బియ్యం పథకం పై అదనపు భారం పడిందన్నారు. దీనికి తోడు మాకు కాని బిడ్డను మాకు కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పటంవల్ల రైతులు సహకార సంఘాల నుండి తీసుకున్న 10 వేల రూపాయలలోపు రుణభారంలో సగం రాష్ట్ర ప్రభుత్వం భరించటంవల్ల బడ్జెట్ లోటు 398 కోట్లకు పెరిగిందని ఆయన వివరించారు.

కోస్తా ప్రాంతంలో గత ఏడాది మే నెలలో సంభవించిన భయంకర తుఫాన్ పరిస్థితిని ఎదుర్కోవటానికి కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో 60 కోట్ల రూపాయలు సహాయం అందించినప్పటికీ బడ్జెట్‌లోటు 398 కోట్ల నుండి తగ్గించటం సాధ్యం కావటం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర గిరిజన ఉప ప్రణాళిక క్రింద మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 65 కోట్లను కేటాయించిందనీ, ఇప్పుడు దీనిని 117 కోట్ల రూపాయలకు పెంచిందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో సాగు చేస్తున్న పోడు వ్యవసాయాన్ని అరికట్టడానికి 70 కోట్ల రూపాయల వ్యయం కాగల ఒక బృహత్ పథకాన్ని అమలు జరుపుతున్నామనీ, ఈ కార్యక్రమాన్ని ఈనెల 12వ తేదీన తాను విశాఖపట్టణం జిల్లా అరకు, పాడేరు, ప్రాంతాలలో ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలో బలహీనవర్గాలు ప్రధానంగా గిరిజనుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటుదన్నారు.

తమ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెన్నులను రహస్యంగా ఉంచామనీ, ప్రభుత్వం ఏమి చేస్తున్నదీ ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుందనీ, రోడ్ల మరమ్మత్తులకు ఈ ఏడాది వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఆయన చెప్పారు.

మెదక్‌లో ఒక సంక్షేమ హాస్టల్‌లో, మహిళలపై అత్యాచారం జరిగిందనే వార్తను ఈరోజు పత్రికలలో చదివానని, ఈ విషయంపై చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చామని శ్రీ జనార్దనరెడ్డి తెలిపారు.

బలహీనవర్గాలపై అత్యాచారాలను ప్రభుత్వం ఎంత మాత్రం సహించదని ఆయన అన్నారు. ఇటువంటి సమస్యలను ప్రజల దృష్టికి తెస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.

తమ ప్రభుత్వం మాటలు చెప్పె

(మిగతా 2వ పేజీలో)

బేకర్-అజీజ్‌ల చర్చలకు హోటల్ లోసకలఏర్పాట్లు

జెనీవా, జనవరి 6 : గల్ఫ్ సంక్షోభంపై చర్చలు జరిపేందుకు అమెరికా, ఇరాక్‌ల విదేశాంగ మంత్రులు జేమ్స్ బేకర్, తారిఖ్ అజీజ్‌లు, వారి వెంట వచ్చే ప్రతినిధి వర్గాలు "ఇంటర్ కాంటినెంటల్" హోటల్‌లో బస చేస్తారు.

హోటల్ డైరెక్టర్ హెర్బర్ట్ ష్మాట్ అందజేసిన సమాచారం ప్రకారం "హోటల్‌లోని 350 గదులలో 200 గదులను రెండు దేశాల ప్రతినిధివర్గాలకు కేటాయించారు. వాషింగ్టన్‌తో చర్చలకు వెళ్లేందుకు ఇరాక్ విరాకరించిన తర్వాత ఇటువంటి తరహా సమావేశం జరుగుతుందని ముందుగానే వూహించి క్రిస్మస్ దగ్గర నుంచి హోటల్ గదులను ఖాళీగానే వుంచాము. గడువు దగ్గరపడుతున్నందున ఉపద్రవ సమావేశం మా హోటల్‌లోనే జరుగుతుందని తెలుసు."

"ఈ సమావేశం శాంతి దిశగా తొలిచర్య అవుతుంది. ఎందుకంటే ఇరుపక్షాలవారు ఒకే హోటల్‌లో బస చేస్తున్నారు. వారు దాదాపు ఒకే కాఫీని త్రాగుతారు. అధికార లాంఛనాలు, ఆడంబరాలు లేని ఇష్టాగోష్ఠి చర్చలకు ఈ సమావేశం దోహదం చేయవచ్చును. రెండు ప్రతినిధి వర్గాలు హోటల్ పైఅంతస్తులోనే మకాం చేస్తాయి. హోటల్ రెండు పై అంతస్తులు కువైట్ రాయబార కార్యాలయానికి ఎదురుగానే కనిపిస్తూ వుంటాయి. హోటల్ బాల్‌రూమ్‌ను పత్రికా సమావేశాల గది క్రింద మార్పు చేస్తారు. ఈ వార్తా సేకరణకు దాదాపు 500 మంది జర్నలిస్టులు వస్తున్నారు. కాగా ఇరాక్ విదేశాంగ మంత్రి శ్రీ తారిఖ్ అజీజ్ ఇరాన్‌తో చర్చల సందర్భంగా ఇంటర్ కాంటినెంటల్ హోటల్‌లోనే చాలాకాలం మకాం చేశారు.

కాల్పులవిరమణపై టైగర్‌ల సమీక్ష

కొలంబో, జనవరి 6 : శ్రీలంక ప్రభుత్వ సాయుధ దళాలు కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నందున ఏర్పడిన పరిస్థితిని సమీక్షించేందుకు తమిళ తమలిలిబరేషన్ టైగర్స్ అగ్రనాయకుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

కాల్పుల విరమణను కవ్వింపు చర్యగా తాము పరిగణిస్తున్నట్లు ఒక ప్రకటనలో ఎల్.టి.టి.ఇ. తెలిపింది. ఉన్న తస్థాయి సమావేశం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఆ ప్రకటనలో తెలపలేదు. కాగా నిన్న విడుదల చేసిన ప్రకటనలో కాల్పుల విరమణకు సంబంధించి తొమ్మిది ఘటనలను ఎల్.టి.టి.ఇ. ఉదహరించింది. ఈరోజు ప్రకటనలో ఐదు ఘటనలను ఉదహరించారు.

ఇదిలా ఉండగా శ్రీలంక ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ గెరిల్లాలే కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నట్లు ఆరోపించింది. ఈ ఉల్లంఘనల సందర్భంగా ముగ్గురు టైగర్‌లు చనిపోయినట్లు సైనికవర్గాలు తెలిపాయి.

ప్రభుత్వం సంప్రదింపులకు రానట్లయితే కాల్పుల విరమణను నిరవధికంగా కొనసాగించటం సాధ్యం కాదని, ఎల్.టి.టి.ఇ. నాయకులలో ఒకరైన "కిట్టు" లండన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దీనిపై నిర్ణయం తీసుకోవలసినది ప్రభుత్వమేనని చెప్పారు. ప్రభుత్వం కూడా హేతుబద్ధంగా వ్యవహరించగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తమిళ ప్రజల భద్రత, మా భూభాగం సమగ్రతలపై రాజీ ప్రసక్తే లేదని కిట్టు చెప్పారు. మధ్యవర్తిత్వం నెరపగలమని ముందుకు వచ్చినవారికి ఈ విషయం స్పష్టం చేశామన్నారు. 1987 దాడిలో "కిట్టు" కాలును పోగొట్టుకున్నారు. ప్రస్తుతం లండన్‌లో ప్రవాస జాతీయునిగా ఉంటున్నారు. తమిళ గెరిల్లాలు ఆయుధాలను అప్పగించే సమస్యే ఉండదన్నారు. తమిళ ప్రజల భద్రత కొరకు సాయుధ తమిళ బలాలు వుండటం అవసరమని కిట్టు తెలిపారు.

జెనీవాలో 9న చర్చలకు ఇరాక్ సుముఖత

వాషింగ్టన్, జనవరి 6 : వచ్చే బుధవారంనాడు, జెనీవాలో అమెరికాతో అరమరికలు లేని చర్చలకు ఇరాక్ సంసిద్ధం అయివుందని టెలివిజన్ ఇంటర్వ్యూలో వాషింగ్టన్‌లోని బాగ్దాద్ రాయబారి శ్రీ మహమ్మద్ అలీ మషాత్ నిన్న తెల్పారు.

"ప్రధాన సమస్యలన్నీ ముచ్చటించాలని మేం అభిలషిస్తున్నా ప్రతి అంశం చర్చించ తగినదే" అని అమెరికా కేబిల్ న్యూస్ నెట్‌వర్క్‌కు, ఆయన చెప్పారు.

కువాయిట్‌నుంచి ఇరాక్ ఉపసంహరించుకొనేట్లు చేయటానికి యుద్ధానికి వెళ్ళటానికి అమెరికా సుముఖంగా వుందని అమెరికా అధ్యక్షుడు శ్రీ బుష్ చేసిన కఠిన వైఖరి ప్రకటనపై వ్యాఖ్యానించటానికి, ఇరాక్ రాయబారి నిరాకరించారు. ఇరాక్ విదేశాంగ మంత్రి శ్రీ అజీజ్ 9వ తేదీన జెనీవాలో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ బేకర్‌తో వ్యవహరించే విషయంలో పూర్తి అధికారం ఆయనకు ఇవ్వబడిందని, రాయబారి స్పష్టీకరించారు.

జనవరి 15 వ్యవధిని ఇరాక్ గుర్తించలేదని కూడా ఆయన స్పష్టీకరించారు.

అమెరికాతో పోరుకు సిద్ధం

నికోసియ, జనవరి 6 : అమెరికా ప్రాతినిధ్యం వహించే దౌర్జన్యం, క్రౌర్యం, నిరంకుశత్వాలకు వ్యతిరేకంగా గల్ఫ్‌లో సుదీర్ఘమైన పోరాటం తప్పదని, అందుకు సిద్ధంగా ఉండాలని ఇరాక్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ తమ సైన్యాన్ని కోరారు.

ఇరాక్ సైన్యం 70వ వార్షికోత్సవం సందర్భంగా రేడియో, టెలివిజన్‌లలో తమ దేశ ప్రజల నుద్దేశించి హుస్సేన్ ప్రసంగించారు. సాధించుకున్న కువైట్‌ను పరిరక్షించుకోవటమేగాక పాలస్తీనాను విముక్తి చేసేందుకు సన్నద్ధం కావాలని, ఇందుకొరకు అనేక త్యాగాలు చేయవలసి వచ్చినప్పటికీ విజయం మాత్రం తమకే లభిస్తుందని సద్దాం హుస్సేన్ అన్నారు.

"కువైట్ శాశ్వతంగా ఇరాన్‌లో అంతర్భాగమే, ఇందులో రాజీపడవలసిన అవసరమేలేదు. అమెరికా ప్రాతినిధ్యం వహిస్తున్న క్రౌర్యం, దౌర్జన్యాలకు, అధిపత్య వివాదాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటం స్వల్పకాలంలో ముగియదు. దీర్ఘకాలం జరుగుతుంది. గల్ఫ్ సంక్షోభానికి పరిష్కారం అనివార్యంగా పాలస్తీనా సమస్య పరిష్కారంతో ముడివడి వుంటుంది." అని హుస్సేన్ అన్నారు.

ఇరాక్ చిత్రపటంలో 19వ రాష్ట్రంగా

కువైట్ నుండి వెనకడుగు ప్రసక్తి లేదు

కువైట్ ఉన్నది. అది తిరిగి మనకు దక్కింది. ఇది వాస్తవం. గల్ఫ్‌లో జరగబోయే యుద్ధం పాలస్తీనా కోసం జరిగేదే అవుతుంది. పశ్చిమాసియా సమస్యలను విడివిడిగా పరిష్కరించేందుకు చేసే ప్రయత్నాలు గందరగోళం సృష్టిస్తుంది.. దీనివల్ల అరబ్ శ్రేణులలో చీలికవస్తుంది. చీలిపోయి పోరాటాలు సాగిస్తే, మనకు వ్యతిరేకంగా పోరాడే

వారు మన ప్రయత్నాలను నిర్వీర్యం చేయగలుగుతారు" అని అన్నారు.

సద్దాం హుస్సేన్ తన 30 నిమిషాల ప్రసంగంలో కువైట్‌తో గల చారిత్రక సంబంధాలను మరోసారి పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్య సమితి నిర్ధారించిన జనవరి 15 గడువు మరో తొమ్మిది రోజులలో ముగుస్తున్న తరుణంలో సద్దాం ఈ ప్రసంగం చేశారు. అయితే ఈ ప్రసంగంలో ప్రత్యక్షంగా కాని పరోక్షంగాకాని కాలపరిమితుల విషయం ఆయన ప్రస్తావించలేదు. అయితే కువైట్ నుండి ఉపసంహరించుకునే ఉద్దేశంలేదని మాత్రం స్పష్టంచేశారు.

ఈవాడు. మనం చేయబోయే పోరాటం అన్ని పోరాటాలకు మూలం, మాతృకవంటిది" అని అన్నారు. ఈ ప్రసంగం చేసే సందర్భంలో ఎప్పటి మాదిరిగానే సద్దాం సైనిక దుస్తులను ధరించారు. ఆయన వెనుక ఇరాక్ పాలక బాత్ సోషలిస్టు పార్టీ నిమ్నమైన దేగను, ఇరాకీ జాతీయ పతకాన్ని ఉంచారు.

అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు: లక్ష్మీదేవి

తిరుపతి, జనవరి 6 : కడప, నల్గొండ జిల్లాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ సరిగాలేదని తన పర్యటన సందర్భంగా తెలుసుకున్నానని, హాస్టల్‌లలోని విద్యార్థులపై అన్యాయాలు, అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి యం. లక్ష్మీదేవి ఆదివారం మధ్యాహ్నం ఇక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

తిరుమలకు మొదటిసారిగా వచ్చి శ్రీవారి దర్శనం చేసుకొన్న అనంతరం తిరుపతిలోని టి.టి.డి. అతిథిగృహంలో విలేకరుల సమావేశంలో శ్రీమతి లక్ష్మీదేవి మాట్లాడారు. ఎస్.సి., ఎస్.టి., విద్యా సంస్థలలో పరీక్ష ఫలితాలు సరిగా లేవని ఆమె అన్నారు. నిధులు ఎక్కువగా ఖర్చుచేస్తున్నప్పటికీ ఫలితాలు తగినరీతిలో లేకపోవడం పట్ల ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు.

అయితే రెసిడెన్షియల్ పాఠశాలలలో మాత్రం ఫలితాలు ఉత్తమంగా వుంటున్నాయని 70 శాతం వరకు ఫలితాలు సాధించబడుతున్నాయని చెప్పారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పించే ఏర్పాట్లను హాస్టల్‌లలో చేస్తున్నామన్నారు. కాగాఅప్పటికీ ఫలితాలు సరిగా లేనట్లయితే వార్డెన్‌లపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చిత్తూరు జిల్లాలో 40 సెంటర్‌లలో 800 మంది విద్యార్థులకు ప్రస్తుతం ప్రత్యేక శిక్షణనిస్తున్నామని చెప్పారు. శాసనసభ్యురాలుగా ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో హాస్టల్‌లను తనిఖీ చేసి వాటి మెరుగుదలకు కృషిచేశానని, వార్డెన్‌గా పనిచేసినప్పుడు 90 నుండి 95 శాతం ఉత్తర్తీతను సాధించేటట్లు కృషి చేశానని అన్నారు.

హైదరాబాద్‌లో కొన్ని హాస్టల్‌లను ఇటీవల అకస్మికంగా తనిఖీ చేశానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరిపి ఇప్పుడు బోర్డర్‌కు ఇస్తున్న మొత్తాన్ని 120 నుండి 150 రూపాయలకు పెంచే ఏర్పాటు చేస్తానన్నారు. చిత్తూరు జిల్లాలో 22 ఎస్.సి. హాస్టల్ వసతి భవనాల నిర్మాణం జరుగుతున్నదని, వాటిని పూర్తి చేసేందుకు 83 లక్షల 11 వేల రూపాయల అవసరం ఉన్నదన్నారు. కాని ప్రభుత్వం అంచెలంచలుగా డబ్బు విడుదల చేయటం వల్ల హాస్టల్ నిర్మాణం సకాలంలో పూర్తి చేయలేకపోతున్నామన్నారు. దీనిపై ముఖ్యమంత్రితో చర్చలు జరిపి నిధులు ఎక్కువగా సమకూర్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

అగ్ర కులాలవారు తప్పుడు సర్టిఫికెట్‌ల సహాయంతో హాస్టల్‌లలో వసతులు పొందుతున్నారనే ఫిర్యాదులు వచ్చాయని, ఇందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక పురుషుడు, ఒక మహిళను లోకల్ అడ్వయిజరీ కమిటీగా ఏర్పాటు చేసి, నెలకు ఒకసారి పరిస్థితిని సమీక్షించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 21 ఎస్.సి హాస్టల్‌లను ఇప్పటికే ప్రారంభించామని, మరో 25ని మార్చిలోగా ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో 2210 హాస్టల్‌లు ఉన్నాయని అందులో 520 బాలికల హాస్టల్‌లు ఉన్నాయని, రెండు లక్షల మందికి పైగా ఈ హాస్టల్‌లలో వుంటున్నారని చెప్పారు.

చిత్తూరు జిల్లాలో 123 హాస్టల్స్ ఉన్నాయని, గుడిపాలలో బాలికల హాస్టల్‌ను మార్చిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. భూమిలేని యస్.సి. లకు భూమి సాగుచేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌కు 62 కోట్ల రూపాయలు కేటాయించిదన్నారు. ఈ ధన సహాయంతో 55 వేల ఎకరాలు సాగుబడి అవుతున్నదన్నారు. బోర్ వెల్స్ సౌకర్యం కలుగజేస్తున్నామని తెలియజేశారు.

కొంతమంది పేదలు ఆర్థిక స్తోమత లేనందున భూమి సాగు చేయలేకపోతున్నారని, అటువంటి వారికి యస్.సి. కార్పొరేషన్ మార్జిన్ మనీ నేరుగా అందజేసే పద్ధతిలో సంసిఫీ జరుగుతుందని చెప్పారు.

బియ్యం ధర మరో రు.100భారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6 : ధాన్యం ధర రైతు వద్ద బస్తాకు ఐదు రూపాయలు పడిపోగా, మార్కెట్‌లో బియ్యం ధర బస్తాకు వంద రూపాయలు పెరిగిది.

కొత్తబియ్యం ఇప్పుడిప్పుడే మార్కెట్‌కు వస్తున్నాయి. వాటి ధర క్వింటాల్ రు.400లు వరకు పలుకుతోంది. అయితే ఇప్పుడు సంక్రాంతి ముందు ఎవరూ కొత్త బియ్యం వాడరు. పాత బియ్యం రు. 550ల నుంచి రు.700ల వరకు ఆయా రకాలను బట్టి పలుకుతున్నాయి.

డిసెంబరు 6న ఉన్న ధరలను పోల్చిచూసినట్లయితే జనవరి 6 వచ్చే సరికి క్వింటాలుకు సరాసరి ధర రు.100 లు పెరిగింది.

కొత్త ధాన్యం రైతుకు రు. 165లు (75) కిలోలు లభించగా ఈ వారంలో అయిదారు రూపాయలు రుణ పడిపోయింది.

కమిషన్‌దారులు మిల్లరు వ్యాపారస్తులు భాగా సొమ్ము చేసుకొనగలుగుతున్నారు.

ఈ ఏడాది బియ్యం కొనుగోలు దరలను కేంద్రం బాగా పెంచడంతో మిల్లర్ల పని లాభసాటిగా వుంది. అందుకు తోడు బొంబాయి పశ్చిమ బెంగాలులో బియ్యాలకు మంచి గిరాకీ వుంది.

ఈ ఏడాది రెండు పంటలు కలిపి 30 లక్షల టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ సేకరించవచ్చునది.

గత అయిదేళ్లగా రాష్ట్ర పౌర సరఫరాలు కొంత కొనుగోలు చేసే విధానం ఇప్పుడు ఎత్తివేయబడింది.

డొకబియ్యం పథకం ప్రవేశపెట్టిన గతప్రభుత్వం భారత ఆహార సంస్థ ద్వారా కేంద్రం నుంచి లభించే కేటాయింపు చాలక పౌర సరఫరాల సంస్థ ద్వారా కొంత అదనపు ధరకు కొనుగోలుచేసే విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఇప్పుడు పంపిణీ వ్యవస్థకు అవసరమైనంత బియ్యం ఆహార సంస్థ నుంచే కొనుగోలు చేసే ఏర్పాటు చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసే విధానాలకు స్వస్తి చెప్పింది.

రాష్ట్రం మొత్తం మీద 30 లక్షల టన్నులబియ్యం లెవీ చెల్లించాల్సి వుండగా కృష్ణాజిల్లా 3 లక్షల టన్నుల బియ్యం లెవీ చెల్లించాల్సి వుంది.

ఆహార సంస్థకు టన్నుబియ్యం లెవీ చెల్లించిన మిల్లరు ఒక టన్ను బియ్యం తన చిత్తం వచ్చినచోట అమ్ముకోవచ్చు. అంటే 1:1 విధానం పునఃప్రవేశపెట్టబడింది.

ధాన్యానికి క్వింటాలుకు రు. 205 (కామన్) రు.210 (సైన్) రు. 225 (సూపర్ సైన్) ధరలను కేంద్రం సేకరణ ధరలుగా ప్రకటించింది.

లెవీ బియ్యం ధరలు క్వింటాలుకు రు.338.55, 354.30, 370.05లుగా ప్రభుత్వం ప్రకటించింది.

కేంద్రం ప్రకటించిన ధరకంటే మిల్లరు నాలుగైదు రూపాయలు తక్కువ ఇస్తున్నప్పటికీ రైతులు ఎఫ్.సి.ఐ.కి తోల్పడంతో వుండే ఇబ్బందుల దృష్ట్యా మిల్లరుకు లేదా కమిషన్‌దారును అమ్మివేసుకొనవలసి వస్తుంది.

బొంబాయిలో పచ్చిబియ్యం, బెంగాల్‌లో ఉప్పుడు బియ్యం ధరలు బాగా పలుకుతుండడంతో ఇక్కడ నుంచి లెవీ పర్మిట్లు బియ్యం అధికంగా ఆ రెండు చోట్లకుపోయాయి.

ఇదివరకు దక్షిణాదిరాష్ట్రాల్లో గిరాకీ వుండే ఉప్పుడు బియ్యానికి ఇప్పుడు పశ్చిమ బెంగాలులో గిరాకీ బాగా ఉండడంతో అక్కడకు పెద్దగా రవాణా

(మిగతా 8వ పేజీలో)

బాబ్రీవి పక్షపాతడాక్యుమెంట్లు

న్యూఢిల్లీ, జనవరి 6 : అయోధ్యలోని వివాదాస్పద స్థలంపై అఖిల భారత్ బాబ్రిమసీదు కార్యాచరణ సంఘం (ఎ.ఐ.బి.ఎం.ఎ.సి) సమర్పించిన డాక్యుమెంట్లను మతపరమైన పక్షపాత దృష్టితో కూడిన రాజకీయ డాక్యుమెంటుగా విశ్వ హిందూ పరిషత్ అభివర్ణించింది. బాబ్రీ కమిటీ డిసెంబరు 23న సమర్పించిన డాక్యుమెంటుపై ప్రత్యుత్తరం ఇస్తూ, బాబ్రీ వాదనకు రుజువుచేసే ఆధారం ఒక్కటి కూడా డాక్యుమెంట్లలో లేదని పేర్కొంది. వాటిల్లో పాండిత్య వాదనలున్నాయని అది తెలిసింది. అయితే వాటిని రాజకీయ దృక్పథం గల, ఈ రంగంలో ఎలాంటి పాండిత్య జ్ఞానం లేని వారు రాసినవేనని వి. హెచ్. పి. పేర్కొంది. ఆదివారం వి.హెచ్.పి తన ప్రత్యుత్తరాన్ని ఇక్కడ పత్రికలకు విడుదల చేసింది.

విద్యావేత్తల్లో కూడా కొంతమంది మతపరమైన పక్షపాతం వున్నవారు

వి. హెచ్. పి

వున్నారని వి.హెచ్.పి పేర్కొంది. చరిత్ర, వైజ్ఞానిక సాహిత్యం రెండూ భౌతిక శాస్త్రంతో సమానం కాలేవని అంటూ నిజమైన సాక్ష్యం లభించేవరకూ పేరున్న వారి అభిప్రాయాన్ని ఆధారంగా చెప్పలేమని చెప్పింది. బాబ్రీ కమిటీ డాక్యుమెంట్లలో శ్రీ సి. రాజగోపాలచారి, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్‌ల అభిప్రాయాలను పేర్కొనడాన్ని ప్రస్తావిస్తూ, "మనం ఎదుర్కొంటున్న సమస్య చారిత్రాత్మకత విషయంలో వారిని తెలిసినవారుగా పరిగణించకూడదు" అని విహెచ్‌పి పేర్కొంది. బాబ్రి డాక్యుమెంట్లలోనే లేదాలున్నాయని, ఒకటి చెప్పిందానికి మరొక దానికి పోలికలేదని అది తెలిపింది. రామ జన్మభూమి స్థలం ఖాళీగా వున్నట్లు కొన్నిటిలో పేర్కొన్నాయని, మరికొన్నిటిలో బుద్ధస్తూపం ఉందని, మరొక దానిలో మసీదు బాబర్ నిర్మించాడని తెలిపితే, ఇంకొకటి అంతకు రెండు శతాబ్దాల ముందే నిర్మించివున్నట్లు పేర్కొన్నాయని వి.హెచ్.పి.వివరించింది.

చర్చల్లో ప్రభుత్వంవద్దు

అయోధ్య సమస్యపై జరిగే చర్చల్లో ప్రభుత్వం ఒక పక్షంగా వుండకూడదని వి. హెచ్.పి. చెప్పింది. బాబ్రీ కమిటీ సమర్పించిన డాక్యుమెంట్లపై అది 18 పేజీల ప్రత్యుత్తరాన్ని సమర్పిస్తూ ఈవిషయం చెప్పింది.

వి.హెచ్.పి. సంయుక్త కార్యదర్శి సూర్య కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ఈ సమస్యపై రెండు వర్గాల ప్రతినిధుల మధ్యే చర్చలు జరగాలని అన్నారు. కమిటీని స్వయంగా ఏర్పాటుచేయడం లేదా నిపుణులను నియమించడం ద్వారా ప్రభుత్వం ఒక పక్షంగా పాల్గొనకూడదని శ్రీ కృష్ణ చెప్పారు. రెండుపార్టులు జరిగిన చర్చల్లో ప్రభుత్వ ప్రతినిధులు వీక్షకుల్లానే వున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

చర్చల ఫలితమేలా వున్నా జనవరి 15, 16, 17

రాజీవ్‌తో సహా ఇరాక్‌కు ప్రపంచనాయకులబృందం

టోక్యో, జనవరి 6 : గల్ఫ్ యుద్ధవారి నుండి ప్రపంచాన్ని కాపాడే మార్గాల అన్వేషణకు రాజీవ్ గాంధీ, వర్మసింగ్ వెంచిన విడ్లట్రాంట్‌లతో సహా అంతర్జాతీయ నాయకుల బృందాన్ని ఇరాక్ తీసుకువెళ్లడానికి జపాన్ మాజీ ప్రధాని యామహీరో నకసోనే ఒక ప్రతిపాదన చేశారు. ఆయన ఆలోచనను ఇరాక్ నాయకత్వం ప్రశంసించినట్లు జపాన్ అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బున్‌సై సాటో తెలిపారు. ఆయన నకసోనే ప్రతిపాదనను తెలపడానికి ఇరాక్ వెళ్లి శనివారం తిరిగి వచ్చారు. ప్రపంచ నాయకుల బృందంలో అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌ను ఓమారాడా చేర్చాలని ఇరాక్ విదేశాంగ మంత్రి తారిక్ అజీజ్ సూచించినట్లు సాటో చెప్పారు. ప్రపంచ నాయకుల బృందం వెళ్లడమంటూ కుదిరితే, దానికి తేదీ నిర్ణయిస్తామని నకసోనే పేర్కొన్నట్లు జపాన్ దినపత్రిక 'అసాహి షింబున్' తెలిపింది. సమస్యాత్మక సమితి ఇరాక్‌కు వెళ్లిన జనవరి 15 గడువులోగా నకసోనే ఇరాక్ సందర్శించవచ్చని సాటో తెలిపినట్లు మరోక పత్రిక ప్రచురించింది. అయితే ఇప్పటి పరిస్థితులలో ఊహించిన సాధ్యమయ్యేటట్లు కన్పించడంలేదు.

గల్ఫ్ సంక్షోభ పరిష్కారానికి నకసోనే తయారు చేసిన రెండు దశల ఏడు సూత్రాల పథకాన్ని ఇరాక్ నాయకులకు తెలపడానికి సాటో బాగ్దాద్ వెళ్లాయిరు. అలాగే ఇజ్రాయెల్, పాలస్తీనా సమస్యలతో సహా మధ్య ప్రాచ్య అంశాలపై అంతర్జాతీయ సమావేశ విషయం కూడా ఆయన తెలిపారు. నకసోనే తన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జి బుష్‌కు కూడా తెలిపారు. ఇరాక్, కువైట్ నుండి పైదొలగిన వెంటనే అరబ్ యేతర సైన్యమంతా ఆ ప్రాంతం నుండి వెళ్లిపోవాలని నకసోనే తన ప్రతిపాదనలో ముఖ్యమైన షరతు పెట్టారు. కువైట్ దీవులు వార్బా, బుబియన్ చుట్టూ వున్న నీటిని అంతర్జాతీయం చేయాలని కూడా ఆయన ప్రతిపాదనలోని మరో అంశం? అంతర్జాతీయ సమావేశమన్నది మొదట, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ షెవర్డ్‌నాడ్జి ఆలోచన. రెండు దీవులను అంతర్జాతీయం చేయాలని నకసోనెకు ముందే కొందరు ప్రపంచ నాయకులు ప్రతిపాదించారు. ఇదిలా వుండగా, నకసోనే తమంతటా తాముగానే హామీ తీసుకుంటున్నట్లు జపాన్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

గత సంవత్సరం అవిశ్వాస తీర్మానంపై నకసోనే అధికార లిబరల్ డెమొక్రాట్ పార్టీ నుండి పైదొంగారు అయిన వెంటనే ఆయన నాయకత్వం వహించిన ఎల్.డి.పి. వర్గంలో నకసోనెకు చలుకుబడి వుంది. సాటో ఈ వర్గానికి చెందిన వారే. నవంబరులో నకసోనే ఇరాక్‌లోని జపాన్ బందీలను విడిపించడానికి వెళ్లారు. అయితే అప్పటికే విదేశీయులందరినీ విడుదలచేయాలని ఇరాక్ నిర్ణయించింది. అయితే ఆయన అదే సమయంలో వెళ్లడంతో జపాన్ బందీలను విడిపించారన్న పేరు ఆయనకు స్వదేశంలో దక్కింది.

5 రైలు సర్వీసులరద్దు

హైదరాబాద్, జనవరి 6 : గూడూరు-రేణిగుంట డివిజన్‌లో కాళహస్తి-విల్లకారు స్టేషన్ల మధ్య గూడ్సు రైళ్లు పట్టాలు తప్పడంతో దక్షిణ మధ్య రైల్వే శనివారం 5 రైళ్ళను రద్దుచేసింది. నాటి గూడూరు-తిరుపతి ప్యాసెంజర్‌ను ఆదివారం నాటి తిరుపతి-గూడూరు ప్యాసెంజర్ రైళ్లను కూడా రద్దు చేసినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు.

తిరుపతిలో శనివారం సాయంత్రం బయలుదేరవలసిన తిరుపతి-గూడూరు లింక్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేశారు. దీని ఫలితంగా లింక్ ఎక్స్‌ప్రెస్ ద్వారా రావలసిన హైదరాబాద్ వెళ్లే బోగీలను కొచ్చిన్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు రేణిగుంట వద్ద అనుసంధానం చేయనున్నట్లు రైల్వే ప్రతినిధివర్గాలు తెలిపాయి. కాజీపేట వెళ్లవలసిన బోగీలను నిలిపివేశారు.

తిరుపతి-ఒంగోలు ప్యాసెంజర్‌ను శనివారం రద్దుచేశారు. అలాగే ఆదివారం ఒంగోలు-తిరుపతి ప్యాసెంజర్‌ను కూడా రద్దు చేశారు. శనివారం

బర్మా-చైనా సరిహద్దులో స్వల్పభూకంపం

న్యూఢిల్లీ, జనవరి 6 : బర్మా-చైనా సరిహద్దు ప్రాంతంలో శనివారం స్వల్పభూకంపం సంభవించింది. ఇది రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైంది. ఢిల్లీలోని భూప్రకంపనల కేంద్రానికి రం మేరకు సమాచారం అందింది. మాండలేలో సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై 7.2గా నమోదయ్యాయి.

EDUCATIONAL

కరస్పాండెన్సు ద్వారా డాక్టర్లు కండి. సివిల్ మెడికల్ డిగ్రీలు/డిప్లమోలు, ఆర్.ఎం.పి./పార్మాసిస్ట్ వివరములకు Principal, Correspondence College of E. H, S.k Nagar, Patna [Bihar]కి వ్రాయండి.

బహిరంగవేలము

క్రాలవరిమితి గడివివ్వటికి విడిపించనివడ్డులు:

1. శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఏల్వర్ పాలెస్, పాన్‌బ్రోకర్, మందపాల వీధి, నెల్లూరు. ప్రస్తుతం 1601 గడ్డంగి వీధి. పి.టి.ఎల్. నెం.4/75రు వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి 20-12-82 నుండి తే13-8-84వి వరకు గల 4 వడ్డులోగా ప్రకటించిన ప్రకారం వేలము జరుగలేదు కావున తే16-1-91వి 10 గం. నుండి 1601 పి. గడ్డంగి వీధి నెల్లూరులో బహిరంగముగా వేలము జరువబడును.

2. శ్రీ. పర్సింగలాల్‌శర్మ, పాన్‌బ్రోకరు, పి.టి.ఎల్. నెం. 145 రు. 8/201 బజారు వీధి, తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి, 1-8-89 నుండి తే30-11-89వి వరకు గల విడిపించని వడ్డులు. తే20-1-91వి ఉదయం గం. 10ం నుండి 8/201 బజారు వీధి తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

3. యం. గోవిందలాల్ శర్మ పాన్‌బ్రోకర్ పి.టి.ఎల్. నెం. 215రు 20-2-708 కొర్లగుంట, తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే 10-4-89 నుండి 30-11-89వి వరకు గల విడిపించని వడ్డులు 23-1-91 తేది ఉదయం 10ం నుండి 20-2-708 కొర్లగుంట తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

4. శాంతి అండ్ కో, పాన్ బ్రోకర్ పి.టి.ఎల్. నెం.75రు. 15 బజారు వీధి, తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి 2-2-89 నుండి తే24-12-89వి వరకు గల విడిపించని వడ్డులు తే24-1-91వి ఉ.గం. 10ం నుండి 15 బజారు వీధి, తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

5. మురావా పాన్ బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం.87రు 1-71-1 పోస్టాపీసు వీధి రేణిగుంట వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే15-9-88 నుండి 29-12-89వి వరకు గల విడిపించని వడ్డులు తే28-1-91వి ఉదయం గం.10ం నుండి 1-71-1 పోస్టాపీసు వీధి రేణిగుంటలో బహిరంగముగా వేలము జరువబడును.

6. మరేష్ పాన్ బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం230రు 20-2-674 కొర్లగుంట తిరువతి వారి తాలూకా తే 17-11-88 నుండి 20-9-89వి వరకు గల విడిపించని వడ్డులు తే28-1-91వి మధ్యాహ్నం గం.2ం నుండి 20-2-674 కొర్లగుంట తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

7. మూతాశోలాల్ మల్ అండ్ సన్ పాన్‌బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం6రు మెయిన్ రోడ్డు పాకాల వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే1-6-89 నుండి 30-9-89వి వరకు గల విడిపించని వడ్డులు తే1-2-91వి ఉదయం గం. 10ం నుండి పాకాల మెయిన్ రోడ్డులో పై అడ్రస్సు గల వారి ఆంగడిలో బహిరంగముగా వేలము జరువబడును.

8. శ్రీలక్ష్మి వెంకటేశ్వర అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం63రు 256 మిట్ట వీధి తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే17-5-89 నుండి 25-12-89వి వరకు గల విడిపించని వడ్డులు తే6-2-91వి ఉదయం గం. 10ం నుండి 256 మిట్టవీధి, తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

9. మెస్సర్స్ కాశేంద్ర పాన్ బ్రోకర్స్ పి.టి.ఎల్.నెం141రు, నెం202 పట్నాల వీధి తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే 18-8-89 నుండి 10-1-90వి వరకు గల విడిపించని వడ్డులు తే 6-2-91వి మధ్యాహ్నం గం.2ం నుండి 202 పట్నాలు వీధి, తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

10. వ్రజాల్ అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం 99రు 8-1-50 బజారు వీధి తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే.9-1-89 నుండి 31-12-89వరకు గల విడిపించని వడ్డులు తే 7-2-91వి ఉదయం గం.10ం నుండి 8-1-50 బజారు వీధి తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

11. మెస్సర్స్ భారతి అండ్ కో పాన్‌బ్రోకర్స్ పి.టి.ఎల్. నెం123/82రు 175 బజారు వీధి తిరువతి వారి తాలూకా కాలవరిమితి గడివివ్వటికి తే12-11-88 నుండి 21-1-89వి వరకు లోగా వేలం కేటలాగులో తెలిపివట్లు 29-12-90 వరకు గల విడిపించని వడ్డులు వేలము జరుగలేదు కావున తే17-1-91వి ఉదయం గం. 10ం నుండి 175రు బజారు వీధి తిరువతిలో బహిరంగముగా వేలము జరువబడును.

కె.వి. రామకృష్ణారావు,
ప్రభుత్వము నియమించిన వేలముదారు.
11/268సంతపేటు, నెల్లూరు.

గ్రామపంచాయితీ కార్యాలయము

కలిదిండి, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

Roc No 128/90

తేది. 3-1-1991

కృష్ణాజిల్లా, కలిదిండి మండలము, కలిదిండి గ్రామ పంచాయితీ యందు రూ. 63,000లు ఎలువ చేయు పనులు చేయులకు ది. 10-1-1991వ తేది ఉదయం 11 గంటల వరకు ఈ గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద ఈ దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు టెండర్లు తెరువబడును. ఎస్టిమేటు విలువపై మాటికి రు.5లు వొప్పన టెండరు దరావత్తులు చెల్లించవలయును. యితర వివరములు ఆఫీసు పని వేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

షరా: పంచాయితీ నిధుల నిల్వనుబట్టి పేమెంటు యివ్వబడును.

[సం.] ఐ. కృష్ణంరాజు,
కార్యనిర్వహణాధికారి.

ఫిరాయింపుదారులమడతపేచీ

న్యూఢిల్లీ, జనవరి 6:

నలభయ్ మోటీలు అందుకున్న 38 మంది జనతాదళ్ (ఎస్) లోక్‌సభ సభ్యులూ సోమవారంనాడు తమముందు హాజరుకావలసిందిగా నవంబరి శ్రీ రజినీ అదేశించారు. ఫిరాయింపుల చట్టం క్రింద లోక్‌సభ సభ్యత్వాన్ని ఎందుకు రద్దుచేయరాదో వివరించవలసిందిగా నోటీసులు అందిన 36 మందిలో 35 మంది తమ సమాధానాలను శుక్రవారం నాటికి అందచేశారు. వారిదరిలో కేవ ఒక ఒక సభ్యుని సమాధానం సమర్పణకు వెంటనోదాలు గడువును జనతాదళ్ (ఎస్) అధ్యక్షుడిచ్చిన పిదప నవంబరి నోటీసులు అందుకున్నవన్నట్లు అందరూ సోమవారంనాడు తమముందు హాజరుకావాలని కోరటం జరిగింది.

ఎం.పి.లు అందరూ దాదాపుగా ఒకే విధమైన సమాధానం యిచ్చారు.జనతాదళ్ నవంబర్ 5వ తేదిన పిలిచినప్పుడు అసలు పార్టీలో మూడవవంతుకుపైగా గల తాము జనతాదళ్ (ఎస్) పేరిట ప్రత్యేక పార్టీగా ఏర్పడ్డామనీ, అవిశ్వాస తీర్మానం సమయంలో పార్టీ నాయకుడు శ్రీ వి.పి సింగ్‌కు లేదనీ ఈ ఎం.పి.లు తమ సమాధానంలో వివరించారు. నవంబర్ 5వ తేదిన పార్టీ పిలిచినప్పుడు తమ సంఖ్య అసలుపార్టీ సభ్యుల్లో 3వ వంతుకు పైగా వ వుంది కాబట్టి తాము ఫిరాయింపుల వ్యతిరేక చట్టం క్రిందికి రామని వారు వాదించారు.

సభ్యుల సమాధానాలు అందిన తరువాత ఏదో ఒక నిర్ణయం తీసుకోవలసిన కర్తవ్యం నవంబరిది. అయితే ఆయన సమాధానమివ్వని వారందరినీ సోమవారం వారు తమముందుకు హాజరు కావలసిందిగా కోరాలంటే సమాధానాలు నవంబరికి సంతృప్తి కలిగించకపోవటం లేదా లేదని వుంటుంది. సభ్యుల మంచి వ్యక్తిగత వివరణలు ముఖతః విన్నపిదటనే వ్యక్తిముఖతానాంచి నవంబరి అభిప్రాయపడ్డారు. అభిప్రాయాలు వెల్లడించాయి. నవంబరి సందేహపడటానికి అనేక కారణాలు వున్నాయి.

ఎత్తులు, పై ఎత్తులలో భాగంగా శ్రీ వి.పి. సింగ్ నవంబర్ 5 సమావేశానికి హాజరైన వారిలో 25 మందిని మాత్రమే సంతకాలు చేయటం, తరువాత నవంబరి క్షణాలమీద ఆ పార్టీకి చెందని వారుగా ప్రకటించటం జరిగింది. నవంబరి చర్య తొందరపాటు చర్య అనీ, బద్రత్వం చేయబడినవారికి సంజాయిషీ చెప్పే అవకాశం కూడా యివ్వకుండా ఏ పార్టీకి చెందని వారని ప్రకటించటం తెలిసి, తెలిసుకో వి.పి. సింగ్ ఎత్తుగడల్లో పాలుపంచుకోవటమేనని అన్నట్లో వెలువరు విమర్శించారు. రాజ్యసభలో యిదే విధమైన పరిస్థితి తలెత్తినప్పుడు రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ వ్యవహరించిన పద్ధతి కూడా చూచినతర్వాత నవంబరి శ్రీ రజినీ తన తొందరపాటును, పొరపాటును గుర్తించారు. అందువల్లనే ఏ పార్టీకి చెందని వ్యక్తిగా ప్రకటించబడిన వారుపైతం మంత్రివర్గ విస్తరణానికి ప్రయత్నిస్తే అత్యంతరం లేదని వివరణ యివ్వటం జరిగింది.

నవంబర్ 5వ తేదిన దేశిలాల్ గ్రూపులో జరిగిన జనతాదళ్ పార్లమెంటరీ వర్గం సమావేశానికి హాజరైన వారు అసలు పార్టీలో మూడవవంతుకుపైగానే వున్నమాట నిజం. హాజరైన వారిపెద్దమ్మ చంద్రశేఖర్ వర్గం నవంబరికి వత్తిడించింది. అయితే యిప్పుడా వర్గం దుదాతదంగానేది. అయితే కొందరు యిటూ, ఇటువారు కొందరు అటూ గెంతారు. అంతే కాదు, వి.పి సింగ్ లోక్‌సభ విశ్వాసంకోల్పోవన్నట్లు అయినకు అమ కూలంగా ఓటు చేసిన ప్రముఖులు కొందరుకూడ అతరువాత శ్రీ చంద్రశేఖర్‌తో చేరుకుంటలేని మంత్రివదవులు అందుకున్నారు. పార్టీ ఎన్నికల్లో పిలుతుంది అన్నది ప్రశ్న. ఒకసారి పిలిచి సంభవించిన చాలాకాలానికి ఓ అరడజనుమందో పార్టీ ఫిరాయించి కొత్త పార్టీలో చేరితే వారికి కూడ ఫిరాయింపుల చట్టం వర్తించదా? పార్టీ పిలిచే ఆ పిలిచిన క్షణం మంచీ అనుకుంటే పార్టీలు బాధించాలి, పార్టీ ఒకసారి పిలిచి తరువాత ఆ పిలిచకు ముగింపు ఎన్నిరు మున్నగు ప్రశ్నలు ఉత్పన్నం కావటం సహజం. నవంబరి నిర్ణయమే తుది నిర్ణయమైనా ఈ విషయాంశంలోపై సభ్యులు అభిప్రాయాంతరాలు న్యాయశాస్త్ర కోవిదుల అభిప్రాయాలను కూడ తెలుసుకోవాలని శ్రీ రజినీ అభిప్రాయపడివుండవచ్చునీ, అందువలనే సమాధానాలు పంపినవారు తమను కలుసుకోవాలని ఆయన కోరారనీ పరిశీలకులు భావిస్తున్నారు.

పార్టీ పిలిచిన నవంబర్ 5వ సంభవించి అరోజే పూర్తి అయిందనుకుంటే ఆ తరువాత ఎంతోకాలానికి కొత్త పార్టీలో చేరిన వి.పి. సింగ్లా వంటి దాదాపు అరడజను మంది ప్రముఖులు ఫిరాయింపుల చట్టం క్రింద సభ్యత్వాన్ని కోల్పోనవసి వుంటుంది. శ్రీ చంద్రశేఖర్ నమర్పించిన మొదటి జాబితాలో పిలిచి పేర్లు లేవు పరిశీలనకు తుకోనకు చెందిన వారు వి.పి. సింగ్‌లో విశ్వాసం ప్రకటించి తీర్మానానికి అనుకూలంగా ఓటు కూడా చేశారు.

పార్టీ పిలిచిన ఒక్క క్షణంలో సంభవించి పూర్తి అయ్యేదికాదనీ, ఈ కార్యవిధానం యావత్తూ పూర్తి కావటానికి వెంకోదాలు పడుతుందనీ కొందరు న్యాయవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

నవంబరి నిర్ణయం ప్రభుత్వ క్షణానికి వ్యతిరేకంగా వుంటే సంభవించే విషయం రిజామాన్ని గుర్తించటంవల్లనే న్యాయశాఖ మంత్రి శ్రీ మధుసూదన్‌స్వామి ఆ నిర్ణయాన్ని వివరణకంగా వాయిదా వేయించటానికి ప్రయత్నం చేశారు. అప్రయత్నంలో పాలుపోవటాన్ని పురస్కరించుకొని సరదాగా అన్న మాటలను నవంబరి సరదాగానే తీసుకున్నా, ప్రతిక్షణాలవారు మాత్రం నవంబరి దుమారాన్ని సృష్టించి న్యాయమంత్రి మంచి క్షమాపణ కోరాలన్నారు. ప్రతిక్షణాలకు కావలసింది నవంబరికి న్యాయమంత్రి క్షమాపణ గానీ, రాజీనామా గానీకాదు, నవంబరి, ఫిరాయింపులపై తన నిర్ణయాన్ని వివరణకంగా వాయిదావేయకుండా వుండటం. ఈ విషయంలో ప్రతిక్షణాలు విజయం పొందిందా యనే చెప్పాలి.

నవంబర్ 5వ తేది పిలిచిన గుర్తించి, జనతాదళ్ నుంచి బహిష్కరించబడిన 25 మందిని ఏ పార్టీకి చెందనివారుగా లోగడ చేసిన ప్రకటనను నవంబరి ఉపసంహరించుకుని, అనర్హతలో చంద్రశేఖర్ సమర్పించిన మొదటి జాబితాను అయన ఆమోదించి జనతాదళ్ (ఎస్) ఏర్పాటుకు ఆమోదముద్ర వేయవచ్చునీ, పరిశీలకులు భావిస్తున్నారు. అలా చేయని క్షణంలో ఏ పార్టీకి చెందని వారుగా ప్రకటించబడిన 25 మందిని తప్పిస్తే మిగతా జనతాదళ్ (ఎస్) సభ్యులు అందరూ తమ సభ్యత్వాన్ని కోల్పోటం, అందులో చంద్రశేఖర్ ప్రభుత్వం పతనం కావటం తప్పకపోవచ్చు. పరిస్థితి యింత తీవ్రతర్కకు పూనుకోకపోవచ్చునీ, అయితే అలస్యంగా పార్టీ ఫిరాయించిన కొన్ని ప్రభుత్వంపై అయిన వ్యతిరేకపోవచ్చునీ, అదికూడ చేయని క్షణంలో ఫిరాయింపుల చట్టానికి యిక అర్థమేవుండదనీ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

బుష్‌బెదిరింపులు లెక్కచేయం

నికోషియా, జనవరి 6 : ప్రెసిడెంట్ బుష్ అహంకార ధోరణిగల వారనీ, ఆయన ప్రకటనలు "ఆయన అహంకారాన్ని శత్రుత్వ వైఖరిని" ప్రతిబింబిస్తాయనీ ఇరాక్ సమాచార శాఖ మంత్రి నిశితంగా విమర్శించారని ఇరాక్ వార్తా సంస్థ పేర్కొంటున్నది.

కువైట్ నుంచి ఇరాక్ జనవరి 15 కెల్లా ఉపసంహరించుకోవాలనే సమితి గడువు తేదీని ప్రెసిడెంట్ వల్లించటం, ఆ బెదిరింపు అంతా ఆయన ఊహలో కానికి మాత్రమే సంబంధించినదనీ, వాటిని "మేము ఖాతరు చేయం" అని ఇరాక్ సమాచార మంత్రి శ్రీ లతీఫ్ నసాయిఫ్ జాసిమ్ నిన్న పేర్కొన్నట్లు వార్తలు రాగా నికోషియాలో తెలుసుకోటం జరిగింది.

ప్రెసిడెంట్ బుష్ ఎదురు లొదురు సంఘర్షణకే ప్రయత్నిస్తే, ఎదురయే అనుభవం చూసి ఎవరూ అసూయపడేట్లు మాత్రం వుండదు" అని శ్రీ జాసిమ్ వ్యంగ్యంగా హెచ్చరించారు.

"చరిత్రా అమెరికన్ ప్రజలు ప్రపంచం యావత్తు ఆయనను తీవ్రంగా నిందించటం ఖాయం, ఎందుకంటే, ఆయన చేసే ప్రకటనలూ, చర్యలూ శాంతికోరే ఒక బాధ్యతయుత వ్యవహారాన్ని విమాత్రం వ్యక్తం చేయవు పాలస్తీనా సమస్య ముఖ్యంగా ఇమిడివున్న యీ ప్రాంతంపు అనేక సమస్యలను గురించి చిత్తశుద్ధితో సంప్రదించాలనే తావత్రయం ఏకోశానా శ్రీ బుష్ మాటలు, చేతలు వ్యక్తంకావు" అని ఇరాక్ సమాచార మంత్రి నిశితంగా విమర్శించారు.

ఇరాక్‌తో జరిపే సమావేశాన్ని "తన దురాక్రమణ ధోరణి దాడిని కప్పిపుచ్చేందుకు ఒక ఉపాయంగా ఉపయోగించుకోవాలని మాత్రమే శ్రీ బుష్ అభిలాష" అని శ్రీ జాసిమ్ విమర్శించారు. బి.బి.సి. భోగట్టా.

అరేబియా ద్వీపకల్పం ఇనుకలలో సమాధి అయే ప్రమాదానికిలోను కాకముందే, అరబ్ పవిత్ర ప్రాంతాలను వదిలివేసిపోవాలని, శ్రీ జాసిమ్, శ్రీ బుష్‌ను హెచ్చరించారని కూడా బి.బి.సి. తెల్పింది.

లగ్జెంబర్గ్ చర్చలకు ఇరాక్ తిరస్కృతి

లక్సెంబర్గ్‌లో సంభాషణలకు ఐరోపా సమాజం - ఇ.సి. నుంచి వచ్చిన అహ్వానాన్ని ఇరాక్ తిరస్కరించింది.

లక్సెంబర్గ్‌లో జనవరి 10న "యూరోపియన్ త్రితయం" దేశాలతో సమావేశం జరపటానికి ఐరోపా సమాజం తరపున లక్సెంబర్గ్ విదేశాంగ మంత్రి శ్రీ జాక్స్‌పూన్ అందించిన అహ్వానాన్ని ఆమోదించ జాలనందుకు ఇరాక్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి శ్రీ తారిఅజీజ్ క్షమాపణ తెలియచేశారని, ఇరాకీ విదేశాంగ మంత్రిత్వం ప్రతినిధి ఒకరు చెప్పారని ఐ.ఎన్.ఐ. తెల్పింది.

అమెరికా విధానానికి కొన్ని ఐరోపా దేశాలు లొంగిపోయి వుండే ధోరణేనని, ఇరాక్ నిరసిస్తున్నది అని ఆ ప్రతినిధి పేర్కొన్నారు. "యూరోపియన్ త్రితయం", ఇరాక్‌తో సంభాషణలు జరుపదల్చితే, బాగ్దాద్‌లో ఆ సంభాషణలు జరిపేట్లయితే ఇరాక్ స్వాగతించగలదని ఆ ప్రతినిధి అన్నారు.

వాషింగ్‌టన్‌కు శ్రీ అజీజ్ పర్యటన తటస్థపడకపోయేసరికి, ఐరోపా సమాజం వారు అహ్వానాన్ని ఉపసంహరించుకొన్నారని ఆయన పేర్కొన్నారు.

అటువంటి ప్రవర్తన అనుచితం అనీ, రాజ్యాంతర్గత ప్రవర్తనకు సంబంధించిన నిబంధనలను అట్టి దోరణి అతిక్రమించేదిగా వుందని ఇరాక్ భావిస్తున్నదనీ అంతేగాక అమెరికా విధానానికి లొంగుబాటును కూడా అది సూచిస్తున్నదనీ, ఆ ప్రతినిధి విమర్శించారని ఐ.ఎన్.ఐ. తెల్పింది.

"ఐరోపా ప్రజాభిప్రాయాన్ని, ఐరోపా ప్రజలను మేము చాలా గౌరవిస్తాం కాని, అహంకారం ముందుగా దుందుడుకుగా ఎగబడే రీతి అమెరికా విధానానికి అడుగులకు మడుగులొత్తే లొంగుబాటు విధానాన్ని అనుసరించే కొన్ని ఐరోపా దేశాల విధానానికి మాకు ఆగ్రహం కల్గుతున్నది అని ఆ ప్రతినిధి అనినట్లుగా ఐ.ఎన్.ఐ ఉదాహరించింది.

కావేరీజలాలపై జోక్యం చేసుకోండి

మద్రాసు, జనవరి 6 : డెల్టా ప్రాంతంలోని పంటలను కాపాడేందుకు గాను కావేరీ నది నుండి కనీసం 20 శత కోటి మనవుటడుగులు నీటిని విడుదల చేసేందుకు కర్నాటక ప్రభుత్వాన్ని అంగీకరింపజేసేందుకు ప్రధాని శ్రీ చంద్రశేఖర్ వెంటనే జోక్యం చేసుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఆదివారం అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన ప్రధానికి ఒక 'టెలెక్స్' సందేశం పంపించారు.

తమిళనాడు ప్రభుత్వానికి చట్టబద్ధంగా రావలసిన జలాలను విడుదల చేసేందుకు కర్నాటక తిరస్కరించిందనీ, తత్ఫలితంగా తమిళనాడు రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గిపోయిందనీ శ్రీ కరుణానిధి ఆ సందేశంలో వివరించారు. కర్నాటక రిజర్వాయర్‌లో నీటిమట్టం బాగానే వున్నప్పటికీ ఆ ప్రభుత్వం నీటిని విడుదల చేయటం లేదన్నారు. తమిళనాడులోని ప్రస్తుతం పంటలను కాపాడేందుకు ఆ నీరు ఎంతో అవసరమన్నారు. నీరు విడుదల చేయవలసిందిగా కోరుతూ కర్నాటక ముఖ్యమంత్రినీ వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం కలుగలేదనీ, అందువల్ల తాత్కాలిక సహాయంగా నీరు విడుదల చేయవలసిందిగా కర్నాటకను ఆదేశించవలసిందిగా ట్రిబ్యునల్‌ను కోరామని శ్రీ కరుణానిధి ఆ సందేశంలో పేర్కొన్నారు. అయితే సాంకేతిక కారణాలవల్ల ట్రిబ్యునల్ తమిళనాడు కోర్కెను తిరస్కరించింది. అందువల్ల ఈ విషయంలో శ్రీ చంద్రశేఖర్ తోడ్పాటును కోరుతూ శ్రీ కరుణానిధి ఈ సందేశం పంపించారు. ఈ విషయంలో శ్రీ చంద్రశేఖర్ తోడ్పాటు చేసుకుని సహకరిస్తే తమిళనాడు ప్రభుత్వం, ప్రజలు ఎంతో హర్షిస్తారని శ్రీ కరుణానిధి అభిప్రాయపడ్డారు.

డి.ఎమ్.కె. వ్యూహం

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ (ఐ), అఖిల భారత అన్నా డి.ఎమ్.కె. పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఈ నెల 20 నుండి 30 వరకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించాలని పాలకపక్షమైన డి.ఎమ్.కె. నిర్ణయించింది. డి.ఎమ్.కె. సాధారణ మండలి సమావేశంలో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ కరుణానిధి ఈ మేరకు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకుగాను నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలతోను, వామపక్షాలతోను చర్చలు జరిపి బహిరంగసభలు నిర్వహించవలసిందిగాను కరపత్రాలను పంచిపెట్టవలసిందిగాను డి.ఎమ్.కె. పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా గల తమ పార్టీ శాఖలను కోరింది. డి.ఎమ్.కె. ప్రభుత్వాన్ని రద్దు చేయవలసిందిగా కాంగ్రెస్ (ఐ), అఖిల భారత అన్నా డి.ఎమ్.కె. పార్టీలు చేస్తున్న డిమాండ్‌ను ఆ తీర్మానంలో తీవ్రంగా ఖండించారు.

రాష్ట్రంలో వాస్తవంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను డి.ఎమ్.కె. బహిరంగ సభల ద్వారా ప్రజలకు వివరిస్తుంది.

దినఫలం

సోమవారం
7-1-1991
గంటల పంచాంగము

శ్రీ ప్రమోద నామ సం. పౌష మాసం, బ. సప్తమి : సోమవారం

1991వ సంవత్సరము జనవరి 7, సోమవారం, సోమ : బ. సప్తమి : వ. 11-37, హస్త : రా. 12-18, వర్జ్యం : ఉ. 7-51 మొదలు 9-32 వరకు.

1991వ సంవత్సరము జనవరి 8, మంగళవారం, మంగ : బ. అష్టమి : వ. 12-45, చిత్త : రా 2-17, వర్జ్యం : 8-58 మొదలు 10-42 వరకు.

మేషం : పత్రికారంగాన మీకు ప్రసిద్ధి ఏర్పడనున్నది. ఆదాయమందు మెరుగు కనపడనున్నది. సుఖశాంతులు, కొంద రకు వాహనసౌకర్యం.

వృషభం : దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది, సాగిస్తే తద్వారా మేలున్నది. విద్యార్థి వర్గానికి మేలైన దినం, సమయంకూడా.

మిధునం : చాలాకాలం క్రితం విముఖు వదిలివెళ్లిన మిత్రులు రాను న్నారు. ఇల్లు వదిలి వెళ్లిన వారు గూడ తిరిగి రానున్నారు. వ్యాపారలాభం.

కర్కాటకం : ఇంట శుభం జరుగనున్నది. క్రమంగా 'గురు' 'కేతువులు' అనుకూలించనున్నారు. 'శని' కూడ ప్రతికూలుడుగాడు, గ్రహించాలి.

సింహం : ఆదాయమున్నది. విలువగల వస్తువులు సేకరించుట యున్నది. అంతటి ద్రవ్యము ఎలాగో సేకరించుట జరుగుతుంది. ధనలోపం లేదు.

కన్య : దినమంతా హాయిగా ఉంటుంది. ఆప్తమిత్రుల సహాయము న్నది, ఆదాయమందు అభివృద్ధి చెప్పవచ్చు, రాజకీయాలందు మేలు.

తుల : సుఖశాంతులు, ఆదాయవృద్ధి, వస్తుసేకరణకు ఆస్కారం, ఆప్తమిత్రుల రాక, శుభకార్యాలోచనలు, యత్నకార్య సిద్ధి, యిత్యాదులు.

వృశ్చికం : వ్యాపారరంగాన, వ్యవహారరంగాన అభివృద్ధికరమైన మార్పులుంటాయి. సహధర్మచారి యున్నది, ఆశయసిద్ధికి ఆస్కారం.

ధనుస్సు : రాజకీయాలందు, ఉద్యోగసీమారు, యింకా కొంతకాలం మీకు లాభదాయకంగాదు. వ్యాపారమందు శ్రమించుట శ్రే

అత్యాచారాలు ఆగకపోతే

మహిళాలోకంఉద్యమిస్తుంది

కనిగిరి, జనవరి 6 (నవవార్త) దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై అత్యాచారాలు పెరిగిపోవడం నిరసిస్తూ దురాచారాలకు ముక్కుపచ్చలారని యువతుల దగ్గరనుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు నేడు బలి అయిపోతున్నారని, ఈ దారుణమైన సంఘటనలు రాష్ట్రంలో నిత్యం ఏదోక ప్రాంతంలో జరుగుటం నిత్యసాధారణమైపోయిందని కోస్తాజిల్లాల మహిళామండలి సేవా సమితి కన్వీనర్ శ్రీమతి సిహెచ్. శివకుమారి ఆందోళన వ్యక్తం చేశారు

మహిళలకు రక్షణ కరువైందని, చట్టాలు రూపొందిస్తున్నా వనకట్ల దురాచారాలు తగ్గుముఖం పట్టలేదని ఆమె విచారం వ్యక్తం చేశారు

స్త్రీలకు అన్నిరంగాలలో సమానమైన ప్రాధాన్యత కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వడంతోనే కాలం గడపుచున్నారని ఆమె ఆరోపించారు.

విద్యా, ఉద్యోగరంగాలలో, శాసనసభ, పార్లమెంటు స్థానాలతోబాటు స్థానిక సంస్థలలో సుమారు 30 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం నియమించే వివిధ నామినేటెడ్ కమిటీలలో మహిళలకు తప్పని సరిగా సభ్యత్వం కలుగజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరింది.

ఎలాంటి ఆధారంలేక ఇబ్బందులకు గురిఅగుచున్న మహిళలకు జాతీయం చేసిన బ్యాంకులద్వారా స్వంతపూచీ లమీద సబ్సిడీకాగితాలను మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరింది.

మహిళలపట్ల ప్రభుత్వం చిన్నచూపుచూస్తే మహిళా సంఘాలు ఏకమై ఉద్యమించేందుకు సన్నద్ధమౌతాయని శ్రీమతి శివకుమారి హెచ్చరించారు.

బలహీన వర్గాలను దగా చేయకండి

బూర్గంపాడు, జనవరి 6 (నవవార్త): కుక్కునూరు పేరేరుపాడు మండలాల్లో వ్యవసాయ, పాడి పరిశ్రమాభివృద్ధికై ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందించే సహాయంలో పశువుల ఎంపిక, జీరీదుల విషయంలో తరలించడానికి లారీలు, మధ్య దళారుల కమీషనుల కుంభకోణాలతో లబ్ధిదారులకు విపరీత నష్టం వాటిల్లిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టి అందిస్తున్న పథకాల అమలుపట్ల సంబంధిత అధికారులు స్వచ్ఛందంగా లబ్ధిదారులకు సహకరించాలనీ, పరిసర ప్రాంతాల్లో వున్న పశువులను పశువుల డాక్టరుచే పరీక్షించి, ఆ మేరకు సరసమైన రైతు ధరలకు కొనుగోలు చేసి, వెనుకబడిన బలహీన వర్గాల సన్న-చిన్నకారు రైతులను ఆదుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

లబ్ధిదారులు కందించే 12 గొర్రెల యూనిట్ సన్నజీవాలు కాగా, అందులో ఎక్కువ శాతం చిన్న పిల్లలను, అదీ అనారోగ్యంతో వున్న నాసిరకం వాటిని సరసరా చేసిన నెలరోజుల్లోపు తోసేసగం మంద చచ్చాయని దామారం గ్రామానికి చెందిన శ్రీ పి. రామయ్యలు అనే లబ్ధిదారు తనకు ఫిర్యాదు చేసినట్లు శ్రీ ఈశ్వరరావు ఆరోపించారు

అధికారులకు ఈశ్వరరావు విజ్ఞప్తి

డి.ఆర్.డి.ఏ. సంబంధిత స్థానిక అధికారుల అవినీతి కుంభకోణంలో నాసిరకం పశువుల సరసరా వల్ల లబ్ధిదారులు నష్టాలకు గురయ్యారని ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ బుడుగుల ఈశ్వరరావు తెలియజేశారు.

ఈ ప్రాంతంలో కావలసిన పశువులు, గొర్రెలు సరసమైన ధరలకు దొరుకుతుండగా, అధికారులు ఎక్కడో సంతలకు పోయి అక్కడి నుండి వాటిని

లో వోల్టేజి నివారణకు 'మండలి' ఆదేశం

బూర్గంపాడు, జనవరి 6. (నవవార్త): ఖమ్మం జిల్లా వెనుకబడిన ప్రాంతం (ఏజన్సీ) లోని బూర్గంపాడు గిరిజన వినియోజకవర్గంలోని వివిధ వినియోగదారులు 'లో' వోల్టేజి మూలంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కారణంగా, ఆయా గ్రామాలలోని ప్రజలు ఈ విషయాన్ని "జిల్లా వినియోగమండలి" విద్యుత్ శాఖ దృష్టికి తేవడం జరిగిందని అయితే, సమస్యను అలక్ష్యం చేసిన సంబంధిత అధికారి ఏ.పి.యస్.ఇ.బి. సూపరింటెండెంటు ఇంజినీరు ఖమ్మం వారు శ్రీమగతిని లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించడానికి, సంబంధిత విద్యుత్ శాఖాధికార్లు తగు చర్యలు తీసుకుంటున్నట్లు "జిల్లా వినియోగదారుల మండలికి వారు ఓ లేఖ ద్వారా తెలియజేసినట్లుగా మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ లోడెపూడి శేషగిర్రావు పత్రికల వారికి తెలియజేశారు.

బూర్గంపాడు, కుక్కునూరు, పేరేరుపాడు మండలాల్లోని "లో" ఓల్టేజీ సమస్యను పరిష్కరించడానికై పేరేరుపాడు మండల కేంద్రంలో ఒక సబ్ స్టేషన్ నిర్మాణం అవశ్యకత ఉన్నట్లు ఈ మేరకు దానికి కావాల్సిన అంచనాల బడ్జెట్ తయారు చేయడానికి భద్రాచలం డి.ఇ.కు ఆదేశాలు జారీచేసినట్లు కూడా "యస్.ఇ., జిల్లా వినియోగదారుల మండలికి వ్రాసిన లేఖలో పేర్కొన్నట్లు శ్రీ లోడెపూడి తెలియజేశారు.

భూ పంపిణీలో కందుకూరు డివిజన్ ముందంజ

కందుకూరు, జనవరి 6 (నవవార్త): ప్రకాశం జిల్లాలో కందుకూరు డివిజను అసైన్‌మెంటు భూమి పట్టాల పంపిణీలో ప్రథమ స్థానంలో వుందని కందుకూరు ఆర్. డి.ఓ. శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

కందుకూరు డివిజన్‌లో గత ఏప్రిల్‌నుండి డిశంబరు వరకూ వ్యవసాయ భూమి 4864 77 ఎకరాలు 2751 మందికి పంపిణీ చేయటం జరిందని అన్నారు

యిదేవిధంగా కందుకూరు డివిజన్‌లో 134 మందికి 176 99 ఎకరాల మిగులు భూమిని కూడా వ్యవసాయం కొరకు పంపిణీ చేయడం జరిగిందని ఆర్ డి ఓ శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

అంతేకాకుండా కందుకూరు డివిజన్‌లో 3252 మందికి 162 21 ఎకరాల ప్రభుత్వ భూమిని నివేశస్థల పట్టాలు అందించడం జరిగిందని కూడా ఆయన చెప్పారు.

డివిజన్‌లో 19 మందికి 0.57 ఎకరాల మిగులుభూమిని నివేశనస్థల పట్టాలు పంచినట్లు తెలిపారు

గత ఏడాది గోదావరి వరదల్లో అత్యుత్తమ సేవ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ సేవాపతకంపొందిన భద్రాచలం డి.ఎస్.పి. శ్రీ బి. బాలయ్య.

కందుకూరులో ఉచిత వైద్యసేవలు

కందుకూరు, జనవరి 6 (నవవార్త). స్థానిక లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలుర హైస్కూలులో ఒంగోలు నల్లూరి నర్సింగ్‌హోం వారిచే ఉచిత వైద్యశిబిరం పెద్ద ఎత్తున జరిగిందని క్లబ్ అధ్యక్షులు శ్రీ ముద్దాలి కృష్ణారావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ శ్రీ వేముల సుకుమార్ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

కంటివైద్యులు సంధ్యారాణి, గుండె వైద్య నిపుణులు శ్రీ బి.వి.ఎస్. వరప్రసాద్, ఎముకల స్పెషలిస్ట్ శ్రీ ఆర్. రజనీకాంత్, చర్మవ్యాధుల నిపుణులు శ్రీ రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 1200 వందల మంది రోగులను పరీక్షించి సుమారుగా 10 వేలు విలువగల్గిన మందులను ఉచితంగా సంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. పెద్దా యువ కేంద్ర, ఎన్.సి.సి. వాలెంటీర్లు తమ పూర్తి సహకారాన్ని అందజేశారన్నారు.

చెక్‌పవర్ కట్

నెల్లూరు, జనవరి 6 (నవవార్త) : జిల్లాలోని కోవూరు మండల పరిధిలో గల పెయ్యలపాళెం, మిక్కిలింపేట గ్రామాల సర్పంచ్‌లకు చెక్‌పవర్ కట్ చేస్తూ జిల్లా పంచాయితీ అధికారి ఉత్తర్వుల్ని జారీచేశారు. ప్రభుత్వం ఆ గ్రామాలకు మంజూరుచేసిన రోజ్‌గార్ విధులకు సంబంధించిన లెక్కలు ఇంతవరకు వారు చూపించకపోవడంతో వారి రువురికీ చెక్‌పవర్ రద్దుచేసినట్లు జిల్లా పంచాయితీ అధికారి పేర్కొన్నారు.

చెత్తకుప్పల సింగారం మురికికూపాలసుగంధం

కనిగిరి, జనవరి 6: (నవవార్త): రాష్ట్రంలోనే తీవ్రంగా వెనుకబడి కనిపిస్తున్న సౌకర్యాలకు నోచుకోని ప్రకాశం జిల్లాలోని గతంలో తాలూకా కేంద్రంగా, పేదు మండల కేంద్రంగా, మేజర్ పంచాయితీగా ప్రసిద్ధికెక్కిన "కనిగిరి" పట్టణానికి ఎంతోచరిత్ర వుందనడంలో సందేహం లేదు. కనిగిరిని మరో పేరుగా పూర్వం "దుర్గం" అని పిలిచేవారు. పూర్వం ఈ కనిగిరిని కాటంరాజు పరిపాలించాడు. ఈనాటికీ రాజులు పాలించిన కోట, మందుకొట్టు రాజులనాటి కొన్ని శిథిలమైన పురాతన కట్టడాలు "కనిగిరి" కొండలోని దుర్గంలో ప్రజలను

ఇదీ కనిగిరి అసలు రూపం

నేటికి ఆకర్షించుతుంటాయి. ఇటువంటి చరిత్ర గలిగిన కనిగిరి పట్టణం, మురికి గనీటిమధ్య, చెత్తకుప్పల సింగారంతో, ఇరుకైన రోడ్లుతో, గుంటలతో దోమ అమయంతో, చరిత్రహీనంగా దిగజారిపోయింది.

గత వైభవం ఇంత ఉన్నప్పటికి నేడు కనిగిరి పట్టణం కడుదయనీయ స్థితిలో వుంది. అనేక సమస్యలతో, వర్గ రాజకీయాలతో కొట్టుమిట్టాడుతుంది. ఎందరో రాజకీయ నాయకులు, ఎన్నో రాజకీయ పార్టీలు, మరెన్నో ప్రభుత్వాలు, ఎందరో మంత్రులు మారుతున్న ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు!

ప్రస్తుత కనిగిరి పట్టణ జనాభా 25 వేలకు మించింది. జనాభా పెరుగుదలకు అనుగుణంగా పారిశుద్ధ్య సదుపాయాలు మెరుగుపడక, ప్రధాన కూడలులు సైతం దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. రోడ్లు గుంటలమయమైనా, సంబంధిత అధికారులు, సిబ్బంది మాత్రం తమకేమి పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణం తక్కువ శాతం జనాభా వున్నప్పుడు నియమించిన సిబ్బంది సంఖ్యను పెంచకపోవడంవలన కూడా ఈ నిర్లక్ష్యవైఖరి కారణమైవుంటుందని కొన్ని విమర్శలు వస్తున్నాయి.

వర్షాకాలంలో పట్టణంలోని మెయిన్ రోడ్లపై ప్రజల కష్టాలు వర్ణనాతీతం. ఇక డ్రైనేజి పరిస్థితి చెప్పనలవికాదు. పట్టణంలోని ఏ ఒక్క వీధో తప్ప మిగతా వీధులలో పంచాయితీ శాశ్వత డ్రైన్ల నిర్మాణం నేటికీ జరుగలేదు. ఈ కారణంగా పట్టణంలో దోమలబెడద ఎక్కువైంది.

ఇంతేకాక పట్టణంలోని నడిబొడ్డున వున్న కూరగాయల మార్కెట్టుకు సరైన వసతి లేనందున రోడ్లపైనే కూరగాయలు అమ్మి కుళ్లిపోయిన పరుకులను రోడ్లపై వేస్తుండటంతో సందుల బెడద ఎక్కువైంది. వదిలివేసిన పశువులు సైతం అక్కడ సైరవిహారం చేస్తుంటాయి. ఇక్కడ గత 10 సంవత్సరములనుండి కూరగాయల మార్కెట్టు సముదాయాన్ని కట్టించాలనే తలంపు పంచాయితీవారికి ఉన్నప్పటికి సర్పంచులు నూరుతున్నా మార్కెట్టు పీర్పడలేదు.

సాలీనా ప్రతి ఏటా 10 లక్షలకు పైగా ఆదాయం వస్తున్న ఈ మేజర్ పంచాయితీ కనీస సౌకర్యాలు కలుగజేయడంలో విఫలమైనదని విమర్శలు వస్తున్నాయి.

ఇక పట్టణంలో వుండే డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల పరిస్థితి అంతంత మాత్రంగా, లెక్చరర్ల కొరత ఒకవైపు, వసతుల కొరత మరోవైపు - విద్యార్థులు విధిలేక అలాగే కాలం వెళ్లబుచ్చుతున్నారు.

పట్టణ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఇరిగినేని తిరుపతినాయుడు, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు శ్రీ మేకపాటి రాజమోహనరెడ్డి, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలని పట్టణ ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు.

రోజ్‌పనులు పూర్తవ్వాలంటే సామగ్రి సరఫరా చేయండి

పరుచూరు, జనవరి 6 (నవవార్త) : జవహర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద 1989-90 సంవత్సరానికి ఆమోదించబడిన పనులను మార్చి మాసంలో పూర్తిచేయాలని, గత సంవత్సరం ఇదే పథకంద్వారా హరిజనవాడలలో వేసిన గ్రావెల్ రోడ్లకు తప్పనిసరిగా ఇప్పుడు మెటల్ వేయాలని మిగిలినవాటిని గ్రామంలో గ్రావెల్ రోడ్లుకూడ నిబంధనలమేరకు వేసికోవచ్చునని బుధవారం నాడు మండలాధ్యక్షుడు శ్రీ పై వి రాఘవయ్య అధ్యక్షతన జరిగిన సారం చేడు మండల సర్వసభ్య సమావేశంలో పంచాయితీరాజ్ డి.ఇ శ్రీ సాంబశివరావు, సూపర్‌వైజర్ శ్రీ పిచ్చయ్యలు సర్దుబాటులను కోరారు.

కాని లోక్‌గార్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటే పంచాయితీలకు వెంటనే తగిన సామగ్రి సరఫరా చేయాలని కారంచేడు గ్రామ సర్పంచ్ శ్రీ యార్లగడ్డ లక్ష్మీనారాయణ కోరగా తగిన చర్యలు తీసికోగలమని అధికారులు హామీ ఇచ్చారు.

మినుము పైరుపై బూడిదతెగులు, శనగపచ్చ పురుగు ఆశించాయని రైతాంగం తగిన చర్యలు చేపట్టాలని కారంచేడు మండల వ్యవసాయాధికారి శ్రీ శివప్రసాద్ సభలో సూచించారు

మూడోచంతు చెల్లించిన 5 మహిళామండలులకు సబ్సిడీపై గొర్రెల పంపిణీ చేయనున్నట్లు, కారంచేడు గ్రామంలో తుపాను తాకిడికి దెబ్బతిన్న ఇళ్ళకు 126 మందికి గృహాలు మంజూరయ్యాయని ఒక్కొక్క లబ్ధిదారుడు 311 రూపాయలు వెంటనే చెల్లించవలసివున్నదని మండలాభివృద్ధి అధికారి శ్రీ కె. రామారావు తెలియజేశారు.

ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొని తమ తమ శాఖలు చేస్తున్న కృషిని వివరించారు.

అధికోత్పత్తి వరి వంగడాల పంపిణీ

పాల్వంచ, జనవరి 6 (నవవార్త) : 1990-91 లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ 17,721 ఎకరాలు సాగు చేయుటకు రు. 21 లక్షలతో 537 టన్నుల అధికోత్పత్తి వరి వంగడాలను పంపిణీ చేయగా, 17140 మంది గిరిజన రైతులు లబ్ధి పొందినట్లు ప్రాజెక్టు అధికారి శ్రీ రాజేశ్వర్ తివారి తెలిపారు.

రసాయనిక ఎరువులు, కలుపు నివారణ రసాయనాలు, క్రిమిసంహారక మందులు రాయితీలపై పంపిణీ చేసినట్లు ప్రాజెక్టు అధికారి తెలిపారు.

సస్యరక్షణ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు 2600 వేరుపంపులను, 3 పవర్ స్ప్రేయర్లను గిరిజనులకు 70 శాతం రాయితీపై పంపిణీ చేసినట్లు చెప్పారు. వేర శనగ, ఆముదం విత్తనాలు పంపిణీ చేసినట్లు కూడా శ్రీ తివారి తెలిపారు.

ఇప్పటివరకు 197 దుక్కిదున్నులను, 10 అంబోతులను, 38 మేకల పెంపక కేంద్రాలను ఏర్పరిచినట్లు ఆయన చెప్పారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల [ప్రా.వి.] ప్రభుత్వ మె.మో.నెం. 54778

తేది 19-12-90

5 ఏ - నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సమారు ఎ. 18-13 సెంట్లు గల భూమిని ప్రజాహిత కార్యాలకు అంటే కండలేరు రిజర్వాయరు మునక నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టర్ [భూ. సే.] తెలుగు గంగ ప్రాజెక్టు, నెల్లూరును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు [1] [2] ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 6వ విభాగం [1]వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/ తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు [భూ. సే.] తెలుగుగంగ, ప్రాజెక్టు నెల్లూరువారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయము పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు — గ్రామము: ఆకిలివలస
మండలం: రాపూరు — రీ సెం: 3

సర్వే నెం.	తరగతి నంజ/ పుంజ	పట్టాదారు మరియు అనుభవదారు	విస్తీర్ణం ఎ-సెం	సాగు లేక బీడు
75	సర్కారు నంజ	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి కొర్రా నరసయ్య కంబాల చెంచుసుబ్బయ్య నర్రా బ్రహ్మానందం బండి బలరామిరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి శంకరరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి పుల్లారెడ్డి తండ్రి సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ భర్త పిచ్చిరెడ్డి బండి జయమ్మ చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి గడ్డం శ్రీహరిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనుభవదారు	4-70	సాగు2ఎకరములలో దానిమ్మమొక్కలు పీరులేని నలు చదరపు బావి
76	నంజ	పట్టాదార్లు చందలూరు పుల్లాబత్తుడు షేక్‌మామంసాహెబ్ తండ్రి నబీసాహెబ్ షేక్ బాబుసాహెబ్ తండ్రి నబీసాహెబ్ అనుభవదారు చందలూరు పుల్లాబత్తుడు	0-16	0-05సెంట్లలో దానిమ్మమొక్కలు
77/1	,,	పట్టాదార్లు కొండూరు అయ్యపురెడ్డి కొండ్లపూడి లక్ష్మమ్మ తోడేటి నరసయ్య డేగా వెంకటసుబ్బారెడ్డి డేగా యానాదిరెడ్డి డేగా క్రిష్ణారెడ్డి డేగా మస్తాన్ రెడ్డి డేగా కోటారెడ్డి డేగా నరసారెడ్డి డేగా వెంకటేశ్వరరెడ్డి డేగా సుబ్బమ్మ అనుభవదార్లు తోడేటి నర్సయ్య కొండా రోశయ్య	0-61	0-20సెంట్లలో దానిమ్మమొక్కలు
77/2	,,	పట్టాదార్లు షేక్ చినమస్తాన్ తండ్రి సమ్మాసాహెబ్ అల్లం రమణమ్మ అనుభదార్లు షేక్ చినమస్తాన్‌సాహెబ్ అల్లం రమణమ్మ మల్లెంపూడి తులిశమ్మ	0-85	రేగుమరియు దానిమ్మమొక్కలు
77/3	,,	పట్టాదార్లు మరియు అనుభవదార్లు మల్లెంపూడి వెంకటరెడ్డి తండ్రి పుల్లారెడ్డి మల్లెంపూడి తులిశమ్మ భర్త పుల్లారెడ్డి	0-96	0-25సెంట్లలో దానిమ్మమొక్కలు
78	నంజ	పట్టాదార్లుమరియు అనుభవదార్లు రామావధుల వెంకట సుబ్రహ్మణ్యం మద్దులూరి పుల్లంరాజు మద్దులూరి మస్తాన్‌రాజు మద్దులూరి రమణమ్మ రావి సుబ్బరాజు	0-70	0-45సెంట్లలో దానిమ్మమొక్కలు, పీరులేని నలు చదరపు బావి.
79	,,	పట్టాదారు షేక్ సాబ్జాన్ తండ్రి మస్తాన్‌సాహెబ్ అనుభవదార్లు షేక్ సాబ్జాన్ తండ్రి మస్తాన్‌సాహెబ్ షేక్ మదీనాబీబీ మస్తాన్ సాహెబ్	0-73	దానిమ్మమొక్కలు ఒక చదరపు బావి

1	2	3	4	5
80	నంజ	పట్టాదార్లు కోటా పాపిశెట్టి దూడల తిరుపయ్య దూడల అచ్చయ్య అనుభవదార్లు కోటా పాపిశెట్టి పేమన పెంచలయ్య	0-99	0-20 సెంట్లలో దానిమ్మమొక్కలు
81	,,	పట్టాదార్లు షేక్ రంతూసాహెబ్ తండ్రి వమ్నూసాహెబ్ షేక్ షిలార్‌సాహెబ్ తండ్రి ఖాదర్‌బాబీ షేక్ ఖాసింసాహెబ్ తండ్రి పెట్టుసాహెబ్ షేక్ వమ్నూర్‌సాహెబ్ తండ్రి పెట్టూసాహెబ్ అనుభవదార్లు షేక్ ఖాశింసాహెబ్ షేక్ వమ్నూర్‌సాహెబ్ షేక్ శిలార్‌సాహెబ్ షేక్ రంతూసాహెబ్ షేక్ ఖాదర్‌బీ షేక్ పెట్టూసాహెబ్	0-80	0-10సెంట్లలో దానిమ్మమొక్కలు
82/1	సర్కారు నంజ	పట్టాదార్లు షేక్ చినమస్తాన్ షేక్ కాశీషా సాహెబ్ షేక్ మాబుసాహెబ్ షేక్ మామంసాహెబ్ షేక్ శిలార్‌సాహెబ్ షేక్ మస్తాన్‌సాహెబ్ షేక్ కాసింసాహెబ్ షేక్ మాసుంసాహెబ్ షేక్ మస్తాన్ తండ్రి ఖాదర్‌సాహెబ్ అనుభవదార్లు షేక్ కాశింసాహెబ్ షేక్ వమ్నూర్‌సాహెబ్ షేక్ శిలార్‌సాహెబ్ షేక్ రంతూసాహెబ్ షేక్ ఖాదర్‌బీ	1-10	దానిమ్మమొక్కలు ఒకవలుచదరపు బావి
82/2	,,	పట్టాదార్లు మరియు అనుభవదార్లు దానవి యానాదయ్య దానవి బుజ్జమ్మ భర్త పుల్లయ్య దానవి పెంచలమ్మ దానవి క్రిష్ణయ్య	0-25	బీడు
83	,,	పట్టాదారుమరియు అనుభవదారు పెనుశిలవరశింహస్వామి తరవున మేనేజరు	1-00	బీడు
84	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి కర్రే నర్సయ్య నర్రా బ్రహ్మానందం కంబాల చెంచుసుబ్బయ్య బండి బలరామిరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి శంకరరెడ్డి తండ్రి మునిరెడ్డి బండి పుల్లారెడ్డి తండ్రి సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ భర్త పిచ్చిరెడ్డి బండి జయమ్మ భర్త రామిరెడ్డి చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి గడ్డం శ్రీహరిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి అనుభవదారు కోట అచ్చమ్మ	1-53	0-75సెంట్లలో దానిమ్మమొక్కలు
85	,,	పట్టాదారు డేగా వెంచలరెడ్డి దానవి బుజ్జమ్మ భర్త పుల్లయ్య అనుభవదారు కొండా రోశయ్య	0-62	0-15సెంట్లలో దానిమ్మమొక్కలు
86	,,	పట్టాదార్లు ముద్దులూరి పుల్లంరాజు ముద్దులూరి రమణమ్మ ముద్దులూరి వెంకటసుబ్బమ్మ తోడేటి నరసయ్య తండ్రి వెంచలయ్య అనుభవదార్లు తోడేటి నరసయ్య ముద్దులూరి వెంకటరాజు ముద్దులూరి పుల్లంరాజు ముద్దులూరి రమణమ్మ ముద్దులూరి గంగరాజు	0-57	0-25సెంట్లలో దానిమ్మమొక్కలు ఒక నీరులేని బావి
87	స.నంజ	పట్టాదారు చందలూరు పుల్లాబత్తుడు షేక్ మామూం తండ్రి నబీసాహెబ్ షేక్ బాబూసాహెబ్ తండ్రి నబీసాహెబ్ అనుభవదారు అల్లం రమణమ్మ	0-77	0-40సెంట్లలో దానిమ్మమొక్కలు
88	స.నంజ	పట్టాదార్లుమరియు మల్లెంపూటి వెంకటరెడ్డి తండ్రి పుల్లారెడ్డి మల్లెంపూటి తులిశమ్మ భర్త పుల్లారెడ్డి అనుభవదారు మల్లెంపూటి వెంకటరెడ్డి	1-02	0-80సెంట్లలో దానిమ్మమొక్కలు, ఒక నలుచదరపు బావి.
89	స.నంజ	పట్టాదారు మరియు అనుభవదార్లు డేగా వెంకటసుబ్బారెడ్డి పీదెర్ల చిన్నయ్య	0-67	0-50సెంట్లలో దానిమ్మమొక్కలు
		మొత్తం	18-13	

[సం.] కె. పాండురంగారావు,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి

ప్రభుత్వ మె.మో. నెం. 17403/ TGP 11 [2] 90, తేది 20-6-90మ రద్దు పరచడమైనది.

T.S.R.O.No: 9-250/NLR/Advt-I/C1/90/dt. 29-12-1990
Ref: Lr.No. B3/6776/90, dt. 24-12-90 of the Spl. Collector, TGP, Nellore.

నవలానయాగరా

చిల్లాసుబ్రహ్మణ్యం

ఇచ్చిన అరుణారుణ అక్షరరూపం

న్యాయానికీ-అన్యాయానికీ మధ్య ఓ వరుణుడు గీసిన సింధూర రేఖ!!

సైకో సీరియల్ 16

(గతసంచిక తరువాయి)

అంతా చీకటి- తన చేతికి తగలకుండా రివాల్వర్‌ను షూట్ చేసిన ఆ వ్యక్తివలో మాస్టర్ మూటరై ఉండాలి-

అవ్రతిభురాలై- అటుగా చూసిందామె-

కారులైట్స్ అలాగే ఉంచి కారులోంచి పదిహేను మంది వ్యక్తులు దిగి- వారివేపు వస్తున్నారు-

అందరి చేతుల్లో ఆయుధాలున్నాయి.

"వెల్ మిస్ సింధూరీ- కొత్తగా సర్వీసులోకి వచ్చావు గనుక- ఆవేశంతో మమ్మల్ని ఫాలో అయ్యావు గానీ- మా పథకాన్ని అర్థం చేసుకోలేక పోయావు- ఐయామ్ సారీ- ఇప్పుడు మీరంతా నా బందీలు-"

పొట్టిగా- లావుగా తెల్లగా- తెల్లనిఫ్యాంటు- తెల్లషర్ట్ వేసుకుని తన దగ్గరకొచ్చి అంటున్న అతన్నిచూసి-

సింధూరి ఉలిక్కిపడింది.

అతను- టోనీ-

నొటోరియస్ క్రిమినల్- గోపాల్‌వర్మ మనిషి!

"బాస్టర్" అతన్ని గుర్తుపట్టిన సింధూరి ఆవేశంతో వణికిపోతూ అవ్రయత్నంగా అంది-

వకాలున వచ్చాడు టోనీ-

"చెప్పాను వీకు ఆవేశమే తప్ప ఆలోచనలేదని- నా బందీగా ఉండి నన్ను బాస్టర్డ్ అన్నందుకు- ఈ క్షణంలో నీ శరీరాన్ని బుల్లెట్స్‌తో ఇల్లెడ చేయగల్ను- కానీ- అలా చేయను- ఎందుకోతెలుసా? నాకు ఆడవాళ్ళంటే విపరీతమైన గౌరవం అభిమానం!" అన్నాడు.

"షటప్- యురాకెన్ ఇడియట్-" ఆగ్రహంతో అరిచింది సింధూరి.

వికృతంగా నవ్వాడు టోనీ-

"నీవు నన్ను తిట్టిన ప్రతి తిట్టూ- నాలో మగాణ్ణి రెచ్చగొడుతుందన్న విజం నీకు తెలీదు సింధూరీ- ఇప్పుడు నీ సిబ్బందిముందు- ఇక్కడే నిన్ను అనుభవిస్తాను- ఏం చేస్తావ్?" నెమ్మదిగా ఆమెవేపు వస్తూ అన్నాడతను.

ఒక్కక్షణం భయంతో ఆమె శరీరం జలదరించింది.

మరుక్షణం రోషంగా అతన్ని చూస్తూ-

"నీ అనుచరుల ముందు నిన్నిక్కడే బందించి నా కారుకు కట్టి- కుక్కకన్నా హీనంగా స్టేషన్‌కు ఈడ్చుకుపోతాను- అండర్‌స్టాండ్?" అంది.

"అలాగా--- చీరెలూ- జీన్స్‌ప్యాంట్స్- మేక్సీలూ- మిడ్డీస్‌ఫ్రాక్స్ అన్నీ రుచి చూశానుగానీ- ఇలా యూనిఫాంలో ఉన్న ఓ ఐపియస్ అమ్మణ్ణి రుచి చూడలేదు- పైగా- నాతో ఛాలెంజ్ చేసే నీలాంటి ఆడపిల్లను అనుభవించటంలో గొప్పథ్రిల్ ఉంటుంది అంతే

బలి నా నమ్మకం. [illegible] ఎప్పుడూ అమె [illegible] ఇదుమీద దయువేశాను [illegible]-

మాటలు గుర్తొచ్చాయా మీకు-

యస్- హార్డ్ రైడింగ్‌లో అాయి గోల్డ్‌మెడలిస్టే!!

టోనీ- గుర్రంకన్నా ఎంతో తక్కువ శక్తి స్నవాడు-

అమె క్షణం కళ్ళు మూసుకుంది-

అతని చేతులు ఆమె వడుమును చుట్టుకుని- తనవేపు హత్తుకునే ప్రయత్నంలో ఉన్నాయి.

ఆమెలో ప్రతిఘటన లేకపోవటంతో-

ఆ క్షణం అతను జాగ్రత్త వడలేక పోయాడు- సరిగ్గా అప్పుడే- సర్వశక్తుల్నీ తన కుడి చేతిలోకి కేంద్రీకరించి- సళ్ళుబిగించి ఊపించని వేగంతో- మెరుపులా- అతని మెడమీద కొట్టింది-

అంతే-

నిశబ్దంగా నేల కొరిగాడు టోనీ-

అతని అనుచరుల్తోపాటు- సి.ఐ. మొదలై వారంతా ఓ అద్భుతాన్ని చూస్తున్నట్టు ఉండిపోయారు గానీ-

ఆ క్షణాల్ని సద్వినియోగ పర్చుకోలేని తన సిబ్బందిని నిప్పులు కురిపిస్తూ చూస్తూ అంది సింధూరి.

"యు రాస్కెల్స్- ఎటాక్ దెమ్ ఐసే-"

కానీ అప్పటికే ఆలస్యం అయింది-

ఓ మెషిన్‌గన్ కురిపించిన బుల్లెట్స్‌కు ఓ కానిస్టేబుల్ విలవిల్లాడుతూ నేల కొరిగాడు-

ఏదిహేనుమంది వేగంగా వారివేపు రాసాగారు-

భయంతో వణికిపోతూ నిలబడ్డారు. సి.ఐ, యస్సై- కానిస్టేబుల్స్-

సింధూరి మెదడు కంప్యూటర్లా పని చేస్తోంది-

పరిస్థితి తన చేయి దాటిపోయింది- ఇంకో పదినిముషాల్లో టోనీకి స్పృహ వస్తుంది- ఈలోగా వారిని ట్రాన్స్‌చేసి బందించాలి-

ఎలా?

ఎలా?

వారు ఆమెకు కేవలం పదిహేను అడుగుల దూరంలో ఉన్నారు-

ఉత్కంఠతతో ఆలోచిస్తోందామె-

ఐదడుగుల దూరం తగ్గి-

పదడుగుల దగ్గరకొచ్చి-

తొమ్మిది-

ఎనిమిదీ-

ఏడు-

సరిగ్గా అప్పుడు

చెవులు చిల్లులు పడేలా

బ్రహ్మాండమైన విస్ఫోటం!!

మరుక్షణం అంతా గాఢాంధకారం!!

ఏం జరిగిందో ఏమీ అర్థం కాని ఆ క్షణంలో-

"క్విక్- మీరు మీకార్లో కూర్చోండి- టోనీని నేను తీసుకొస్తాను-" అన్న మాటలు వినిపించి- తలతిప్పి చూసింది సింధూరి-

చీకట్లో ఆ వ్యక్తి ఎవరో ఆమె గుర్తు పట్టలేదు.

"మిమ్మల్నే- వారియస్...." కర్కశంగా పెచ్చరించాడతను-

మరుక్షణం- ఆమె తన సిబ్బందితో రోడ్ మీద కొచ్చింది-

రెండు క్షణాలవంతటుం-

టోనీని భుజంమీద లేసుకుని- వస్తున్నాడా వ్యక్తి- సింధూరి ఆశ్చర్యంతో చూస్తోందతన్ని- సి.ఐ. ఎస్సై కానిస్టేబుల్స్‌కి అతను తమపాలిట దేవుడిలా అనిపించాడు.

అతను సింధూరి కారువెనుక టోనీని వదేసి- డిక్కీలోని ప్లాస్టిక్‌వైర్‌తో అతని చేతులు కట్టి- మరో కొసను కారువెనుక గట్టిగా కట్టి-

"ఇక వెళ్ళండి మేడమ్- గుడ్‌నైట్" అన్నాడు.

(ఇంకావుంది)

ఈ సీరియల్‌ను సమర్పిస్తున్నవారు అమృతాంజన్ లిమిటెడ్ Sponsered By AMRUTANJAN LTD

షడ్భాషా కవి సమ్మేళనం

పార్వతీపురం, జనవరి 6. (నవవార్త): అక్షరజ్ఞానంతోనే విజ్ఞానం వెలుగొంది, సమాజ వికాసానికి దోహదపడాలని విజ్ఞానం అనేది సమాజ వినాశనంకోసం కాదని, పార్వతీపురం మున్సిపల్ కమీషనర్ శ్రీ యం.యం. షరీఫ్ అన్నారు.

విజయనగరం జిల్లా వయోజన విద్యాశాఖ మరియు పార్వతీపురం సాహితీలహరి, సంస్కరణ సమాఖ్య సంయుక్తంగా నిర్వహించిన "షడ్భాషా కవి సమ్మేళనం"లో ముఖ్య అతిథిగా కమీషనరు పాల్గొన్నారు. వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ కూర్మేశ్వరరావు జ్యోతిని వెలిగించారు. ప్రాజెక్టు ఆఫీసరు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. ఆనందరావు సభకు అధ్యక్షత వహించారు. రిటైర్డు ఉపాధ్యాయుడు శ్రీ కె.యస్. ప్రకాశరావు ప్రయోక్తగాను, శ్రీ వేమకోటి వరహా రిశాస్త్రి పరివయుకర్తగాను పాల్గొన్నారు. హిందీ విజేతలకు పారనంబంధాల అధికారి శ్రీ పి. రంగారావు యోగ్యతా పత్రాలు అందించారు. శ్రీయుతులు డి. రామచంద్రరావు, నేరెళ్ల వారాయణమూర్తి (సంస్కృతం) సముద్రాల సత్యనారాయణ (తెలుగు) బోటు గురువాధం (హిందీ) సండాగారు (ఒరియా) కె. సోమేశ్వరరావు (ఆంగ్లం) మున్సిపల్ కమీషనరు శ్రీ యం. యం. షరీఫ్ (ఉర్దు) కవులుగా సభ నిర్వహించారు. ఇరవై మంది కవితలు వినిపించారు. ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ఆర్. రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

"ఎన్.ఎమ్.ఆర్.లను పర్మినెంటుచేయండి"

పామునూరు జంక్షన్, జనవరి 6: (నవవార్త): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిపార్ట్‌మెంటులలో ఎన్.ఎమ్.ఆర్.లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంటు చెయ్యాలని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పనుకబడిన తరగతుల సంఘం కన్వీనర్ శ్రీ కుందేటి వీరరామయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

వివిధ ప్రభుత్వ సర్వీసులలో ఎన్.ఎమ్.ఆర్ లు నానా ఇబ్బందులు పడుతూ హాలీ చాంచి నేతనంతో రోజులు గడుపుతున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి బదుకోవాలని శ్రీ కుందేటి విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లాకు చెందిన మరో ముగ్గురికి రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని పార్టీ అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేశారు.

పార్టీని నమ్ముకుని పేర్వేరు పదవ్యాలలో పార్టీకి అండగా నిలచిన వెనుకబడిన తరగతుల వారికి కార్పొరేషన్‌లు, కో-ఆపరేటివ్, ఫ్యాక్టరీలు వంటి వాటిలో ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, సభ్యులుగా నియమించాలని శ్రీ కుందేటి కోరారు.

మంత్రులు తమ తమ ప్రాంతాలకు పర్యటనకు వచ్చినప్పుడు ఆ విషయాలగురించి ముందుగా ఆయాప్రాంతాల పార్టీ కమిటీ నాయకులకు వర్తమానం పంపించాలని ఆయన సూచించారు. ఇలా చేయకపోతే పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు.

లక్ష రూపాయల గంజాయి స్వాధీనం

బొబ్బిలి, జనవరి 6: : విజయనగరం జిల్లాలోని కోమటిపల్లి రైల్వేస్టేషన్ వద్ద అక్రమ రవాణాకు సిద్ధపరచిన సుమారు "లక్ష రూపాయల విలువైన గంజాయిని" పోలీసులు ఆకస్మిక దాడి జరిపి స్వాధీనపరుచుకున్నారు.

విశాఖపట్టణం నుండి రాయపూరు వెళ్లే రైలులో రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్న గంజాయి బస్తాలను (సుమారు 45 కిలోలు) విజయనగరం జిల్లా స్కాడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.ఎస్. పాత్రో, గజపతినగరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. నాగరాజు, మెంటాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.వి. రమణలు, కానిస్టేబుల్స్ ఎమ్ ఎస్.ఎమ్. రాజు, కె. శంకర్రావు, బి.ఎస్. రెడ్డి, సి.వి. ఎస్. రామారావులు కలిసి తీవ్ర గాలింపు జరిపి అక్రమ గంజాయిని పట్టుకున్నారు.

గంజాయిని మూటలలో కట్టి ప్యాసింజరు రైలులో తీసుకువెళ్లటానికి సిద్ధంగా ఉన్న 'రామలాల్ అగర్వాల్' అప్పర్‌నాయక్, రాజ్‌కుమార్‌లను పోలీసులు ఎట్టుకున్నారు

వీరు గంజాయి అక్రమ రవాణాలో సుప్రసిద్ధులని తెలిసింది. ఈ గంజాయి గిరిజన ప్రాంతాలైన అరకు మండలాల్లోని కొన్ని ప్రాంతాలలో గిరిజనులు పండిస్తున్నారని, తాయి కాలినడకన అచ్చటికి చేరుకొని గంజాయిని సంపాదించి, మరల కాలినడకతోనే ఇచ్చటికి చేరుకున్నామని నిందితులు తెలిపారు. గతంలో చాలా సార్లు ఈ విధంగా అక్రమరవాణా చేసినట్లు చెప్తూ, ఇంకా రెండు, మూడు గ్రూపులవాళ్ళు అచ్చట ఉన్నారని వాళ్లు కూడా త్వరలో తిరుగుముఖం పట్టారని భారీగా గంజాయిని తెస్తారని నిందితులు తెలిపారు.

నిందితులను మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు తరలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. ఇలాంటి అక్రమ రవాణాలు ఇక ముందు జరగకుండా గట్టి నిఘా, బందోబస్తు యేర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.(ద)

పాఠశాలల మరమ్మత్తుకు రు. లక్షా ముప్పైవేలు

దుగ్గిరాల, జనవరి 6 (నవవార్త) : దుగ్గిరాల మండల ప్రజాపరిషత్ సాధారణ నిధులనుండి రు. 2 లక్షల 30 వేల రూపాయలతో 90-91 సంవత్సరానికి తుఫాన్‌వల్ల దెబ్బతిన్న పాఠశాలల మరమ్మత్తులకు రు. 1 లక్షా 30 వేలు, రోడ్ల నిర్మాణానికి, పంపులు వేయటానికి రు. 1 లక్ష ఖర్చుచేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే ఏర్పాటుపైగా పనులు పూర్తిఅయినాయని ఆయన చెప్పారు.

రాజమండ్రిలో బ్రహ్మశ్రీ విశ్వనాథ జగన్నాథ మహాపాత్రని పురపాలక సంఘం ఇన్‌చార్జి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చల్లా అప్పారావు పౌర సన్మానం చేస్తున్న దృశ్యం.

రోజ్ నిధులతో అయిదుపనులుపూర్తి

పాడేరు, జనవరి 6: (నవవార్త): పాడేరు మండలం మోదాపల్లి గ్రామ పంచాయితీకి గత సంవత్సరం జూలై నెలలో మంజూరు అయిన 32 వేల రూపాయల రోక్ గార్ నిధులతో అయిదు పనులను చేపట్టి పూర్తిచేసినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ రామ్‌గదర్ హరిప్రసాద్ జన్ని ఇటీవల తెలిపారు

కాగా మోదాపల్లినుంచి గుర్రగరువు వరకు గుర్రగరువు గ్రామప్రజలు శ్రమదానంతో 20 అడుగుల వెడల్పుగల కిలోమీటరు మట్టిరోడ్డును వేసినట్లు ఆయన తెలిపారు.

పాడేరు మండల అభివృద్ధి అధికారిని సంప్రదించి మట్టిరోడ్డును పక్కా రోడ్డుగా చేయుటకు తగినన్ని నిధులను మంజూరు చేయాలని కోరగా ఈ విషయాన్ని ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయుటకు కృషి చేయగలనని హామీ ఇచ్చినట్లు శ్రీ హరిప్రసాద్ జన్ని చెప్పారు.

గుంటూరు ఆర్ అగ్రహారంలోని నృసింహస్వామి గర్భాలయ నిర్మాణానికి అప్పట్లో శంకుస్థాపన చేసిన దృశ్యం.

చురుకుగా సాగుతున్న నృసింహస్వామిగర్భాలయనిర్మాణం

గుంటూరు జనవరి 6: నవవార్త) : స్థానిక రామచంద్రాపురం అగ్రహారంలో 600 సంవత్సరాల చరిత్రగల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో గర్భాలయ పునర్నిర్మాణం, జీర్ణోద్ధరణ కార్యక్రమం బాలారిష్టాలు దాటుకొని చురుకుగా కొనసాగుతున్నది. త్వరలో పూర్తి అయ్యే అవకాశాలు కనపడుతున్నాయి. నిధుల కొరత దీనికితోడు కొందరు వ్యక్తులు కల్పించిన అడ్డంకులువల్ల నిర్మాణంలో కొంత ఆలస్యం జరిగింది.

దేవస్థానం రోడ్డు మట్టిని కంటెలోతుగా నుండటంతో వర్షపునీరు బాగా ప్రవేశించి గర్భగుడి ఒకవైపుకి ఒరిగింది. ఈ విషయంపై ఎం.ఎల్.ఎ. శ్రీ మహ్మద్ జానీ ఇదివరలో అసెంబ్లీలో పెద్ద చర్చ లేవనెత్తారు. నాటి దేవాలయ మంత్రి శ్రీ యతి రాజారావు వెంటనే స్పందించి ఎస్టిమేట్స్ వేయించారు. 54 వేలు మంజూరు చేయించారు. ఆలయ నిర్మాణం నిమిత్తం స్వామివారిని ప్రక్కనున్న బాలాలయానికి మార్చి పాత గర్భాలయాన్ని పూర్తిగా కూల్చివేశారు.

నూతన గర్భాలయ నిర్మాణంకై 1989 ఫిబ్రవరి 15న జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ. శ్రీ మహమ్మద్ జాని, శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు, వంశపారంపర్య ధర్మకర్తలు శ్రీ కె. రంగాచార్యులు, శ్రీ కె. శ్రీరంగనాథ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ బోసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సేవత్యంలో కొందరు వ్యక్తులు శంకుస్థాపన జరుగకుండా ఉండేందుకు కోర్టు కెళ్లి ఇంజక్షన్ ఆర్డర్స్ తెచ్చుకోవేందుకు తీవ్రంగా ప్రయత్నించికూడా విఫలమైనారు. ఎం.ఎల్.ఎ శ్రీ జానీ ఒక ముస్లిం అయి ఉండి గూడ దేవాలయం గూర్చి అసెంబ్లీలో చర్చ లేవనెత్తి నిధులు మంజూరు చేయించగా కొందరు హిందువులే ఆటంకాలు కల్పించడంపై ఆలయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మాజీ ట్రస్టీ శ్రీ దాసరి పానకాలరాయుడు, శ్రీ పాదాల మస్తాన్‌రావు తీవ్రంగా విమర్శించారు. దేవాదాయ శాఖ కేటాయించిన నిధులు చాలకపోవటంతో మంత్రి శ్రీ జాని కృషివై కామన్ గుడ్ ఫండ్ నుండి అదనపు నిధులు మంజూరయ్యాయి.

ఆలయ చరిత్ర

600 సంవత్సరాల క్రిందట ప్రతిష్ట జరిగిన ఈ ఆలయానికి ప్రస్తుతం నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. శ్రీ వంగిపురం వెంకటాచార్యులు అనే భక్తునికి శ్రీ స్వామివారు స్వప్నంలో సాక్షాత్కరించి తమ కొండపీటి కొండలలో ఒక వాల్మీకములోను న్నానని చెప్పగా వెంటనే లక్ష్మీనృశింహస్వామిని, రాతి స్తంభాలను, కట్టడాలను జిల్లా నుండి తరలించి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ కట్టడాలు ఇంకా 500 సంవత్సరాల వరకు చలనం లేకుండావని అంటున్నారు.

ఈ ఆలయంలో శ్రీ రాజ్య లక్ష్మీదేవి ఆలయం, పన్నిద్దరాళ్వారుల ఆలయం, గరుడ, ఆంజనేయస్వామిల ఆలయం, ముఖ మండపం, కళ్యాణమండపం ఉన్నాయి.

ఉద్యమకవితాచక్రవర్తి కుందుర్తి

ఆధునికతతో అభ్యుదయ భావాలతో కవిత్వం కొత్త పుంతలు తొక్కుతున్న కాలం ఇది. కవిత్వ పరిణామ గతిని త్వరితం చేయడంలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, ప్రజా జీవిత సమస్యలపట్ల ఎరిపూర్ణమైన అవగాహనతో స్పందిస్తూ, శ్రమిస్తూ, చివర నవరసా కలాన్ని వీడివిపెట్టని నిరంతర ప్రగతి శీల కవితా సాధకుడు కీ.శే. కుందుర్తి ఆంజనేయులుగారు. కవిత్వాన్ని కొన్ని నిర్దిష్టమైన కట్టుబాట్ల నుంచి విముక్తి చేసి, వచన కవితా ప్రక్రియను ఉద్యమ నడ్డుతంగా చేపట్టిన మాన్యుడు కుందుర్తి.

పూర్వ కవితా సంప్రదాయాలను క్షుణ్ణంగా తెలిసిన తరువాత ఆధునిక కవితారీతుల వైపు మొగ్గిన కవులే వచన కవిత్వం రవవత్తరంగా చెప్పగలరు అనే వాదనను నారాయణబాబు, శ్రీశ్రీ, ఆరుద్ర, కుందుర్తి, తిలక్, దాశరథి, నాకాయణరెడ్డి ఉదాహరణలు.

విశ్వనాథ వారి శిష్యుడైన కుందుర్తి 16-12-1922లో జన్మించినారు. కొంతకాలం విశ్వనాథవారి ఫక్కీలో రచనలు చేసినా, క్రమక్రమంగా ఆయన ప్రభావం నుంచి తప్పుకున్నారు. సంప్రదాయ ధోరణుల నుంచి విడివడి వచన కవితా మార్గాన్ని స్వీకరించడమేకాక ఆ ఉద్యమ రథసారథి అనిపించుకున్నారు. అంతేకాక అభ్యుదయ కవితా ఉద్యమంలో వచన కవితా ఉద్యమాన్ని కూడా తోడించి ఆధునికం చేశారు. తెలుగు కవిత్వంలో ఆధునిక యుగ ధర్మాన్ని ప్రతిబింబింప చేస్తూ సామాన్యుని సమస్యలకి ప్రాధాన్యత నిచ్చిన అభ్యుదయ కవి కుందుర్తి. సాహితీ జగత్తులో తన దంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ఆదర్శ కవి, ఆలోచనా శీలి. ఎందరో యువకులను కలాలను నడకలు నేర్పి, కవిత్వ పరిణామ దశలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించిన అభ్యుదయ పురోగామి.

వచన కవిత్వం ఎలా ఉండాలనే విషయంలో కుందుర్తి చాలా తీవ్రవాది. వచన కవిత్వపు శైలి పూర్వకావ్యభాషా సంప్రదాయానికి ఏమాత్రం చేరువ అయినా ఆయన సహించరు. వచన కవిత్వంలో అసాధ్యమైన అన్ని విధాలుగాను ఎక్స్పరిమెంటు చెయ్యాలని ఆయన అభిప్రాయం.

"కవి కవితను వ్రాయడం ద్వారా సమాజానికి ప్రయోజనం చేకూర్చాలి. సామాన్యుడి స్థాయికి వచ్చి కవిపెదవి విప్పాలి. నా టార్గెట్ సామాన్యుడు. సామాజిక ప్రయోజనం నా లక్ష్యం" అంటూ ఒక సందర్భంలో తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు కుందుర్తి. ప్రయోగాత్మకంగా, నూతన విధానంలో కవిత్వం చెప్పటమంటే ఆయనకు అమితమైన ఇష్టం.

గిడుగు, గురజాడలు వేసిన బాటను తప్పకుండా సమకాలీన ప్రజల ఆశయాలకు చేరువగా నున్న శైలిని స్వీకరించాలని కుందుర్తి అభిప్రాయం. లక్ష్య సిద్ధి కోసం లక్ష్య సిద్ధితో కావ్య నిర్మాణం చేసి పాఠకుల్ని రంజింపచేస్తూనే, సమాజ వ్యధూపాన్ని మార్చే ప్రయత్నం చేయాలన్నది ఆయన ఆకాంక్ష. పాత కొత్తల మేలుకలయికగా సంధియుగంలో అవతరించిన కుందుర్తి వంటి కవులకున్న దీక్ష, పట్టుదల తరువాత వచ్చిన యువకులుకి లేదు. వారు వచన కవిత్వం పేరిట అయోమయంగా, అస్పష్టంగా, భాషాసౌందర్యంతో, వస్తు వైవిధ్యం కొంచమైనా లేకుండా కృతకంగా, వికృతంగా వ్రాస్తున్నారని ఆవేదన చెందారు కుందుర్తి.

కుందుర్తి సాహిత్య అభిప్రాయాలన్నీ ప్రధానంగా వచన కవితపైనే కేంద్రీకృతమై ఉంటాయి. ఆయన కవిత్వాన్ని జీవితాన్ని వేరుగా చూడలేదు. సంప్రదాయానికి ఎదురు తిరిగి నవ్య సృష్టికి పూనుకోవడంలోనే సంఘానికి, సాహిత్యానికి లబాళ ప్రయోజనం ఉందని ఆయన నమ్మకం. సామాజిక స్పృహను విడిచి కవితా స్పృహ లేదని అంటారాయన. ఆయన కవిత్వం అలంకారాడంబర రహితంగా ఉన్నట్లుగానే ఆయన వచనం సదాడంబర రహితంగా ఉంటుంది. సూటిగా, అలోచింపచేట్టుగా, సరళంగా చెప్పటం ఆయన మార్గం. వచన కవిత్వానికి ప్రత్యేకంగా ఒక తత్వం అంటూలేదు అంటూనే వచన కవితకు సంబంధించిన కొన్ని విధి నిషేధాలను కుందుర్తి పేర్కొన్నారు. సమకాలీన జీవిత చిత్రణ, నిరాడంబరశైలి, ప్రగతి శీల దృక్పథం, భవిష్యత్తును దర్శించగల ప్రతిభ, ప్రజలకు దారి చూపగల నేర్పు వ్యవహార భాషా ప్రయోగం కవిత్వంలో ఉండవలసినవి అంటారు.

సాహితీ వేత్తలకు రాజకీయ అవగాహన తప్పనిసరిగా ఉండాలని కుందుర్తి అభిప్రాయం. ఆయన కావాలన్న రాజకీయ అవగాహన ప్రజాస్వామ్యానికి, ప్రజాసామాన్యం మనుగడకు, అంతకంటే ఉన్నతమైన వ్యవస్థకు సంబంధించినది.

భాష విషయంలో కుందుర్తికి ప్రత్యేకమైన పట్టుదల ఉంది. "అభ్యుదయ భావన, సామాజిక స్పృహ అనే వాటితో విడదీయడానికి వీలులేని విధంగా ముడి పడి ఉన్నదే వ్యవహారిక భాషామడికారం" అంటారాయన. ప్రతి మాట, ప్రతి వాక్యం ఎంత అన్వయ్యంగా చేసి చెప్తే అంత గొప్ప కవిత్వంగా చెలామణి అవుతున్న ఈ రోజుల్లో కుందుర్తి భావాలు గమనించవదగినవి.

1944లో వెలువడిన "నయాగరా" కుందుర్తి ఆశయాలకూ, అభిప్రాయాలకూ దర్పణం వంటిది. మిత్రులు బెల్లంకొండ రామదాసు, విల్సూరి సుబ్రహ్మణ్యంతో కలసి ఆ కవితా సంపుటిని వెలువరించారు కుందుర్తి. నయాగరా కుందుర్తి యొక్క మార్క్సిజం దృక్పథానికి ప్రతీక. అభ్యుదయ కవితా యుగంలో అచ్చయిన తొలి కావ్యం "నయాగరా" అని చెప్పవచ్చు. అభ్యుదయ కవిత్వ వికాస దశలో గమనించదగిన మజిలీ 'నయాగరా' కావ్య సంపుటి.

రమణారెడ్డి గారన్నట్లు "శ్రీ శ్రీ కల్పించింది వాతావరణం మట్టుకే కాగా, నయాగరా కల్పించింది ఆ వాతావరణంలోని స్థూలరేఖలు" అన్నది సత్యదూరం కాదు.

అభ్యుదయ కవిత్వం నయాగరా రోజుల నుంచి ఎన్నో మలుపులు తిరిగి మజిలీలు దాటి, ఎంతో దూరం ప్రయాణించింది.

కవితా వస్తువు సామ్య వాద సిద్ధాంతానికి సంబంధించినది కావడం మరో లక్షణం.

కవిత్వానికుండే మౌలిక ధర్మాలను దృష్టిలో పెట్టుకుని గమనిస్తే ఈ కవిత్వంలోని కవితాంశ కనబడుతుంది. కుందుర్తి కవిత్వానికి ప్రతోద్యమాల చైతన్యం ప్రాణం. ఆ చైతన్యానికి స్పందించి వెలువడేదే ఆయన కవిత్వం.

"సాధారణంగా నేనెన్నుకునే కావ్య వస్తువులు చైతన్య వంతమైన ప్రకోద్యమాలకు సంబంధించినట్టివిగా ఉంటాయి. ఏదో ఒక రూపంలోను ఆ నాటి పాలక వ్యవస్థ మీద ప్రజలు చేసిన తిరుగుబాటు నా హృదయంలో చైతన్య స్ఫోరకములై నన్ను ఆపాద మస్తకం కదిలిస్తాయి. ప్రజలలో వుద్వేత్తుగా పొంగిన చైతన్య మహా సముద్రతరంగాలన్నీ నాదు చుట్టాలే" అన్న కుందుర్తి చెప్పిన ఈ మాటలు ఆయన కవితా సమీక్షకు పనికి వచ్చే అంశాలు.

కుందుర్తి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడినా వాటిని మించిన మానవతా వాదాన్ని మన్నించిన వారు.

పీడిత ప్రజ చేసే ఉద్యమం ఆయన కవితకి ఊపిరి.

"ఆధునిక కవిత్వానికి సంబంధించి నేను ప్రతిపాదించి ప్రచారం చేసిన ముఖ్య విషయం కథా కావ్య సిద్ధాంతం. జాగ్రత్తగా పరిశీలిస్తే ఇది ఇప్పటికే చాలా చోట్ల చాలా వరకూ ప్రవేశించినట్లు స్పష్టమవుతుంది. నేను అనేది అందరూ బృహత్వాచ్యాలు వ్రాయాలని కాదు. కానీ, "పూర్ణమ్మకథ", "విదూషకుని ఆత్మహత్య", "బాటసారి", "భిక్షువర్షీయసి" మొదలగు వాటిలోవలె కథాంశమేదైనా ఉంటేనే నాకు బాగుంటుంది అంటూ తన అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెల్లడించారు. ఒక సందర్భంలో.

ప్రబోధం, వర్ణన, కథనం- అనే వాటిలో మూడవ పద్ధతిని అభ్యుదయ సాహిత్యంలో సాధించే ప్రయోగాన్ని కుందుర్తివారు సమర్థించారు. ఎన్నో మార్గదర్శకములైన రచనలకి సృష్టికర్త అయ్యారు.

కుందుర్తి కథనం ఒక విశిష్టమైన కథా సమీక్షణం. కథలోని వస్తువును కవితామయంగా వ్యాఖ్యానిస్తూ కథా సూత్రాన్ని అంతస్స్రోతస్వినిలా ప్రవహింపచేయడం ఆయన రచనా స్వభావం.

"తెలుగు జాతి గుండెమీద కుంపటిలా రజాకార్లు గ్రామాలను మండించారు. దండించారు. పాపం వండించారు. తల్లి ఒడిలోకి తరలిపోతున్న తెలుగు నేల చెక్కమీద దండయాత్ర చేశారు."

ఇలా సాగిన "తెలంగాణా" కావ్యరచనలో ఒక ఇతిహాసాన్ని సమీక్షించే సాహిత్య చరిత్ర కారునిగా దర్శనమిస్తారు కుందుర్తి.

కథ కవితా శైలిలో మనోహరంగా చేయడం కుందుర్తి కావ్యశిల్పం. అందుకే తెలంగాణా కొత్తరకం కథా కావ్యం.

అంతర్లయతో ఆలోచనను రంగరించి చేసిన రచన "తరువాత" కావ్యఖండిక. గతి తార్కిక వాదానికి రూపకల్పన ఈ కవితా ఖండిక. శ్రీశ్రీ దేశ చరిత్రల ప్రభావం దీని మీద బలంగా ఉన్నట్లు కనపడుతుంది.

కవిత్వపు శైలి సామాన్య ప్రజల సంభాషణ స్థాయికి రావాలనే లక్ష్యంతో కలంపట్టిన కవి కుందుర్తి. ఆయన శైలి తెలుగు దనంలోని బలాన్ని వుంజుకున్న పలుకుబడులతో సాగుతుంది.

ఆవేశంతో ఆలోచనలూ, వాస్తవంలో వర్ణనలూ, విప్లవంతో విపేళాన్ని, మార్క్సిజంతో మానవత్వాన్ని మిళితం చేసిన కవి కుందుర్తి ఆంజనేయులుగారు. వారి సాహితీ ఉద్యానవనంలో వికసించిన తొలి కవితా ప్రసూనం "నయాగరా".

"మేఘమాల" అనే మరో కవితా సంపుటిలో "ఈ వల్లని మేఘం" అనే మొదటి పద్యంలో వర్షించని మేఘాన్ని రకరకాల పోలికతో మనకి కనువిందు చేశారు కవి.

'దీనికి కురవడం రాదు, వేదలను కరవడం ఒకటే వచ్చు'నంటారు.

చెప్పుకుంటూపోతే శిక్షు ఖండంలోని కలువు కలువుకీ రసం చిప్పిల్లినట్లు కుందుర్తి ఆంజనేయులు గారి కవిత్వంలోని ప్రతి కవితా ఖండికలోనీ సహజ మాధుర్యం, నూటిదనం పాఠకుల గుండెల్లోకి దూసుకెళ్ళి తిష్ఠవేస్తాయి.

"ఇది నా కవిత్వం-గీత, వినేవాడు నరుడు
చదువూ సంధ్యలు రానిరోడ్డు మీద పామరుడు
తేలు తల్లి ఒడిలో నిరంతరగాఢ నిద్రావరుడు"

అన్న

కుందుర్తి ఆంజనేయులుగారు 25-10-1982 నిరంతరగాఢ నిద్రకి ఒరిగారు.

కుందుర్తి భావాలలో వర్ధమాన కవులు పేర్చుకోవలసిన, గుర్తించవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయి.

శ్రీమతి జి. భవానీకృష్ణమూర్తి

నాకూతి

-డాక్టర్ మిరియాల రామకృష్ణ

అలా కనబడదు గాని జీవితం కూడా ఒక యుద్ధమే!
తెల్లారి లేచింది లగాయతు రాత్రిదాకా
మనతో మనం, ఇతరులతో మనం పరస్పరం
మాటలతో అనుకోకుండా చేస్తున్నది యుద్ధమే!

ఘర్షణ లేకుండా ఒక అడుగైనా ముందుకు పడనప్పుడు
మనం చేస్తున్నది శాంతియాత్ర ఎలాఅవుతుంది?
ఇచ్చేటప్పుడు, తిరిగి పుచ్చుకునేటప్పుడు చేతులైతే
బాగానే కదులుతాయిగానీ మనసుల మాటేమిటి?

ప్రతిప్రశ్నా ఒక ఆయుధం! దానికి ప్రతిగా చెప్పే జవాబు
ప్రశ్న నెంతవరకూ జయించలేక పోతున్నదో
అంతవరకూ యుద్ధం జరుగుతూనే ఉంటుంది!
కాకపోతే ఎవరూ దాచరు! గాయపడుతూంటారు!

రాత్రంతా గాయాలతో వెచ్చనూరుస్తూ నిద్రపట్టి
పట్టక ధైర్యంకోసం ఏవేవో వల్లిస్తూ
మంత్రాలను జ్ఞాపకం చేసుకుంటూ పడకని, సేద తీరాకా
మళ్లీ తయారయ్యేది ఎడతెగని యుద్ధానికే!

నిజానికి జీవితంకోసమే ఈ యుద్ధం! మనకెప్పుడైతే
జీవించే అర్హతలేదని రుజువవుతుందో
అప్పుడే ఆయుధాలు వదిలేస్తాం! అప్పుడే ఓడిపోయా
మంటూ ఒప్పుకుంటాం! మరి అంతవరకూ
తప్పేదేముంది? యుద్ధం యుద్ధం యుద్ధం తప్పదు!

చర్చ

శిరోముండనం

ఆంధ్రపత్రిక, సోమవారం, డిశంబరు 24వ తేది "సాహితి"లో, కవిత్రయంవారి శిరస్సులను గూర్చి విన్నకోట సుబ్బారాయుడుగారి వ్యాసం చూసి, నా అభిప్రాయం తెలుపుతున్నాను-

వైదిక పద్ధతిలో నడచుకునే వారికి, అందునా యతిన యాజినాది కర్మ నిరతులకి 'శిఖాధారణం' అవశ్యంగా ఆచరణీయం- రూపానుగుణ శిరోముండన విధానం ఎవరికి వారే నిర్ణయించుకునేది-

శ్రీనాథుడు కాశీఖండంలో గుణనిధి కథలో యజ్ఞదత్తుణ్ణి-

క్షితి తలంబున యోగదీక్షితులలోన
గీర్తినీయుట్టి యోగదీక్షితుడు లేడు..

అని జాతరిచేత పలికిస్తాడు-

గుణనిధి ప్రవర్తన తెలిసికొని "లజ్జాక్రోదంబులు మనంబున ముప్పిరిగొన యజ్ఞదత్తుండర్ధముండితంబైన మూర్ధంబున నీర్కాలి ధోవతి నలిముంటి బట్టుకొని" యింటికి వెడతాడు-

ఇక్కడ "అర్ధముండిత మూర్ధంబు" ఆనాటి వైదికాచారమై వుండవచ్చు-

యతీశ్వరుల విషయంలో సంపూర్ణశిరోముండనం రామానుజ మతస్థులకు లేదు-

"సిగవల్ల గోత్రం" అనే వ్యవహారంలో శిఖాప్రయోజనం కనబడుతోంది కదా!-

శిఖా రహిత ముండనం ముస్లిం మతస్థులలో వుండడంవల్ల తద్భిన్నంగా కనబడడంకోసం శిఖాధారణం లౌకిక ప్రయోజనం కూడా కావచ్చు. ముండనం కూడా మండనమే కదా!-

- సౌదర్శని,
నూజివీడు.

లేఖ

నెత్తురు పలావు

సాహితి డిసెం 17 చాలా 'రుచి'కరంగా వుంది. ఆ నెత్తురు పలావులో ఒక్కో వాక్యం చదువుతుంటే ఆ గుండెకోత అంతా యింతాకాదు. అది పర్యవసాతీతం.

అందుకే వాయకులు, మతాలూ, కులాల కత్తులతో కసాయి మనుషులే అమాయకుల కుత్తుకలను కత్తిరించి ఆ కనేబరాలను నెత్తురు పలావుగా మార్చారు! వీళ్ళకి గుణపాఠం చెప్పగల చేవమనకున్నదా!

- రేనాల్డు,
వాకాడు.

సమీక్ష

కలలమధ్యఖాళీజాగా

అప్పర్ కవిత

ఒక అనివార్యమయిన జీవన భారాన్ని తన భుజస్కంధాలమీద మోసి, మోసి, అలసిపోయిన మనిషి నిస్తబ్దంగా, నిస్సత్తువగా తనలోకి తాను ముడుచుకుని అంతర్ముఖుడయిన చిత్రంతో మొదలయిన అప్పర్ కొత్త కవితా సంపుటి, నెత్తుటి మరకల నేపథ్యంలో "I came here not to give peace, but to give war" అన్న వాక్యంతో ముగిసింది.

ఈ తొంభై పేజీల కవితా సంపుటి నిండా వున్నది అనలు, సివరైన, జీవితమే. అది అలంకారాల చమ్కీ పూతలు, లేసట్టేది. అప్పర్ కవిత్వానికి జనం, జీవం జీవితమే కనుక, అది జీవితం ప్రదర్శించే అనేకానేక పరాజ్మఖ కోణాలని ప్రతిభావంతంగా విశ్లేషించగలిగింది.

విస్తరిస్తు అలోచనల మీదా, నడును తేలుతున్న ప్రశ్నలమీదా, సంబంధాల వేళ్లలో మూలం వెతుక్కుంటున్న సందేహాల మీద కద్దూను విధించే అవ్యవస్థలో చీకటి పడిన మనో భూమ్మీద ఒక సూర్యనేత్రం విచ్చుకోవాలి అనే ఆశలతో, ఆకాంక్షలతో అప్పర్ కవిత్వం చెపుతున్నారు, ఈ ఆశలను పావల్యం చేసే క్రమంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థల పతన పరాకాష్ఠని విశ్లేషిస్తూ!

ఈ కవితా సంపుటి చదువుతున్నంతసేపూ మనల్ని ఒక విషాద మేఘం ఆకర్షించుకుని, గుండె గొంతుకలో కొట్టాడుతుంటే అందులో వింతేమీ వుండదు. తనకు తానే పరాయివాడు అవుతున్న మనిషి ముఖచిత్రంఇది కనుక. లోలోపల చెదిరిపోయిన ఎన్నో మానవ ప్రతిబింబాల చిట్టచివ్వరి ఆక్రోశం ఇది కనుక.

అందుకే ఎవరికీ, ఎవరూ పూచీకాదు, ఎవరికీ ఎవరూ సాక్ష్యమూ కాదు. మన దుఃఖంలోంచి అవతలి దుఃఖంలోకి అడుగుపెట్టడానికి అన్ని అభ్యంతరంలే, అవాంతరాలే.. అంటాడు అప్పర్.

అప్పర్ మొదటి కవితా సంపుటి (సీతారాం,ప్రసేనకంలో కలిపి) 1986లో వచ్చింది. ఇప్పుడీ 1990లో రెండో కవితా సంపుటి. రెండింటికీ మధ్య వాలుగేళ్ల వ్యవధి "రక్త స్పర్శ" పుస్తకంలోని "సైగల్"నో, "అంతిమ స్పర్శ"నో తలుచుకుని ఇప్పుడే "ఇవాళ"మ అప్యాయంగా పొత్తుకోబోతే... మనకు బోరెడంత నిరాశ కలుగుతుంది. పట్టుకుచ్చులలాంటి పదాల మధ్యలోంచి అప్పర్ చాలా ఇవతలకి వచ్చేశాడు. ఎండిపోతున్న పూల పరిమళాల మధ్య, నవ్వుల మీద కప్పుతున్న సిమెంట్ పొరల మధ్య తెగిపోతూ అతనూ, తన కవిత్వమూ కప్పిస్తాయి మనకు. కవిత్వంవల్ల, కవిత్వ స్పర్శ వల్ల అప్పర్‌కున్న అవగాహన మారిందనడానికి ఈ రెండు పుస్తకాల మధ్య నున్న అంతరం చాలు.

భ్రూణహత్యల భూమ్మీద, నగం తెరచిన స్వప్నంలోంచి, హింసోన్మత్తుల మధ్య, ఇదే నా జాతీయ గీతం, విశ్వాసం గాయపడ్డప్పుడు లాంటి కవితలన్నీ ఒక కేటగిరీలోకి వస్తే చిన్నప్పటి సంగీతం- 1, 2 నోడ వెనుక నువ్వు, పాత పూళ్ళు, ఒక కేటగిరీలోకి వస్తాయి. వైయక్తిక అనుభూతులను సమాజగతం చేసిన ఈ చివరి కవితలకు, సామాజిక దురన్యాయాలకు వైయక్తికంగా స్పందించిన వైకవితలకూ మధ్య అప్పర్ కవిత్వం ఇమిడి వుంది.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. అప్పర్ వ్రాసిన "ఆమె మరణం" ఒక్కటే ఒక ఎత్తు. ఆమె ఒక గృహిణి. ఆమె ఒక తల్లి. ఆమె ఒక చెల్లి.. ఆమె ఎవరైతే ఏం? మార్యుడి కన్నా ముందు భూమ్మీద ఆమె అడుగుమోపుతుంది. మనక చీకట్లో ముడుచుకున్న ప్రపంచాన్ని నుతిమెత్తని పేళ్లతో తట్టి లేపుతుంది. మన గడియారాల మీంచి తెగిపోతున్న క్షణక్షణాలుగా... ఒక జీవిత కాలంలా ఆమె విస్తరిస్తుందట. రోజూ వెయ్యి మరణాలని చూసే ఆమె ఆఖరిసారిగా మరణిస్తే సూర్యుడు ఆమెకోసం ఆఖరి కిరణాలశయ్య పరుస్తాడట. హేమంత శిశిర పత్రదేహాన్ని భూమ్మీద విడిచి ఆమె తనదైన నవ వసంతంలోకి అప్పుడు ప్రవేశిస్తుందట.

ఒక భారత స్త్రీ జీవితం యావత్తూ ఈ కవితలో ఇమిడి వుంది. పురుషాధిక్యతా వ్యవస్థలో

అప్పర్: కవిత్వం.
వెల: రు. 5/-లు
ప్రచురణ: రవళి ప్రచురణలు, ఖమ్మం
ప్రతులకు:కౌముది
6-3-71, వైరారోడ్, ఖమ్మం-507002

నిశ్శబ్దంగా జరిగిపోతున్న ఎక్స్‌ప్లాయిటేషన్ సమస్తం ఇందులో ఇమిడి వుంది. అంతకంటే గొప్పగా దగా చేసే మాతృత్వపు మమకారం దాగి వుంది.

ఆవిడ కళ్లతో, ఆవిడ పెదాలతో, ఆవిడకాళ్లతో ప్రపంచాన్ని స్పర్శించిన మనిషి గర్భగుడిలోంచి, ఉయ్యాల ఒడిలోంచి, ఇంట్లోంచి ఎటెటో కదిలిపోతే... భూగోళం మూల మూలలూ తడిమి, గుండె గొంతుకలో చిక్కుపడి బావురుమనేదట. నవ యవ్వన ధనస్సును విడిచి మనిషి కోసం పడమటి సంధ్యలోకి గురితప్పిన 'బాణం' అయితే ఆమెకు మిగిలేది అహంకారం కమ్ముకున్న రెండు కళ్లట. అందుకే కాలానికీ, జీవితానికీ ఆమె తలుపులు మూసివేసిందట. అప్పర్‌కి ఇది మాగ్నమ్ ఓపస్‌పోయెమ్.

హింసా సంస్కృతికి అహాతైన సంగీతా పాటిల్ కోసం వ్రాసిన "గాంధీగారి రెండో చెంప", నప్పర్ పాష్మీమీద ఎలిజీ 'అద్దంలో నెత్తుటి మరక' చిత్రదీపాల కవి డాక్టర్ గోపికి సమర్పించిన ఒకగాయం, ఒక స్వప్నం, ఒక పుష్పం. ఈ కవితా సంపుటిలో ఎన్నదగిన కవితలు. ఇవన్నీ కలల మధ్య ఖాళీ జాగాల్లాంటివి.

జీవన పరాజ్మఖ కోణాలన్నింటిని బహుముఖంగా విశ్లేషించిన ఈ కవితా సంపుటి జీవన వైఫల్యాల్లోంచి, అసహనం, అసంతృప్తి, నిరాశల్లోంచి మనిషి బయటపడి... జీవితంతో యుద్ధం చేయడానికి కావలసిన స్థైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందించడంలేదు- అదీ చిత్రమైన విషయం.

- వంశీకృష్ణ

(డిశంబర్ 31 సాహితి తరువాయి)

విశ్వనాథ సాహిత్యం

యోగాచారాల్నీ, బాల్య వివాహాల్నీ, అర్ధ వివాహ వ్యవస్థనీ, కర్మ, జన్మ, ఆత్మ సిద్ధాంతాల్నీ, నిగ్రహారాధననీ, విధివాదాన్నీ, సోమల్నీ, వ్రతాల్నీ, దీక్షాదక్షి ఉపవాసాల్నీ, మాసికం, వీడూరు, అల్లికాల్నీ, దేవదాసీ వ్యవస్థనీ, భూస్వామ్య వ్యవస్థనీ, దారిద్ర్యాన్నీ, పరలోకాల్నీ, సకల విషభావాల్నీ సమర్థించాడు. నితంతు వివాహాల్నీ, స్త్రీ స్వాతంత్ర్యాల్నీ, స్త్రీ విద్యనూ, జాతీయోద్యమాన్నీ, సంఘోద్ధరణనీ, సత్యాగ్రహం మధ్య నిషేధ ప్రచారాన్నీ, ప్రజాస్వామిక పాక్షుల్నీ తీవ్రంగా వ్యతిరేకించాడు. మిట్టు బట్టలు మైల కాలట్టే, అర్థరు ఉద్యమాన్ని ఎద్దేశించాడు. ఈ విధంగా సంఘ సంస్కరణ ఉద్యమాన్నీ, జాతీయోద్యమాన్నీ వ్యతిరేకిస్తూ కులమత మూఢవిశ్వాస విషంతో కూడిన మనుధర్మశాస్త్ర సామాజిక ఆధ్యాత్మిక మూఢవాదాన్ని వేయివడగలతో బుబులు కొట్టాడు. నలవాదులు ప్రవేశపెట్టిన విద్య విధానాన్ని, రైళ్లు మొదలైన ప్రయాణ సౌకర్యాలనూ, తంతి తపాలా పద్ధతులనూ, విజ్ఞాన శాస్త్రాలనూ, విద్యుచ్ఛక్తినీ అన్నిటిని ఖండించాడు. ప్యూడల్ సమాజం నుంచి నలవాదులు ప్రవేశపెట్టిన బుర్జువా సమాజం పుట్టిపెరుగుతూంటే దాన్ని తిరోగమనంగా చిత్రించాడు. వల్లభాచారి బుద్ధికి ఇది అందక నిరాలంబన రంగవృత్యం చేశాడు. ఇది వేయివడగల్లో విశ్వనాథ మత, కుల విషం. సాంఘిక తిరోగమనం. ఆధ్యాత్మిక మూఢవాదం.

5. విశ్వనాథ సాహిత్యం-సంఘ సంస్కరణోద్యమం:

నలవాదులు భారత దేశ రాజ్యాధికారానికి రావలంటో ఆర్థిక రాజకీయ రంగాల్లో సెమమార్పులు వచ్చాయి. ఈ మార్పులవల్ల దేశం నలగా మారిపోయి సామ్రాజ్యవాదుల దోపిడీకి కేంద్రంగా మారిపోయింది. ఒక వైపు నలవాద పరిపాలన మరొక వైపు హిందూ, ముస్లిం క్షుద్ర, శిథిల భూస్వామ్య వ్యవస్థల ప్రతిక్రియగా సంఘ సంస్కరణోద్యమం ఆవిర్భవించింది. ఈ సంస్కరణ వాదానికి ఆధునిక విద్యావంతులైన భారతీయ మధ్యతరగతి బృందం పునాది. మొదట్లో నలవాదులు భారతీయ మత సాంఘికాచారాల విషయంలో ప్రమేయం పెట్టకోలేదు. తాత్కాలిక దారిద్ర్యంతో, మతాచారాల బానిసత్వంతో, సాంఘికశైథిల్యంతో శవప్రాయంగా మారిపోయిన సమాజాన్ని ఆధునికం చెయ్యటానికి సంస్కరణవాదులు పోరాటం చేశారు. సంస్కరణోద్యమం భారతదేశ వ్యాప్త ఉద్యమం. సంస్కరణవాదం కూడా ఆధునిక వాదమే. పాశ్చాత్యదేశాల్లో మత సంస్కరణలూ, సాంఘిక సంస్కరణలూ వేరు వేరుగా జరిగాయి. కానీ భారతదేశంలో మత సంస్కరణలు లేకుండా సాంఘిక సంస్కరణ సాధ్యంకాదు కాబట్టే మత, సాంఘిక సంస్కరణలు ఒకే సమయంలో జరిగాయి. హిందువులకు మత సందిదం లేని సాంఘిక జీవితం లేదు. తినటంలో, తాగటంలో, పడుకోవటంలో, కూర్చోవటంలో, నడవటంలో, పనిపూర్తిచేయటంలో, వ్యక్తి ప్రతిక్షణ దిన చర్యలో మతాచారాన్ని పాటించవలసిందే. అలా పాటించకపోతే పాపం. అందువల్లనే భారతీయ సంఘ సంస్కరణోద్యమం మత, సాంఘిక సంస్కరణోద్యమంగా రూపొందింది. ఈ ఉద్యమంలో అనేక వైరుధ్యాలు ఉన్నాయి. ఇందులో పునరుజ్జీవన, పునరుద్ధరణ, పాశ్చాత్యీకరణ ధోరణులు ఉన్నాయి. అయితే పాశ్చాత్యుల్ని సర్వదా అనుకరించటమే ఆంగ్లంగాగల ఆంగ్ల మానవపుత్రుల బృందం పుట్టగానే వచ్చాయి. వ్యక్తిత్వంలేని మూర్ఖత్వంగా పెకిలితనం అప్పుడే నిరాకరించబడ్డారు. పునరుద్ధరణం అంటే పాత మత ఆచారాలను తుచతప్పకుండా పాటించాలనే వాదం. హిందూ, ముస్లిం ప్యూడల్ వ్యవస్థని పునరుద్ధరించాలనే వాదం. ఇవి యావంలో నలవాదాన్ని వ్యతిరేకించినట్టు కనిపిస్తుంది కానీ సారాంశంలో నలవాదపు విస్ఫురాణాని పాలుపోసి పెంచుతుంది. భారతదేశంలో నలవాదులు క్రమంగా రాజ్యాధికారాన్ని కైవశం చేసుకోవడానికి భూస్వామ్య రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక వ్యవస్థలే సంస్థలే, వ్యక్తులే కారణం. పునరుజ్జీవనవాదులు సకలక్షణ భూస్వామ్య విశ్వత సంస్కృతిని నిర్మూలించి ఒక నూతన సంస్కృతినీ, ఒక నూతన సమాజాన్ని స్థాపించటంకోసం కృషిచేశాము. ఆ నూతన సమాజం పెట్టుబడిదారీ సమాజం కానీ నలవాదులు దళారీ పెట్టుబడిదారీ సమాజాన్ని స్థాపించటంతో పునరుజ్జీవనవాదుల ఆశయాలు నవలంకాలేదు. పునరుద్ధరణవాదం బలం పుంజుకుంది. పునరుజ్జీవనవాదం జాతీయ బూర్జువావర్గ భావజాలం. పునరుద్ధరణవాదం భూస్వామ్య, దళారీ బూర్జువా వర్గాల భావజాలం. ఈ రెండు వాదాలు జాతీయోద్యమంలో కొనసాగాయి. హిందూమహాసభ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ, ముస్లింలీగ్‌లు పునరుద్ధరణవాద సంస్థలు. ఇవే భారతదేశం విలీనమవటానికీ, దేశ అనైక్యతకీ కారణమైన మతత్వానికీ, అగ్రవర్ణ ఆధిపత్యనవాదానికి దోహదకారులయ్యాయి. కాంగ్రెస్‌పార్టీలో ఒక బృందం కూడా ఈ శక్తుల్ని ప్రోత్సహించింది. భారతదేశానికి నలవాదులు చేసిన అపకారాలన్నిటికీ ఈ దుష్టశక్తులే అవకాశాన్ని కల్పించాయి. ఆత్మీయసభ (1819) బ్రహ్మసమాజం (1828) ప్రార్థనసమాజం (1867) ఆర్యసమాజం (1874) దివ్యజ్ఞానసమాజం (1825) రామకృష్ణ మిషన్ (1897) నరసాపాన మండలి, కాయస్థసభ, శరీన్‌సభ, సత్యశోధక సమాజం, ధర్మపరిపాలన సభ, అహమ్మదీయ, అహిమక్ ఉద్యమాలు, సింగ్‌సభ, ధర్మసభ, యంగ్ బెంగాల్ మొదలైన సంస్థలు సంఘ సంస్కరణోద్యమం కోసం పోరాటం చేసిన సంస్థలు. ఈ సంస్థల నాయకుల్లో ఎక్కువమంది సంస్కరణ కార్యక్రమాల ఆచరణలో పాల్గొన్నారు. సాహిత్యం ద్వారా విస్తృత ప్రచారం చేశారు.

పునరుజ్జీవన సంఘ సంస్కర్తలు లోతించిన, పాతించిన విలువలు నేడు పేర్కొనిన మాతృదేశం పట్ల ప్రేమ, కర్తవ్యనిర్వహణలో త్యాగం, రాజకీయచైతన్యం, కులాల మధ్య సామరస్యం, ఆధునిక విద్యావిధానం, స్త్రీ విద్య, వెనుకబడిన కులాన్ని ఉద్ధరించటం, విజ్ఞాన శాస్త్రదృక్పథాన్ని వికసింపచేయటం, పారిశ్రామికీకరణం మాత్రమే కాదు. విగ్రహారాధన వ్యతిరేకత, పరేశ్వరోపాసన, నిస్పృహ నిన మత దృక్పథం, కర్మకాండ, మూఢవిశ్వాస వ్యతిరేకత, శిశుహత్యా నిర్మూలన, సతీసహగమన నిషేధం, బహుభార్యానిషేధం, బాల్యవివా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పోలవారుదల [ప్రా.వి.] ప్రభుత్వ మె.మో.నెం. 54777

తేది. 19-12-90

5 ఏ-నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మమూరు యు 22-67 సెంట్లు గల భూమిని ప్రజాహిత కార్యాలకు అంటే కండలేరు రిజర్వాయరు ముంపక నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టర్ [భూ. సే.] తెలుగు గంగ ప్రాజెక్టు నెల్లూరును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగము క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టములోని 17వ విభాగం [1] [2] ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టములోని 6వ విభాగము [1]వ ఉపవిభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు [భూ. సే.] తెలుగుగంగ ప్రాజెక్టు నెల్లూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయము పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు — గ్రామము: అతిలివంక
మండలం: రాపూరు — రీ సెం: 2

సర్వే నెం.	తరగతి పుంజ/నంజ	పట్టాదారు అనుభవదారుని పేరు	విస్తీర్ణం ఎ-సెం.	సాగు/బీడు
69	నర్కారు నంజ	పట్టాదార్లు ముద్దులూరు పుల్లంరాజు ముద్దులూరు వెంకటసుబ్బరాజు ముద్దులూరు రేణుకమ్మ అనుభవదార్లు డేగా వెంకటసుబ్బారెడ్డి కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య ముద్దులూరు పుల్లంరాజు ముద్దులూరు వెంకటరాజు ముద్దులూరు గంగరాజు ముద్దులూరు కమలమ్మ	1-67	సాగు-బీడు
70	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి అనుభవదార్లు షేక్ పిలార్ సాహెబ్ కోట అచ్చమ్మ	0-39	సాగు-దానిమ్మ మొక్కలు
71	,,	పట్టాదార్లు మరియు అనుభవదారు అల్లం రమణమ్మ W/o పుల్లారెడ్డి	1-35	సాగు-దానిమ్మ మొక్కలు ఎ. 0-50ట్లలో కలవు
72/1	,,	పట్టాదారు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి అనుభవదారు కోట అచ్చమ్మ	0-67	సాగు-దానిమ్మ మొక్కలు
72/2	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి	2-07	సాగు-దానిమ్మ మొక్కలు ఎ. 1-25 సెంట్లలో కలవు మర్రిచెట్టు-1

1	2	3	4	5
		బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి		
73	నర్కారు నంజ	పట్టాదార్లు చందులూరు పుల్లాలత్తురు షేక్ మానుంసాహెబ్ S/o నబిసాహెబ్ షేక్ మాబు S/o నబిసాహెబ్ అనుభవదారు చందులూరు పుల్లాలత్తురు	0-47	సాగు-(భూమి)
74	,,	పట్టాదార్లు తాతం వెంకయ్య మచ్చల పెంచలయ్య దూడల రమణయ్య S/o తిరువయ్య అనుభవదారు దూడల రమణయ్య మచ్చల పెంచలయ్య తాతం వెంకయ్య	0-22	సాగు-(భూమి)
90/1	,,	పట్టాదార్లు మరియు అనుభవదారు అల్లం రమణమ్మ W/o పుల్లారెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి	0-79	సాగు- 0-60 సెంట్లలో దానిమ్మ మొక్కలు
90/2	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి అనుభవదారు మల్లెంపూడి వెంకటరెడ్డి	0-98	సాగు- ఎ. 0-75 సెంట్లలో దానిమ్మ మొక్కలు
90/3	,,	పట్టాదార్లు కొండా శ్రీనివాసులు S/o పాపయ్య కొండా పోలయ్య S/o పోలయ్య అనుభవదారు అల్లం రమణమ్మ	0-05	సాగు-భూమి
91	,,	పట్టాదార్లు బండి వారపరెడ్డి పత్రం మల్లయ్య అనుభవదారు బండి వారపరెడ్డి పత్రం మల్లారెడ్డి కొండా వరపరాజు కొండా సుందరయ్య	0-68	సాగు- ఎ. 0-25 సెంట్లలో దానిమ్మ మొక్కలు
96	,,	పట్టాదారు పోతపాశెం వెంకటవర్సయ్య అనుభవదార్లు: పోతపాశెం వెంకటవర్సయ్య కొండా శ్రీనివాసులు చినపోలయ్య అంకిరెడ్డి	0-65	సాగు- ఎ. 0-20 సెంట్లలో దానిమ్మ మొక్కలు
97/1	,,	పట్టాదార్లు అల్లం రమణమ్మ W/o పుల్లారెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి అనుభవదారు అల్లం రమణమ్మ W/o పుల్లారెడ్డి	0-20	సాగు- దానిమ్మ మొక్కలు
97/2	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి అనుభవదార్లు బండి బలరామిరెడ్డి బండి శంకరరెడ్డి	1-56	సాగు దానిమ్మ మొక్కలు ఒక నలుచదరపు బావి

1	2	3	4	5
97/3	నర్కారు నంజ	పట్టాదార్లు డేగా వెంకటసుబ్బారెడ్డి S/o పుల్లారెడ్డి డేగా యానాదిరెడ్డి S/o నరసారెడ్డి డేగా కృష్ణారెడ్డి S/o నరసారెడ్డి డేగా మస్తాన్‌రెడ్డి S/o వెంచలరెడ్డి డేగా కోటారెడ్డి S/o నారపరెడ్డి డేగా నరసారెడ్డి S/o నారపరెడ్డి డేగా వెంకటేశ్వరరెడ్డి S/o నారపరెడ్డి డేగా సుబ్బమ్మ W/o నారపరెడ్డి తోడేటి నరసయ్య S/o వెంచలయ్య కొండ్లూరు అయ్యపరెడ్డి S/o రామిరెడ్డి కొండ్లపూడి లక్ష్మమ్మ W/o శేషిరెడ్డి అనుభవదార్లు మల్లెంపూడి వెంకటరెడ్డి డేగా నరసారెడ్డి	0-07	సాగు దానిమ్మ మొక్కలు
98	,,	పట్టాదార్లు పులికొల్లు నారాయణయ్య పులికొల్లు రాఘవయ్య అనుభవదార్లు షేక్ మౌలాసాహెబ్ ఓరువల్లి మునిరెడ్డి పులికొల్లు నారాయణయ్య	0-60	సాగు ఎ. 0-30 సెంట్లలో దానిమ్మ మొక్కలు
99	,,	పట్టాదార్లు కె.వి. సుమిత్రమ్మ బండి శ్రీరామమూర్తి షేక్ మానుం సాహెబ్ తులశి సుబ్బారావు S/o రామసుబ్బయ్య అనుభవదార్లు కోట సోమసుందరం డేగా వెంచలరెడ్డి	1-47	సాగు ఎ. 1-30 సెంట్లలో దానిమ్మ మొక్కలు
100	,,	పట్టాదార్లు పుత్తూరు రమణయ్య దూడల నరసయ్య, రమణయ్య వెంచలయ్య, వెంకటనరసయ్య సంటెయ్య గుమ్మా రాజయ్య అనుభవదార్లు గుమ్మా రాజయ్య పుత్తూరు రమణయ్య దూడల నరసయ్య, రమణయ్య వెంచలయ్య, వెంకటనరసయ్య సంటెయ్య, నరసమ్మ	0-97	సాగు దానిమ్మ మొక్కలు
101	,,	పట్టాదార్లు కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య కంబాల రోశయ్య కంబాల వెంకటరత్నం నూరేపల్లి వెంచలయ్య కొండా సుందరయ్య S/o పుల్లయ్య అనుభవదార్లు కొండా సుందరయ్య కోట సోమసుందరం కంబాల రోశయ్య	1-52	సాగు దానిమ్మ మొక్కలు ఎ. 1-15 సెంట్లలో కలవు.ఒకనలుచదరపు బావి
102	,,	పట్టాదార్లు మరియు అనుభవదారు గ్రామశక్తి గంగమ్మ	0-45	సాగు భూమి
103	,,	పట్టాదార్లు కోట అచ్చమ్మ కోట విజయలక్ష్మి W/o సోమసుందరం కంబాల వెంచుసుబ్బయ్య S/o రోశయ్య బండి బలరామిరెడ్డి S/o మునిరెడ్డి బండి పిచ్చిరెడ్డి S/o మునిరెడ్డి బండి శంకరరెడ్డి S/o రామిరెడ్డి బండి పుల్లారెడ్డి S/o సుందరరామిరెడ్డి బండి సుబ్బమ్మ W/o పిచ్చిరెడ్డి బండి జయమ్మ W/o రామిరెడ్డి కర్రె నర్సమ్మ W/o రమణయ్య నర్రా బ్రహ్మానందం S/o పాపారావు గడ్డం శ్రీహరిరెడ్డి S/o వెంకటరెడ్డి చెన్ను తులశమ్మ W/o రామిరెడ్డి అనుభవదార్లు కోట సోమసుందరం కోట అచ్చమ్మ	5-18	సాగు దానిమ్మ మరియు జామ మొక్కలు నీరు లేని ఒక చదరపు బావి
104	,,	పట్టాదార్లు మట్టెంపాటి మల్లయ్య S/o సెంటయ్య మట్టెంపాటి చినమల్లయ్య S/o సెంటయ్య కన్నెర్ల సుబ్బయ్య అనుభవదార్లు మట్టెంపాటి మల్లయ్య మట్టెంపాటి సంటెయ్య కన్నెర్ల సుబ్బయ్య	0-66	సాగు ఎ. 0-40 సెంట్లలో దానిమ్మ మొక్కలు
		మొత్తం:	22-67	

[సం.] కె. పాండురంగారావు,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ప్రభుత్వ మె.మో.నెం. 17410/ T.G.P. 11 [2] 90-1, తేది 20-6-90ను రద్దుపరచడమైనది.

T.S.R.O.No: 9-250/NLR/Advt-I/C1/90/dt. 29-12-1990
Ref: Lr.No: B3/6776/90, dt. 24-12-90 of the Spl. Collector, TGP, Nellore.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పోలవారుదల [ప్రా.వి.] ప్రభుత్వ మె.మో.నెం. 54779

తేది 19-12-90

5 ఏ-నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన మమూరు ఎ 28-12సెంట్లు గల భూమిని ప్రజాహిత కార్యాలకు అంటే కండలేరు రిజర్వాయరు ముంపక నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టర్ [భూ. సే.] తెలుగు గంగ ప్రాజెక్టు నెల్లూరును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీచేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు [1] [2] ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, ఆ చట్టంలోని 6వ విభాగం [1]వ ఉప విభాగంలో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును ప్రత్యేక ఉపకలెక్టరు [భూ. సే.] తెలుగుగంగ ప్రాజెక్టు నెల్లూరువారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయము పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు — గ్రామము: అతిలివంక
మండలం: రాపూరు — రీ సెం: 7

సర్వే నెం.	తరగతి పుంజ/నంజ	పట్టాదారు మరియు అనుభవదార్ల పేర్లు	విస్తీర్ణంసాగు ఎ-సెం లేక బీడు
120/B	పుంజ	పట్టాదార్లు పాటిబండ్లశీతారామాంజనేయులు తండ్రి శ్రీనివ్వారాయణ గడగొట్టుశీతారామాంజనేయులు తండ్రి వెంకటేశ్వర్లు చలికొండ శ్యామసుందరరావు తండ్రి సూర్యప్రకాశరావు నర్రా పాపారావు తండ్రి వెంకటేశ్వర్లు అనుభవదార్లు కోట అచ్చమ్మ నర్రా వెంకటేశ్వర్రావు నర్రా పూర్ణచంద్రరావు	6-96 దానిమ్మ మొక్కలు ఎ.5-00సెంట్లలో కలిగియున్నది. కొంకాయమొక్కలు41, 41కొంకాయమొక్కలలో 11మొక్కలు ఎండిపోయినవి.
121/2	పుంజ	పట్టాదార్లు పాటిబండ్లశీతారామాంజనేయులు తండ్రి శ్రీనివ్వారాయణ గడగొట్టుశీతారామాంజనేయులు తండ్రి వెంకటేశ్వర్లు చలికొండ శ్యామసుందరరావు తండ్రి సూర్యప్రకాశరావు నర్రా పాపారావు తండ్రి వెంకటేశ్వర్లు అనుభవదార్లు కోట అచ్చమ్మ నర్రా పారిబాబు పాటిబండ్ల శీతారామాంజనేయులు	6-45 దానిమ్మ మొక్కలు ఎ.4-50సెంట్లలో యున్నది.
124/A	పుంజ	పట్టాదారు ఎస్.కె. మాబుసాహెబ్ అనుభవదారు ఎస్.కె.మామంసాహెబ్	0-86 దానిమ్మమరియు ముమొక్కలు కలవు. ఒక నలుచదరపుబావి కొంతలు13-00X12.5 మీటర్ల సర్వేనెం. 124-A,125 మరియు 126A/1లో కలిగియున్నది.
124/B	పుంజ	పట్టాదార్లు ఎస్.కె.మాబుసాహెబ్ తండ్రి నబ్బీసాహెబ్ ఎస్.కె. మామంసాహెబ్ తండ్రి నబ్బీసాహెబ్ అనుభవదారు ఎస్.కె. మామంసాహెబ్	2-51 దానిమ్మ మొక్కలు ఒక బావి కలదు. కొంతలు10.00X 10.00 మీటర్లు ఒక మట్టిగోడల పూరిల్లు కలదు.
125	పుంజ	పట్టాదారుమరియు అనుభవదారు ఎస్.కె. మస్తాన్‌సాహెబ్	0-11 దానిమ్మ మొక్కలు ఎ.2-50సెంట్లలో కలిగియున్నది. ఒక చిన్నగుడిశె.
127/B	పుంజ	పట్టాదార్లు పాటిబండ్లశీతారామాంజనేయులు గడగొట్టు శీతారామాంజనేయులు చలికొండ శ్యామసుందరరావు నర్రా పాపారావు తండ్రి వెంకటేశ్వర్లు అనుభవదార్లు కోట అచ్చమ్మ దాసరి పుల్లయ్య	0-11 సాగు-బీడు
129/B	పుంజ	పట్టాదారు పాటిబండ్లశీతారామాంజనేయులు గడగొట్టు శీతారామాంజనేయులు చలికొండ శ్యామసుందరరావు నర్రా పాపారావు తండ్రి వెంకటేశ్వర్లు అనుభవదార్లు కోట అచ్చమ్మ నర్రా పూర్ణచంద్రరావు	4-02 దానిమ్మ మొక్కలు కొంకాయలమొక్కలు46 46కొంకాయమొక్కలలో 15 మొక్కలు ఎండిపోయినవి.
130/B	పుంజ	పట్టాదారు పాటిబండ్లశీతారామాంజనేయులు గడగొట్టు శీతారామాంజనేయులు చలికొండ శ్యామసుందరరావు నర్రా పాపారావు తండ్రి వెంకటేశ్వర్లు అనుభవదార్లు కోట అచ్చమ్మ నర్రా బ్రహ్మానందం	3-12 దానిమ్మ మొక్కలు
133/B	పుంజ	పట్టాదారు పాటిబండ్లశీతారామాంజనేయులు గడగొట్టు శీతారామాంజనేయులు చలికొండ శ్యామసుందరరావు నర్రా పాపారావు అనుభవదార్లు కోట అచ్చమ్మ చలికొండ శ్యామసుందరరావు	0-15 దానిమ్మ మొక్కలు
		మొత్తం:	28-12

[సం.] కె. పాండురంగారావు
ప్రభుత్వ సహాయ కార్యదర్శి

ప్రభుత్వ మె.మో. నెం. 18846/ TGP 11 [2] 90-1, తేది 28-6-90ను రద్దు పరచడమైనది.

T.S.R.O.No: 9-250/NLR/Advt-I/C1/90/dt. 29-12-1990
Ref: Lr.No. B3/6776/90, dt. 24-12-90 of the Spl. Collector, TGP, Nellore.

సమయం మించిపోతోంది

వాషింగ్టన్, జనవరి 6: కువైట్ నుండి ఇరాక్ వైదొలగకపోతే దాని పరిణామాలను అనుభవించవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ హెచ్చరించారు. సమయం మించిపోతోందని ఆయన ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేన్‌కు సూచించారు.

శనివారం ఆయన రేడియోలో ప్రసంగిస్తూ ఇరాక్‌కు పై విధంగా ఆర్డి మేటం ఇచ్చారు. వచ్చే బుధవారం జెనీవాలో జరుగనున్న ఒక సమావేశంలో అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జేమ్స్ బేకర్ ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేన్ ఉన్నతస్థాయి దౌత్య ప్రతినిధికి కువైట్ నుండి సత్వరం బేషరతుగా వైదొలగవలసిందిగా కోరుతూ ఒక సందేశాన్ని అందజేస్తారని శ్రీ బుష్ తెలిపారు.

సద్దాంకు బుష్ హెచ్చరిక

ఇరాక్ విదేశాంగమంత్రి శ్రీ తారిక్ అజీజ్‌తో శ్రీ బేకర్ జరిపే సమావేశం రహస్యమైనది ఏమీ కాదని ఆయన అన్నారు. కువైట్ నుండి ఇరాక్ వైదొలగడానికి ఈనెల 15 వ తేదీని తుది గడువుగా ఐక్యరాజ్యసమితి భద్రతామండలి పేర్కొందని, ఈ తుది గడువు తరువాత కువైట్‌లో ఇరాక్ సైన్యం ఉంటే క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు.

రోజులు గడుస్తున్నకొద్దీ సద్దాం దళాలు కువైట్‌లో మారుమూల ప్రాంతాలను కూడా ఆక్రమించుకుపోతూ తమ బలాన్ని వృద్ధి చేసుకుంటున్నాయని శ్రీ బుష్ తెలిపారు. యుద్ధానికి సన్నద్ధం అయ్యేందుకు శ్రీ సద్దాం హుస్సేన్‌కు మరికొంత గడువు ఇస్తే దానికి అమెరికా మరికొంత మూల్యం- మనమంద ప్రాణనష్టం - చెల్లించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

వైదొలగితే దాడిచేయం

వాషింగ్టన్, జనవరి 6: గల్ఫ్ సంక్షోభంపై అమెరికా సంప్రదింపుల ప్రతిపాదనను ఇరాక్ ఆమోదించటం సానుకూల పరిణామమని అధ్యక్షులు జార్జిబుష్ ప్రకటించారు. అమెరికా కోరినట్లుగా కువైట్ నుండి ఉపసంహరించుకున్న పక్షంలో ఇరాక్‌పై దాడి చేయమని బుష్ హామీ ఇచ్చారు.

"కువైట్ నుండి ఉపసంహరించుకున్న తర్వాత కూడా పరిష్కరించవలసిన కొన్ని సమస్యలుంటాయి. అయితే దాడి మాత్రం చేయం" అని బుష్ ప్రకటించారు. అమెరికా విదేశాంగ మంత్రి జేమ్స్ బేకర్‌తో జనవరి 9న చర్చలు జరిపిన తర్వాత తమతో కూడా చర్చించేందుకు జనవరి 10వ లక్జంబర్గ్ రావాలని ఇరాక్ విదేశాంగమంత్రి తారిఖ్ అజీజ్‌ను యూరోపియన్ కమ్యూనిటి (ఇ.సి.) ఆహ్వానించింది. కువైట్ నుండి ఇరాక్ వైదొలగిన తర్వాత పశ్చిమాసియాలో శాంతికి దౌత్యప్రయత్నాలనుచేయగలమని ఇ.సి దేశాలు తెలిపాం

'చంద్ర' పొదుపు

కలకత్తా, జనవరి 6: : తాను పర్యటనలు జరిపే సందర్భంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపును పాటించాలని ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేసారు.

వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు ప్రధానమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ కె మిశ్రా శుక్రవారం పంపిన సర్క్యులర్‌లో పై విజ్ఞప్తి చేసారు. పొదుపు పాటించేందుకు ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యలలో భాగంగా, సాధారణ ప్రజలికానికి అసౌకర్యాన్ని నిర్మూలించేందుకు ప్రధానికి స్వాగత, వీడ్కోలు సన్నాహాలకు వ్యక్తిచెప్పాలని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. స్వాగతం చెప్పేందుకు ఒక్క ముఖ్యమంత్రి మాత్రమే (అది ఆయన కోరుకుంటే) విమానాశ్రయానికి రావాలని ఆ సర్క్యులర్‌లో మార్చారు. ప్రధానమంత్రి బృందానికి అన్ని వసతులు గల ఒక బస్‌ను ఏర్పాటుచేస్తే సరిపోతుందని, మోటార్ కేడ్ ఏర్పాటు చేయవసరంలేదని ఆ సర్క్యులర్ మార్చింది.

మంచుతుఫానుకు 10 మంది బలి

న్యూఢిల్లీ, జనవరి 6: : ఉత్తర భారతమంతా తీవ్రమైన చలిగాలుల ప్రభావంలో ఉండగా, అల్మోరాజిల్లాలో మంచు తుఫానుకు పదిమంది చనిపోయారు. ఈ చలిగాలుల వల్ల నేటికి 82 మంది చనిపోయారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమం

న్యూఢిల్లీ, జనవరి 6: : సాంఘిక న్యాయం, లౌకికవాద విధానం, మతతత్వదాడులు, పెరుగుతున్న ధరల వంటి ప్రస్తుత సమస్యలపై దేశవ్యాపిత ఉద్యమాన్ని ప్రారంభించాలని జాతీయ ఫ్రంటు, వామపక్షాలు శనివారంనాడు నిర్ణయించాయి. జాతీయ ఫ్రంటు వామపక్షాల సమన్వయ కమిటీ శనివారంనాడు జరిగిన సమావేశంలో ఈమేరకు నిర్ణయించాయి.

కాగా ప్రతి రాష్ట్రంలోను ప్రధాన పార్టీలతో ఏర్పాటుచేయనున్న రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలు ఉద్యమం నిర్దేశిక లక్ష్యాలను నిర్ణయిస్తాయి. రాజకీయాలను నేరపూరితం చేయడంవంటి అంశాలపై కూడా ఆ ఉద్యమం దృష్టి సారిస్తుంది. దేశంలో పెరుగుతున్న మత ఉద్రిక్తతను ఆ సమావేశం పరిగణనలోకి తీసుకున్నదని, మతతత్వ హింసాకాండకు గురైనవారికి భద్రత కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యంవల్ల సమావేశం విచారం వ్యక్తం చేసిందని జాతీయ ఫ్రంటు ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

జాతీయ ఫ్రంటు చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు, కన్వీనర్ శ్రీ వి.పి. సింగ్, శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్, శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (జనతాదళ్), శ్రీ హరికిషన్ సింగ్ సూర్జిత్ (సి.పి. ఎం.), శ్రీ ఇంద్రజిత్ గుప్తా (సి.పి.ఐ.), శ్రీ చిత్తబాసు (ఎస్.బి.), శ్రీ త్రిదిబ్ చౌదరి (ఆర్.ఎస్.పి.), శ్రీ మురసోలిమరన్ (డి.ఎం.కె.) ఆ సమావేశానికి హాజరయ్యారు.

ఫ్రంటు, వామపక్ష సమన్వయ కమిటీ నిర్ణయం

మతతత్వ దాడులలో ఎక్కువగా జరిగిన ప్రాణనష్టంపై విచారం వ్యక్తం చేసింది. తమ స్వప్రయోజనాలకోసం మతతత్వ పార్టీలు, సంస్థలు మతోన్మాదాన్ని ప్రేరేపించాయని, ఫలితంగా సమగ్రత, సౌభ్రాతలకు తీవ్రనష్టం వాటిల్లిందని సమావేశం పేర్కొన్నది.

కవ్వింపులున్నప్పటికీ మతతత్వ దాడులను నిరోధించడంలో పాత్రవహించిన వారందరికీ సమావేశం అభినందనలు తెలిపింది. దేశమనుగడకు మతవిభజనవల్ల కలిగే ప్రభావాలను గుర్తించవలసిందిగాను, మత ఉద్రిక్తతకు దారితీసే ఏదేనా చేయడంగానీ, చెప్పడంగానీ మానుకొనవలసిందిగాను అన్ని వర్గాల ప్రజలకు సమన్వయ కమిటీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

త్వరితంగా క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితిని, పెరుగుతున్న ధరలను అదుపుచేయడంలో ప్రభుత్వ అసమర్థతను సమావేశం పరిగణనలోకి తీసుకున్నది. వ్యాపారస్తులు అధిక లాభాలు సంపాదించడాన్ని నిరోధించేందుకు, పట్టణ, గ్రామీణ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించే ధరల విధానాన్ని రూపొందించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవలసిందిగాను సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. నిరంతర దోపిడీనుంచి పేదలను రక్షించేందుకుగాను ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టంచేసి విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

జాతీయ ఫ్రంటు నుంచి ఇద్దరు, వామపక్షాలనుంచి ఇద్దరు ప్రతినిధులతో సమన్వయ కమిటీ పనిచేయాలని కూడా సమావేశం నిర్ణయించింది.

నిత్యావసరవస్తువుల అక్రమ బదిలీ ఆపాలి

న్యూఢిల్లీ, జనవరి 6: : ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా ప్రజలకు పంపిణీ చేయడానికి ఉద్దేశించిన పంచదార, కిరోసిన్ వంటి నిత్యావసర వస్తువులు కొందరు నీతిబాహ్య వ్యక్తులద్వారా ప్రక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది.

శనివారం ఇక్కడ ప్రజా పంపిణీ వ్యవస్థ సలహా మండలి 12వ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ పైవిధంగా ఆదేశించారు.

ప్రధానితో మైనారిటీ కమీషన్ సభ్యులభేటి

న్యూఢిల్లీ, జనవరి 6: మైనారిటీ కమిషన్ చైర్మన్ శ్రీ ఎస్.ఎం.హెచ్. బర్నీ, కమిటీ సభ్యులు శ్రీ బి.ఎస్. రామూవాలియా శ్రీ ఎస్. ధర్మా విరియో శనివారం ప్రధానమంత్రి శ్రీ చంద్రశేఖర్‌ను కలిసి, మత సంఘర్షణల గురించి చర్చించారు.

బి.జె.పి. కొత్తనేత జోషి

న్యూఢిల్లీ, జనవరి 6: : భారతీయ జనతాపార్టీ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి డాక్టర్ మురళి మనోహర్‌జోషి ఆ పార్టీకి నూతన అధ్యక్షుడు అయ్యే అవకాశాలు వున్నాయి. పార్టీ అధ్యక్ష పదవికి వామిషేషన్లు దాఖలు చేయాల్సిన చివరిరోజయిన శనివారం నాటికి ఆయన నామినేషన్ ఒక్కటే దాఖలయింది.

ఏప్రిల్ ఆరేళ్ల డాక్టర్ జోషి తన పుట్టినరోజయిన నేడు తన నామినేషన్ దాఖలు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 31లో అధ్యక్షునిగా పదవీ కాలం ముగియనున్న శ్రీ ఎల్. కె. అద్వాని స్థానంలో బి. జె. పి. నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా డాక్టర్ జోషి ఎన్నిక కానున్నారు. డాక్టర్ జోషి పేరును శ్రీ అద్వాని, శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి, శ్రీ జె. పి. మాథుర్ తదితర నలుగురు జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రతిపాదించారు.

అల్హాబాద్ యూనివర్శిటీలో ప్రొఫెసర్ అయిన డాక్టర్ జోషి కైపూర్‌లో పిఎచ్‌డి 1 వ తేదీన జరగనున్న బి.జె.పి. స్థానిక సమావేశంలో శ్రీ అద్వాని నుంచి పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారు. బి.జె.పి. నిబంధనావళి ప్రకారం అధ్యక్షుడు పదవీ కాలం రెండేళ్లు.

చెరకు సేకరణ ధర పెంపు

సోనేపట్ (హర్యానా), జనవరి 6: : చెరకు, కుక్కగొడుగుల సేకరణ ధరలను పెంచుతున్నట్లు ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ప్రకటించారు.

శనివారం హర్యానా గ్రామంలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెరకు సేకరణ ధరను క్వింటాలుకు ప్రస్తుతం వున్న రు. 45ల నుండి రు. 46 లకు పెంచుతున్నట్లు, కుక్కగొడుగుల సేకరణ ధరను కిలోగ్రాముకు రు. 16ల నుండి రు. 22 లకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

లంకలోమళ్లీపోరు

కొలంబో, జనవరి 6: : కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నట్లు శ్రీలంక ప్రభుత్వం, ఎల్.టి.టి.ఇ.లు నేడు ఒకర్నొకరు ఆరోపించుకున్నారు. భద్రతా సిబ్బంది ఒక తీవ్రవాదిని కాల్చి చంపారు.

తూర్పు బట్టికలోవా పట్టణంలో కల్లాడి వంతెన వద్ద గస్తీ తిరుగుతున్న ఒక సైనికుడి తుపాకిని గుంజుకోడానికి ఒక తీవ్రవాది ప్రయత్నించగా భద్రతా దళాలు అతన్ని కాల్చి చంపినట్లు సైనిక ప్రతినిధి తెలిపారు.

గత 24 గంటలుగా ఎల్.టి.టి.ఇ. అనేక చోట్ల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఉల్లంఘించిందని ఆయన తెలిపారు.

జాఫ్నా ద్వీపకల్పంలోని కంకేసంతురై సైనిక స్థావరాన్ని చుట్టుముట్టిన తమిళ పులులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు రెండుసార్లు కాల్పులు జరిపారని, మరోచోట ఆగమని హెచ్చరించిన ఉత్తర్వును ఖాతరు చేయకపోయే సరికి వాకా గస్తీ దళం ఒక పడవపై కాల్పులు జరిపిందని, మునిగిపోయిన ఆ పడవ ఎల్.టి.టి.ఇ.కి చెంది వుంటుందని ఆయన అన్నారు.

ఉత్తర వావునియా జిల్లాలో నెదుంకులం సైనిక శిబిరంపై ఎల్.టి.టి.ఇ. కాల్పులు జరపడంతో ఒక సైనికుడు గాయపడ్డాడని ప్రతినిధి తెలిపారు.

ఇదిలా వుండగా సాయుధ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయని ఎల్.టి.టి.ఇ. ఆరోపించింది.

సాయుధ దళాలు కాల్పులు విరమణను ఉల్లంఘించడమే కాకుండా తప్పు ఎల్.టి.టి.ఇ. పై నెట్టడానికి త్వరపడుతున్నారని ఎల్.టి.టి.ఇ. లండన్‌లో విడుదల చేసిన ప్రకటన శనివారం ఇక్కడ చేరింది.

ప్రభుత్వం గురువారం కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత మూడు సార్లు దాన్ని ఉల్లంఘించిందని ప్రకటన తెలిపింది.

కంకేసంతురై శిబిరం నుంచి సైనిక దళాలు వెమంకం గ్రామంలోకి ప్రవేశించి ఎల్.టి.టి. ఇ. స్థావరంపై దాడిచేశారని వారు ఆరోపించారు.

ఈ సంఘటనను, ఎల్.టి.టి.ఇ. ప్రకటనలో ఇతర ఎనిమిది ఆరోపణలను సైనిక ప్రతినిధి ఖండించారు.

అయోధ్య వివాదంపై నిరర్థకంగామారినచర్చలు

కాన్పూరు, జనవరి 6: : విశ్వ హిందూపరిషత్, దాని రాజకీయ మిత్రపక్షాలు అనుసరిస్తున్న వైఖరి కారణంగా బాబ్రీమసీదు-రామజన్మభూమి వివాదంపై విశ్వహిందూపరిషత్-బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీల మధ్య జరుగుతున్న చర్చలు నిరర్థకంగా మారిపోయాయని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేఠ్, ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ బనాత్‌వాలా విమర్శించారు.

దేశంలో మతతత్వపరిస్థితి ఉద్రిక్తంగా ఉందని, దీనిని బి.జె.పి., పరిషత్, ఇతర అనుబంధ సంస్థలు మరింతగా రెచ్చగొడుతున్నాయని వారు ఆరోపించారు.

చర్చలలో పాల్గొనాలా, వద్దా అనే విషయాన్ని బాబ్రీ మసీదు కార్యాచరణ కమిటీయే నిర్ణయించుకోవాలని ఒక ప్రశ్నకు సమాధానంగా వారు అన్నారు.

తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలో వివిధ ప్రాంతాలకు మత కల్లోలాలను రేపి ముస్లింలలో భయోత్పాతాన్ని సృష్టించేందుకు బి.జె.పి., దాని అనుబంధ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని వారు ఆరోపించారు.

యుద్ధం వద్దు: మదర్ థెరిసా

కలకత్తా, జనవరి 6: : గల్ఫ్‌లో యుద్ధాన్ని నివారించడానికి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ రాజీ ప్రయత్నాలు చేయాలని మదర్ థెరిసా కోరారు.

"పేద ప్రజల పట్ల, యుద్ధం జరిగితే పేదలయ్యే ప్రజల పట్ల దేవుడికున్న మమకారంతో, కన్నీళ్లతో మిమ్మల్ని నేను అర్థిస్తున్నాను. మేమందరం యుద్ధమంటే భయపడుతున్నాం. దేవుడి మన శ్శాంతి కోసం మీరు రాజీ పడాలని నేను కోరుతున్నాను" అని ఆమె ఇద్దరు ప్రపంచ నేతలకు పిలుపునిచ్చారు.

"ఒక మాటలో చెప్పాలంటే యుద్ధంలో ఓడిపోయిన వారు, గెలిచినవారు ఉండరు. అయితే అది మీ ఆయుధాల వల్ల కలిగించే ప్రాణనష్టానికి, బాధలకు సమాధాన పరచలేదు' అని మదర్ థెరిసా అన్నారు.

టి.వి.సినిమా మోజుతో బలియైన బాబు

కోయంబత్తూరు, జనవరి 6: : ఆదివారం సినిమా చూడటానికి ఇబ్బందిగా వున్న తమ అక్క కొడుకుని మెడ వాక్కి బావిలో పడవేసిన అతిఘోర సంఘటన గత ఆదివారం కోయంబత్తూరులో వున్న వర కేరళలో జరిగింది. మద్రాసు దూరదర్శన్ కేంద్రం గత ఆదివారం సాయంత్రం వేసే సినిమా వార్తల నిమిత్తం ఆనగా తమవక్క ఇంటిలో

బలియైన చిన్నారి రాజేష్‌కుమార్

సినిమా చూస్తున్న ముత్తు లక్ష్మి తన సోదరి అయిన లక్ష్మి కాన్పుకోసం ఆమె పత్రిలో వుండగా నాలుగు సంవత్సరాల బాబుమ ముత్తు లక్ష్మికు అప్పచెప్పింది.

కాని బాబు రాజేష్‌కుమార్ తల్లిచెంగతో విడ్డగా టి.వి. సినిమా చూడటానికి ఇబ్బందిగా వున్న బాబు విడువు పరించలేక చిన్నారి బాబు గొంతు పిసికి వంపి బావిలో పడవేసి పోయిగా సినిమా చూసింది. అయితే పోలీసులు దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. తరువాత ముత్తును అరెస్టుచేసి,

అరెస్టయిన ముత్తు లక్ష్మి

పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

-శాంతి

విజయవాడలో పుస్తక ప్రదర్శనను శనివారం కలెక్టరు శ్రీ రాజీవ్‌శర్మ ప్రారంభించారు. డా. ఆరుద్ర, మేయరు డా. శంకర్ కూడా చిత్రంలో వున్నారు.

హైటెన్షన్ విద్యుత్‌పై కోత

హైదరాబాద్, జనవరి 6: : రాష్ట్రంలో హైటెన్షన్ విద్యుత్ పరిశ్రమ యోగదారులపై 30 నుంచి 40 శాతం విద్యుత్‌కోత విధించబడింది. ఇది ఈనెల 8 నుంచి అమలులోకొస్తుంది.

501 నుంచి 2 వేల కిలోవాట్ల మధ్య కాంట్రాక్టు డిమాండు కలిగిన పరిశ్రమ యోగదారులపై 30 శాతం కోత, అలాగే 2 వేల కిలోవాట్లపైన డిమాండు గల పరిశ్రమ యోగదారులపై 40 శాతం కోత ఉంటుందని రాష్ట్ర విద్యుత్‌శక్తి బోర్డు శనివారంనాడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

పోస్టుకార్డుపై 25,500 అక్షరాలు ఎక్కించిన ఘనుడు

హైదరాబాద్, జనవరి 6: : ఇక్కడ సి. కృష్ణ అనే 19 సంవత్సరాల యువకుడు ఎన్.ఎన్. సి. నాన్ డిటైల్డ్ తెలుగు పుస్తకంలోని 39 పేజీల్లో వున్న మాటలను ఒకేపొక్క పోస్టుకార్డుపై ఎక్కించాడు.

25,500 అక్షరాలను పోస్టుకార్డు మీద ఎక్కించేసరికి కృష్ణకు 18 గంటలు పట్టింది. మామూలు పెన్సిల్‌తో అతను ఒక వైపు 17,375 అక్షరాలు రాయగా రెండవవైపు 8,125 అక్షరాలు రాశాడు.

ఒక మామూలు భూతద్దంఎట్టి చూస్తే అక్షరాలు కనిపిస్తాయి. ఈ కార్డును ఇక్కడ శనివారం విశేషర్ల సమావేశంలో ప్రదర్శించారు.

ఒక స్వర్ణకారుని కుమారుడైన కృష్ణ నల్లగొండ జిల్లాలని పోచంపల్లికి చెందిన వాడు.

వ్యవసాయదారుల్ని బి.సి.లుగా ప్రకటించాలి: దేవీలాల్

హర్యానా(హర్యానా), జనవరి 6: రైతాంగానికి సామాజిక, ఆర్థిక అభ్యున్నతి జరిగేలా చూసేందుకుగాను దేశంలోని మొత్తం రైతాంగాన్ని వెనుకబడిన వర్గంగా ప్రకటించాలని ఉప ప్రధాన మంత్రి శ్రీ దేవీలాల్ అన్నారు.

శనివారంనాడిక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ వర్గం గ్రామీణ ప్రాంతానికి చెందినది, అణగద్రొక్కబడినది ఆయన అన్నారు. నామాజిక, ఆర్థిక వెనుకబాటు తనం వల్ల ఇది జరిగిందని శ్రీ దేవీలాల్ అన్నారు. ఇంతకు ముందే ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారికి రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించరాదని ఆయన పొక్కి పలికారు.

శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వం వ్యవసాయ దారుల అనుకూల ప్రభుత్వమని, అందువల్ల వ్యవసాయ దారుల ప్రయోజనాలవల్ల ప్రాధాన్యత ప్రాతిపదికపై శ్రద్ధ తీసుకొనబడుతున్నదని ఆయన చెప్పారు. హర్యానాలో ముఖ్యమంత్రిగా తన హయాంలో వ్యవసాయ దారుల రుణాల రద్దు, గ్రాంట్లు, వయోవృద్ధులకు పెన్షన్ వంటివి సాధించిన వివిధ విజయాలను ప్రస్తావిస్తూ ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ పథకాల అమలుకు కృషి జరుగుతుందని శ్రీ దేవీలాల్ వెల్లడించారు.

ఇంతకు ముందు ఆ ప్రాంత ప్రజలు శ్రీదేవీలాల్‌కు రు. 3 లక్షల పైగా మొత్తం కలిగి ఉన్న ఒక పరుసు బహూకరించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఏటిపారుదల [ప్రా.వి.] ప్రభుత్వ మె.మో.నెం. 54759

తేది. 19-12-90

5 ఏ-నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన సుమారు ఎ 31-47 సెంట్లు గల భూమిని ప్రజాహిత కార్యాలకు అంటే కండలేరు రిజర్వాయరు మునక నిమిత్తం అవసరమై వుందని భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టర్ [భూ. సే.] తెలుగు గంగ ప్రాజెక్టు నెల్లూరును నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తర్వును జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనదని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగము క్రింద యిందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు [1] [2] ఉప విభాగం క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టంలోని 6వ విభాగపు (1)వ ఉప విభాగంలో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు ముగిసిన మీదట/ తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి స్థానును ప్రత్యేక ఉపకలెక్టరు [భూ. సే.] తెలుగుగంగ ప్రాజెక్టు నెల్లూరు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయము పని వేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: నెల్లూరు — గ్రామము: అకిలివలస

మండలం: రాపూరు — రిస్ నెం: 1

సర్వే నెం.	గవర్నమెంటు యినాం	పట్టాదారు మరియు అనుభవదారు	విస్తీర్ణం ఎ-సెం	సాగుబడి లేక బీడు
93/1	నంజ	పట్టాదారు మెట్టాకమలమ్మ భర్త నరసింహారెడ్డి అనుభవదారు మెట్టా కమలమ్మ భర్త నరసింహారెడ్డి	2-51	సాగుబడి దానిమ్మ మొలకలు
93/2	నంజ	,,	0-13	,,
94	నంజ	,,	2-00	,,
95	పుంజ	పట్టాదార్లు మరియు అనుభవదార్లు ముదాల చినపెంచలు దానరి రామయ్య	265	దానిమ్మ మొలకలు వేసినవిస్తీర్ణం2-50 సెంట్లు ఒక నలుచదరపువుబావి
191/1	పుంజ	పట్టాదార్లు కొండా పోలయ్య కొండా శ్రీనివాసులు	4-05	దానిమ్మ మొలకలు ఒక నలుచదరపు బావి
191/2	పుంజ	పట్టాదార్లు కంబాల చెంచుసుబ్బయ్య S/o రోశయ్య కంబాల రోశయ్య S/o వెంకటరత్నం నూరెవల్లి పెంచలయ్య కొండా సుందరయ్య. S/o పోలయ్య అనుభవదార్లు కంబాల రోశయ్య కంబాల చెంచు సుబ్బయ్య కంబాల వెంకటరత్నం నూరెవల్లి పెంచలయ్య	1-05	దానిమ్మ మొలకలు
192	పుంజ	పట్టాదార్లు మరియు అనుభవదార్లు. కంబాల చెంచు సుబ్బయ్య తండ్రి రోశయ్య కంబాల రోశయ్య S/o వెంకటరత్నం నూరేవల్లి పెంచలయ్య కొండా సుందరయ్య S/o పోలయ్య	1-91 1-60	దానిమ్మ మొలకలు వేసిన విస్తీర్ణం సెంట్లు
193/1	పుంజ	పట్టాదార్లు కె.వి.ఎస్.సుమిత్రబాలమ్మ బండారు శ్రీరామమూర్తి ఎస్.కె.మాసుం సాహెబ్ తలారి సుబ్బారావు S/o రామసుబ్బయ్య అనుభవదారు కొండా కొండయ్య డేగా పెంచలరెడ్డి	1-82	దానిమ్మ మొలకలు ఒకనలుచదరపు బావి ఒక కుంకుడు చెట్టు

1	2	3	4	5
193/2 A	స.పుంజ	పట్టాదార్లు నన్నిబోయిన మల్లయ్య అనుభవదార్లు నన్నిబోయిన మల్లయ్య పిట్టబోయిన యిందిరమ్మ	1-00	దానిమ్మ మొలకలు ఒక చిన్నగుడిసె
193/2 B	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదారు తురిమెర్ల కృష్ణారెడ్డి	0-98	దానిమ్మ మొలకలు ఒకనలుచదరపు బావి దానిలో నీళ్ళు లేవు
194/1	స.పుంజ	పట్టాదార్లు కొండా కొండయ్య S/o పోలయ్య అనుభవదార్లు కొండా కొండయ్య ఆవులపాటి శ్రీనివాసులు	2-50	దానిమ్మ మొలకలు
194/2	స.పుంజ	పట్టాదార్లు తోకెటి నర్సయ్య S/o పెంచలయ్య డేగా పెంచలరెడ్డి దానరి బుజ్జమ్మ భర్త మల్లయ్య అనుభవదారు డేగా పెంచలరెడ్డి	0-89	,,
195/1	స.పుంజ	పట్టాదార్లు బొల్లా సుబ్బారామయ్య నంగరాజుపెంకటసుబ్బరాజు అనుభవదారు బొల్లా సుబ్బరామయ్య	0-76	దానిమ్మ మొలకలు మరియు ఒక నలుచదరపు బావినీళ్ళులేవు
195/2	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదార్లు నేలవాకుల ఆదెమ్మ భర్త వెంకటయ్య దొమ్మరాజు పద్మజ	0-21	దానిమ్మ మొలకలు
196/1	స.పుంజ	పట్టాదార్లు మరియు అనుభవదార్లు సయ్యద్ మాసుంసాహెబ్ S/o కాశేషా	1-15	దానిమ్మ మొలకలు విస్తీర్ణం 0-75 సెంట్లు
196/2	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదారు కదిరి నర్సమ్మ భర్త చంటెయ్య	0-91	దానిమ్మ మొలకలు విస్తీర్ణం 0-35 సెంట్లు
196/3	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదారు చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి గుమ్మా బాలయ్య S/o పెంచయ్య గుమ్మా రత్నయ్య	1-09	దానిమ్మ మొలకలు
197/1	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదార్లు గుమ్మా బాలయ్య S/o పెంచయ్య గుమ్మా రత్నయ్య, చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి	0-90	దానిమ్మ మొలకలు ఒక నలుచదరపు బావి
197/2	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదార్లు గుమ్మా బాలయ్య S/o పెంచయ్య గుమ్మా రత్నయ్య చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి	1-06	దానిమ్మ మొలకలు ఒక కుంకుడు చెట్టు
198/2	స.పుంజ	పట్టాదార్లు కె.వి.ఎస్.సుమిత్ర బాలమ్మ బండారు శ్రీరామమూర్తి సయ్యద్ మాసుంసాహెబ్ తుంపీ సుబ్బారావు S/o రామసుబ్బయ్య	1-18	దానిమ్మ మొలకలు
197/3	స.పుంజ	పట్టాదారు మరియు అనుభవదార్లు చెన్ను తులిశమ్మ భర్త రామిరెడ్డి గుమ్మా బాలయ్య S/o పెంచయ్య	2-72	దానిమ్మ మొలకలు ఒక చిన్నగుడిశె ఒక కుంకుడు చెట్టు చెట్టు

[సం.] కె. పాండురంగారావు

ప్రభుత్వ సహాయ కార్యదర్శి

ప్రభుత్వ మె.మో. నెం. 25765/ TGP 11 [2] 90-1, తేది 24-7-90ను రద్దు పరచడమైనది.

T.S.R.No: 9-250/NLR/Advt-I/C1/90/dt. 29-12-

వందేళ్ల 'వండర్' పద్మశ్రీ దేవ్‌ధర్

1991 జనవరి 14వ తేదిన 100వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రొఫెసర్ దేవ్‌ధర్‌ను భారతదేశపు క్రికెట్ పితామహునిగా అభివర్ణించవచ్చు. ప్రవంచంలో ప్రస్తుతం జీవించివున్న క్రికెటర్లందరిలో దేవ్‌ధర్ వృద్ధుడని చెప్పవచ్చు. దేవ్‌ధర్ పూర్తి పేరు దినకర్ బల్వంత్ దేవ్‌ధర్ ఆయన ఇంతవయసులోనూ మానసికంగాను, భౌతికంగాను ఎంతో ఉల్లాసంగా కనిపిస్తారు. స్విమ్మింగ్, వర్జతారోహణ తన ఆరోగ్యరహస్యాలని దేవ్‌ధర్ చెప్తుంటారు. సంస్కృతంలో ప్రొఫెసర్ అయిన దేవ్‌ధర్ తన 65వ సంవత్సరం వరకు క్రికెట్‌తోపాటు టెన్నిస్, ఫుట్‌బాల్ కూడా ఆడుతుండేవారు. క్రికెట్ మైదానంలో సెంచరీలు సాధించటం తేలికేనని, వాస్తవ జీవితంలో నూరేళ్లు ఆరోగ్యంగా జీవించటం మిక్కిలి కష్టమని దేవ్‌ధర్ తిరుగులేని అభిప్రాయం. రుత శరీరానికి చక్కని వ్యాయామమనీ, ఈదటం చాలా తేలికని ఆయన భావన. తానిప్పటికీ ఈదగలనని వండేళ్ళ దేవ్‌ధర్ అంటుంటారు. ఆయన 80వ సంవత్సరంవరకూ సునాయాసంగా స్కేటింగ్ చేసేవారు.

దేవ్‌ధర్ తన 52వ ఏట రంజీ ట్రోఫీలో ఆడి చరిత్ర సృష్టించారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన అధికారిక క్రికెట్ టెస్ట్‌ల్లో అసలు ఆడలేకపోయారు. అంతర్జాతీయ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన తొలి భారతీయునిగా ఆయన చరిత్రకెక్కారు. 1926లో ఎమ్.సి.సి. - అఖిలభారత జట్లమధ్య జరిగిన అనధికార పోటీలో దేవ్‌ధర్ 148 పరుగులు చేశారు. 1932లో భారత్ టెస్ట్ క్రికెట్ స్థాయికి ఎదిగింది. అప్పటికి దేవ్‌ధర్‌కు 40 ఏళ్ళు నిండాయి. 1936లో ఇంగ్లండ్‌లో పర్యటించిన భారత్ జట్టులో ఆయనకు స్థానం లభించలేదు. అదే వయసుగల సి. రామస్వామిని జట్టులోకి తీసుకున్నారు. దీనితో ఆగ్రహించిన దేవ్‌ధర్ దేశవాళీ క్రికెట్‌లో అదేపనిగా పరుగులు సాధించి సెలక్టర్లపై 'కసి' తీర్చుకున్నారు.

వేకువతామువ వ్యాయామం చేయటంవల్ల, స్వచ్ఛమైన వాయువు ఊపిరితిత్తుల్లోకి పీల్చటంవల్ల క్రీడాకారులు దీర్ఘకాలం ఆరోగ్యంగా మనగలుగుతారని ఆయన విశ్వసిస్తారు.

దేవ్‌ధర్ రికార్డులు

1939-40, 1940-41 సంవత్సరాల్లో దేవ్‌ధర్ నాయకత్వంలోని మహారాష్ట్ర జట్లు ప్రతిష్ఠాకరమైన రంజీట్రోఫీని గెల్చుకున్నది. ఆ తర్వాత ఆ జట్టుకు రంజీట్రోఫీ తిరిగి లభించలేదు. 1944-45 సీజన్‌లో నవానగర్‌పై జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర తరపున ఆడిన దేవ్‌ధర్ తన 52వ ఏట రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు సాధించి సంచలనం సృష్టించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇప్పటికీ అది అభేద్యమైన రికార్డుగా నిల్చివుంది. రంజీట్రోఫీ పోటీల్లో దేవ్‌ధర్ తన 41వ ఏట డబుల్ సెంచరీ సాధించాడు. ఇదికూడా ఒక రికార్డే. దేవ్‌ధర్ 1911 నుండి 1946 వరకు అంటే 36 సంవత్సరాలపాటు క్రికెటర్‌గా వున్నారు. ప్రస్తుత క్రికెటర్లు 36 సంవత్సరాల వయసుకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదికూడా ఒక విశేషమే. టెస్ట్ క్రికెట్‌లో పాల్గొనలేదనే బాధ ఒక్కటే ఆయన్ను వెంటాడుతోంది. 1937లో లార్డ్ టెన్నిసన్ జట్టుతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో మహారాష్ట్ర తరపున ఆడిన దేవ్‌ధర్ 119 పరుగులుచేశారు. తన కెరీర్‌లో దానిని అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా ఆయన అభివర్ణిస్తారు. క్రికెటర్లు మోడలింగ్ ద్వారా ధనాన్ని ఆర్జించటాన్ని ఆయన పూర్తిగా వ్యతిరేకిస్తారు. అలాగే క్రికెటర్లకు టెస్ట్ మ్యాచ్‌లు జరుగుతున్న సమయంలో 'ఫైవ్ స్టార్' హోటళ్లలో వసతి నదుపాయాలను కల్పించడానికి కూడా ఆయన వ్యతిరేకి.

దేవ్‌ధర్ 1892 జనవరి 14న పూణేలో జన్మించారు. 1906లో పూణేలో ప్లేగు మహమ్మారిలా వ్యాపించటంతో ఆయన ఇరువురు సోదరులు మోరేశ్వర్, దామోదర్‌లు కన్నుమూశారు. ఆ సమయంలో ఫెర్గ్యూసన్ కళాశాల చుట్టుప్రక్కలగల స్వచ్ఛమైన వాయువును పీల్చి తాను ప్రాణాలు నిలుపుకున్నట్లు దేవ్‌ధర్ ఇప్పటికీ చెప్తుంటారు.

1945లో ఆయన పూణేలోని ఎన్.పి. కళాశాలనుండి పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం దేవ్‌ధర్ ఏకాకిగానే వున్నారు. కొన్ని ఏళ్ళక్రితం ఆయన సతీమణి మరణించింది. పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. రేడియో వింటూ, టి.వి. కార్యక్రమాలను తిలకిస్తూ, పుస్తక పఠనం ద్వారానూ ఆయన కాలంవెళ్లబుచ్చుతున్నారు. దేవ్‌ధర్ చాలా నిరాడంబరుడు. మిగర్వి, చక్కని హాస్య చతురత గలవాడు. మహారాష్ట్ర క్రికెట్ సంఘం శాశ్వత అధ్యక్షులుగా ఆయన వ్యవహరిస్తున్నారు. ఆయనకు పద్మశ్రీ బిరుదుకూడా లభించింది. ఆయన పేరుమీద ప్రతియేటా దేవ్‌ధర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. 1992 జనవరి 14న దేవ్‌ధర్ ట్రోఫీ ఫైనల్స్‌ను పూణేలో నిర్వహించాలని, ఆ మ్యాచ్‌కు దేవ్‌ధర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించకనీ వినీ ఎరుగని రీతిలో సత్కరించాలని అభిమానులు ఆశిస్తున్నారు. వారి ఆశలు నఫలీకృతం కాగలవని భావిద్దాం.

-ఆకురాతి శేషాచలం

బలప్రయోగం తగదు: మాన్

చండీగఢ్, జనవరి 6: పంజాబ్ సమస్యను పరిష్కరించేందుకు తాజాగా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉగ్రవాదులను చర్చలకు పిలవాలని అకాలీదళ్ మాన్‌వర్గం అధ్యక్షుడు శ్రీ సిమ్రంజిత్‌సింగ్ మాన్ ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌కు శనివారం మరోసారి విజ్ఞప్తి చేశారు.

హిందూ-సాంఘనవాద పార్టీల వత్తిడికి ప్రధాని లోనుకారాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ (ఐ), బి.జె.పి., సి.పి.ఎం. పార్టీల హిందూ సాంఘనవాద పార్టీగా ఆయన పేర్కొన్నారు. పంజాబ్‌పై ప్రధాని ఖచ్చితమైన ప్రకటన చేసి అన్ని పంథాలకుచెందిన ఉగ్రవాదులను చర్చలకు పిలవడంలో చొరవ ప్రదర్శించాలని ఆయన కోరారు.

పి.టి.ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన సైద్ధాంతికంగా విజ్ఞప్తిచేశారు. అత్యంత సున్నితమైన ప్రధానమైన పంజాబ్ సమస్య పరిష్కారానికి ఇప్పుడు అవకాశం ఉందని అకాలీదళ్‌లోని అన్నివర్గాలు గత నెలలో నాక్కి పక్కాణించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ప్రధాని తన పరిస్థితిని ఇతరులకు వివరించి తగిన మద్దతు పొందేందుకు తగిన సమయం ఇవ్వాలని, తద్వారా తన వైఖరిని మాటమాటకు మార్చుకునే అవకాశం లేకుండా చేయాలని శ్రీ మాన్ అన్నారు. ఏమాత్రం తొందరపాటుతనం పనికిరాదని చాలా జాగ్రత్తగా వ్యవహరించవలసిఉందని రాజీవ్-లోంగోవాల్ తరపో మరొక ఒప్పందం పునరావృతం కారాదని ఆయన అన్నారు.

ఈ విషయమై జాతీయ రాజకీయ పార్టీలలో గల భయాందోళనలను తొలగించేందుకు ఆ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ఆయన తిరిగి చేశారు.

ప్రధానితో మరోమారు చర్చలుజరిపే అవకాశం ఉందా అని ప్రశ్నించగా ఇది అవసరాన్ని ఊహించాలకు దారితీయగలదని ఆయన అంటూ మా పరిస్థితిని ప్రధానికి వినతిపత్రం రూపంగా ఇవ్వడం జరిగిందని, దీనిని అధిగమించేందుకుగానీ, లేదా తక్కువ చేసేందుకు గానీ తనకు అధికారంలేదని స్పష్టం చేశారు.

ఈ సున్నిత సమస్యపై చర్చలు నిరవధికంగా జరగడంవల్ల ఏర్పడే అవరోధాలను పరిగణనలోకి తీసుకొని వీలైనంత తక్కువ సమయంలో సమస్య పరిష్కారానికి కృషిచేయగలరా అని ప్రశ్నించగా తొందరపాటుతనం పనికిరాదని శ్రీ మాన్ బదులిస్తూ రోమ్‌నగరాన్ని ఒక్కరోజులోనే నిర్మించలేదు (రోమ్ వజ్ నాట్ బిల్ట్ ఇన్ ఎ డే) అని వ్యాఖ్యానించారు. బంతి ప్రస్తుతం కేంద్రం కోర్టులో ఉందని, ఏమి చేయాలి, ఎలా చేయాలి అనే విషయాన్ని ప్రధానే నిర్ణయించాలని శ్రీ మాన్ అన్నారు. తన పరిస్థితిని మెరుగుపరచుకొని నాతో తిరిగి చర్చలు జరిపేందుకు 'కావలసిన బలాన్ని సమకూర్చుకోవలసింది ప్రధానియే" అని ఆయన వ్యాఖ్యానించారు.

పంజాబ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రస్తుతం మంచి అవకాశం లభించిందని దీనిని చేజార్చుకోగూడదని ఆయన ప్రధానికి విజ్ఞప్తిచేశారు. సమస్య పరిష్కారానికి కృషి ప్రారంభమైందని ప్రస్తుతం తాము ఒకరిపై మరొకరు దాడి చేసుకోవడం కాక చర్చలస్థాయి వరకు వచ్చామని ఆయన అన్నారు. అకాలీదళ్‌లోని అన్నివర్గాలను తాను ఒక వేదికపైకి తీసుకువచ్చానని, ఉగ్రవాదులు కూడా సానుకూలంగా ప్రతిస్పందించారని, వారిని కూడా చర్చలలో భాగస్వాములుగా చేయాలని శ్రీమాన్ అన్నారు.

తాను సమర్పించిన వినతిపత్రంపై కాంగ్రెస్ (ఐ), బి.జె.పి., సి.పి.ఎం. పార్టీల ప్రతిస్పందన తాను ఊహించిన విధంగానే ఉందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. తమని తాము తప్ప ఇతరుల నెవ్వరినీ విశ్వసించని అలవాటు హిందూ సమాజంలో ఉంటున్న దేనని ఆయన వ్యాఖ్యానించారు.

వత్తిడికి సిక్కులు లొంగిపోరని, సమాజంలోని అంగీకరించకుండా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనే స్థితిలో వారు ఉన్నారని, తమ ప్రతిఘటన శక్తి ఎంతో మొగలరాజులు, ఆఫ్ఘన్‌లు, బ్రిటిష్ వారు చవిచూసారని ఆయన అన్నారు.



మల్హోత్రా అధ్యక్షతన ఉన్నతస్థాయిసమావేశం

చండీగఢ్, జనవరి 6 : పంజాబ్ గవర్నర్ జనరల్ ఓ.పి. మల్హోత్రా అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి సమావేశం ఇక్కడ జరిగింది. పంజాబ్, కేంద్రపాలితమైన చండీగఢ్, హర్యానా పరిసర ప్రాంతాలలో శాంతిభద్రతల పరిస్థితి, రక్షణ ఏర్పాట్లను గురించి ఆ సమావేశం సమీక్షించింది.

రాష్ట్రభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి పంజాబ్, హర్యానా, చండీగఢ్‌ల సీనియర్ పోలీస్ అధికారులు, పౌరసంబంధ అధికారులు హాజరయ్యారు. ఇటీవల కేంద్రహోంశాఖ కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నతాధికార బృందంపై మూడు హాలవాప్రాంతాలను సందర్శించి తీసుకున్న నిర్ణయాలను సమావేశం సమీక్షించింది.

పంజాబ్, చండీగఢ్, హర్యానాలలో సమభావన పద్ధతిలో రక్షణ ఏర్పాట్లను దృఢతరం చేయడానికై 90 నిమిషాలపేపు సమావేశం చర్చించింది.

బచావత్ వేతనాలపై మంత్రి జనార్దన్‌హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : పత్రికా రంగంలో పనిచేస్తున్న సాంఘికీయులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం "బచావత్ అవార్డ్"కు అనుగుణంగా జీతాలు ఇప్పించేందుకై ముఖ్యమంత్రితో మాట్లాడతానని రాష్ట్ర కార్మిక, ఉపాధికాశాల మంత్రి శ్రీ పి. జనార్దనరెడ్డి వాగ్దానం చేశారు.

ఆదివారంనాడు "ఆంధ్రపత్రిక" ఉద్యోగుల సంఘం హైదరాబాద్‌లో ఆయనను సన్మానించిన సందర్భంగా ప్రసంగిస్తూ "జర్నలిజం" మేడిపండులాంటిదని, బయట వారి సమస్యలన్నిటినీ వెలుగులోకి తెచ్చే పాత్రికేయులు తమ సమస్యలని మాత్రం ప్రచురించుకోలేరని అన్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాత్రికేయుల సంఘం తరపున విచ్చేసిన "ఉదయం" పత్రిక చీఫ్ రిపోర్టర్ శ్రీ పి. యాదగిరి మాట్లాడుతూ, ఏ సంస్థ అయినా కార్మికుల శ్రమ, సహకారంతోనే నడుస్తుందని, యాజమాన్యాలకు ఎన్నో సంస్థలుండవచ్చునని, ఉద్యోగులకు మాత్రం ఉండేది ఒక్క సంస్థేనని అన్నారు.

తెలుగు పత్రికా రంగానికి "ఆంధ్రపత్రిక" పతికలాంటిదని ఈ పత్రిక ద్వారా ఎందరో గొప్ప జర్నలిస్టులు వెలుగులోకి వచ్చారని, రాష్ట్ర చరిత్ర తెలుసుకోవాలంటే ఆంధ్రపత్రిక పాత పేపర్లు తిరగవేస్తే చాలునని ఆంధ్రపత్రికను కాపాడుకోవడం రాష్ట్ర చరిత్రను కాపాడుకున్నట్లేనని ఆయన అన్నారు.

ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రహ్మజీరావు రాష్ట్ర మంత్రికి వినతిపత్రం సమర్పించగా, పత్రికా ఉద్యోగి శ్రీ వల్లభాచార్య సన్మానపత్రం చదివారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పళని కూడా వేదికపై వున్నారు.

విజయవాడ పీరాకో వస్త్ర ప్రదర్శనలో జనసందోహం

బియ్యం ధర

(1వ పేజీ తరువాయి)

అయ్యాయి.

పాతపర్మిట్ల గడువు జనవరి 8తో పోతోంది.

ఇలా వుండగా నిరుడు పాతధాన్యం నిల్వ ఉంచుకున్న రైతుకు తాము ఆశించిన ధర రాలేదు. దానితో ఈ సంవత్సరం పాతధాన్యం ఎవరూ నిల్వ ఉంచలేదని ఈ వ్యాపారంలో ఉన్నవారు చెబుతున్నారు. ఏమైతేనేమి బియ్యం ధర బాగా పెంచి అమ్ముకోవడానికి అవకాశం లభించడంతో పాత బియ్యాలు నిల్వచేసుకుని ఉన్న మిల్లర్లు వ్యాపారులు పంట పండింది. ఒక్క నెలరోజుల్లోనే సరాసరి ధర వంద రూపాయలకు పైగా పెరిగిపోయి వినియోగదారులు నెత్తిన భారం పడింది.

కొత్త బియ్యం ధర రు. 400 ఉన్నప్పటికీ అందుకు అలవాటు పడని జనం వచ్చినట్లు రు. 550 నుంచి 700 వరకు పాతబియ్యాలను భరించి కొనుగోలు చేసుకొనవలసి వస్తోంది.

పౌరసరఫరాల సంస్థ రంగంలో ఉన్నప్పటి కంటే ప్రమాణాల పట్ల మిల్లర్లు సొమ్ము పెట్టుదలగా వుంటున్నారని, తమకు ధరలో కోత పడటం తప్పటంలేదని వాదిస్తున్నప్పటికి మిల్లర్లు వినియోగదారు వద్దకు వచ్చేసరికి వాస్తవ చేమిటో అవగతం అవుతూనే వుంది.

ఎకరాకు 30నుంచి 35 బస్తాల దిగుబడి వుండే కృష్ణా, గోదావరి, డెల్టా మధ్యప్రాంతాన ఉండే సామాన్యులు కిలో అరు రూపాయలు పెట్టి బియ్యం కొనుక్కోవలసి వచ్చిన పరిస్థితి చూసి విస్తుపోవడం మినహా మరేమీ చేయలేక పోతున్నారు.

బియ్యం ధరలు ఇంత పెరిగాయేమిటని ప్రశ్నించగా కిలో రు. 8లు అమ్ముతున్న ఉల్లిపాయల కంటే బియ్యం ధర తక్కువేగా అని ఓ మిల్లరు వ్యాఖ్యానించారు.

ఉల్లిపాయలు వేరుశనగనూనె, కందిపప్పుల వంటి వాటి ధరలు ఆకాశాన ఉండగా బియ్యం ధరలు మాత్రం పెరగడంతో ఆశ్చర్యంలేదని ఆ మిల్లరు అన్నారు.

కంకిపాడు ప్రాంతానికి చెందిన ఆ మిల్లరు తనకు డిడిలో దొరకక పోవటాన్ని గూర్చి పేకరువు పెట్టారు.

సోమవారం 7-1-91

ఉదయం :

7-00: ఉదయం ప్రసారాలు
9-00: బాలల విద్యా కార్యక్రమం ('ఆలీస్కూల్')
12-00: ఉన్నత విద్యా కార్యక్రమాలు

మధ్యాహ్నం :

2-00: హిందీలో వార్తలు
3-00: ఆంగ్లంలో వార్తలు
4-00: ఉన్నత విద్యా కార్యక్రమాలు

సాయంత్రం :

5-30: నాట్యరవళి
6-00: కరెంట్ ఎఫైర్స్
6-15: కళావాహిని
6-30: వయోజన విద్యా కార్యక్రమం
6-45: వ్యవసాయదారుల కార్యక్రమం
7-00: సీరియల్
7-30: తెలుగులో వార్తలు
7-45: నాటిక

జాతీయ కార్యక్రమాలు :

8-40: హిందీలో వార్తలు
9-00: హిందీ సీరియల్
9-30: ఇంగ్లీషులో వార్తలు
9-50: హిందీలో పార్లమెంట్ వార్తలు
10-00: 'ఆజ్‌కల్'
10-30: ఆంగ్లంలో పార్లమెంట్ వార్తలు
10-40: జాతీయ సంగీత కార్యక్రమం
11-10: స్వామి వివేకానంద శత జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం
11-40: వార్తల్లో ముఖ్యాంశాలు.

ఆకాశవాణి సోమవారం 7-1-91

ఉదయం :

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-05: తెలుగులో వార్తలు
7-15: లలిత సంగీతం-డి. సుభద్ర
8-30: ఫ్లూట్- వి. నాగరాజు

మధ్యాహ్నం :

12-05: పి. సుబ్రహ్మణ్యశాస్త్రి-వీణ
12-30: తెలుగులో వార్తలు
12-40: నాదస్వరం

సాయంత్రం :

5-30: యువవాణి
6-26: పల్లెసీమలు
7-05: తెలుగులో వార్తలు
7-15: పంటసీమలు
8-00: జానపద రంజని
8-15: సంస్కృత పరిచయం
10-00: సంగీత సమ్మేళనం

WHO ELSE WANTS AN XLENT CAREER IN COMPUTERS

PG Dip in Computers (42 Weeks)
Dip in PC Applications (13 Weeks)
and Certificate Cources.
UPTRON ACL ACADEMY OF COMPUTER LEARNING (A GOVT UNDER TAKING)
Next Batch From: 10-1-'91
RAJAHMUNDRY CENTRE, RATNAM ENTERPRISES BLDNGS, OPP. RJY. RLY. STN
A Golden Gateway for Computer Professionals in Godavari Districts

SUDHAKAR AGENCIES
1-4-278, KudaKuda Road, SURYAPET-508213
Nalgonda, Dist A.P.

ప్రకటన

సుధాకర్ ఏజన్సీస్:- విజయవాడబ్రాంచికి సంబంధించిన వే బిల్స్ (Way Bills) నెం.901 నుండి 1400 నెంబరు వరకుగల 5 పుస్తకములు సూర్యాపేట హెడ్‌ఆఫీసు C.T.Oగారి అనుమతితో తీసుకోబడినవి. అవి మార్గమధ్యములో పోయినవి. అవి ఎవరికి దొరికినను ఈ క్రింది అడ్రసుకు అందించగలరు. ఒకవేళ అవి ఉపయోగించబడినచో మేము గైకొను క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు. కావున వీటిని ఉపయోగించగూడదని మనవి.

అడ్రసు:- 1.సుధాకర్ ఏజన్సీస్, 11-25-385/A,మెయిన్‌రోడ్, విన్నకోటవారిహౌస్,విజయవాడ-1.

అడ్రసు:- 2.సుధాకర్ ఏజన్సీస్, బి-7,ఇండస్ట్రియల్ ఎస్టేట్, సూర్యాపేట-508214.

Printed and Published for Nageswararao Estates Ltd., by S. Nageswara RAo, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003, Chairman: S. Radhakrishna, Editor: G. Sreerama Murthy, (Vijayawada), Phones: Business: 61247, 61248; Editorial : 75667.